నౌకా రవాణాభివృద్ధిపట్ల కేంద్రప్రభుత్వ శ్రద్ధ: రైల్వేశాఖామంత్రి వివరణ —2 వ పేజీ

ఆంధ్రపత్రిక

అసెంబ్లీని రద్దుచేయాలనే మంత్రివర్గ సలహా: గోపాలరెడ్డిగారి సమర్థన —5 వ పేజీ

300376

THE ANDHRA PATRIKA · MADRAS. సంపుటం 41. సంచిక 228 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO సోమవారం 22-11-1954 Reg. No.M. 1118 6 పేజీలు వెల 1 అణా.

కాంగ్రెస్ అభ్యర్థుల నిర్ణయానికి 5 ప్రాంతీయ సంఘాల నియామకం

కాంగ్రెస్‌లో ప్రకాశంగారి పునఃప్రవేశం

రాజధాని సమస్యపై ఆంధ్ర కాంగ్రెసుకార్యవర్గ మౌనం

నెహ్రూ సలహా ననుసరించి ప్రవర్తించినట్లు ప్రకటన

ఎన్నికల ప్రణాళికలో చేర్చే అంశాల నిర్ణయం

అభ్యర్థుల నియామక సమస్య పరిశీలనకు డిసెంబరు 12 న ఏలూరులో మళ్లీ సమావేశం

[ఆంధ్రపత్రిక ప్రత్యేక విలేఖరి]

గుంటూరు, నవంబరు 21 : ఎన్నికల ప్రణాళిక ముసాయిదాను తయారుచేసే అధికారాన్ని శ్రీయుతులు కళా వెంకట్రావు, బెజవాడ గోపాలరెడ్డిగారలకు నిన్న రాత్రి జరిగిన సమావేశంలో ఆంధ్రకాంగ్రెసు కార్యవర్గం ఇచ్చింది. ఈ ఎన్నికల ప్రణాళికలో కొత్తగా తొమ్మిదిఅంశాలను చేరుస్తారు. వీటిలో రాజధాని ప్రస్తావన లేదు.

ఎన్నికల అభ్యర్థుల జాబితా సమస్యను పరిశీలించి తుది నిర్ణయం చెయ్యడానికి ఆంధ్రకాంగ్రెసు కార్యవర్గం తిరిగి డిసెంబరు 12 వ తేదీన ఏలూరులో మళ్ళీ సమావేశమవుతుంది.

కాంగ్రెసు ఎన్నికల ప్రణాళికలో ఇవ్వవలసిన కొత్త అంశాలని నిర్ణయించబడిన అంశాలివి : నుర్యనిషేధం, విశాలాంధ్ర, ఈనాముల రద్దు, భూమి సంస్కరణలు, కౌలుదారుల ఆధీనంలో వుండతగిన కనీస భూమి పరిమితుల నిర్ణయం, బంజరుభూముల పంపిణీ, హరిజన క్రైస్తవులకి విద్యార్థులకు పూర్తిగాబడీ తేతల మినహాయింపు సౌకర్యం, నందికొండప్రాజెక్టు, పంటికాలువ ప్రాజెక్టు, తుంగభద్ర ఎగువకాలువ నిర్మాణ పథకాలను పంచవర్ష ప్రణాళికలో చేర్చించి వీలయినంత త్వరలో అమలు జరిపించడం.

స్థానిక సమస్యలను కాంగ్రెసు ఆమోదించిన ఎన్నికల ప్రణాళికలో చేర్చుతారని తెలిసింది.

కాంగ్రెసు ఎన్నికల ప్రణాళికలో ఇవ్వవలసిన కొత్త అంశాలని నిర్ణయించబడిన అంశాలివి : నుర్యనిషేధం, విశాలాంధ్ర, ఈనాముల రద్దు, భూమి సంస్కరణలు, కౌలుదారుల ఆధీనంలో వుండతగిన కనీస భూమి పరిమితుల నిర్ణయం, బంజరుభూముల పంపిణీ, హరిజన క్రైస్తవులకి విద్యార్థులకు పూర్తిగాబడీ తేతల మినహాయింపు సౌకర్యం, నందికొండప్రాజెక్టు, పంటికాలువ ప్రాజెక్టు, తుంగభద్ర ఎగువకాలువ నిర్మాణ పథకాలను పంచవర్ష ప్రణాళికలో చేర్చించి వీలయినంత త్వరలో అమలు జరిపించడం.

స్థానిక సమస్యలను కాంగ్రెసు ఆమోదించిన ఎన్నికల ప్రణాళికలో చేర్చుతారని తెలిసింది.

1953 లో ఖనిజాల ఉత్పత్తి

112 కోట్ల రూపాయల సరుకని అంచనా

న్యూఢిల్లీ, నవంబరు 20 : 1953 లో దేశమంతటిలోనూ తవ్విన ఖనిజాల విలువ (గనులదగ్గర నుంచి కదలించినప్పుడు) 112 కోట్ల రూపాయలుగా భారత భూగర్భ పరిశోధనశాఖ అంచనా వేసింది. 1952 లో దీని విలువ 108 కోట్లు. 1947 లో 64 కోట్లు మాత్రమే. ఈ పెరుగుదల పారిశ్రామికాభివృద్ధివల్లనూ, పంచవర్ష ప్రణాళికవల్లనూ సాధ్యపడ్డది.

1953 లో తవ్విన వివిధ ఖనిజాల విలువలు యీవిధంగా ఉన్నవి. బొగ్గు 55.7 కోట్లు, మాంగనీస్ 29.4, జిప్సం 39 లక్షలు, క్రోమైట్ 35 లక్షలు, కాల్సైటు 7.88 లక్షలు బొగ్గుమినహా మిగిలినవన్నీ 5 కోట్ల ఉత్పత్తి.

మధ్యభారత బొగ్గుగనుల్లోని కారాకోడ్ ప్రాంతంలో 2 వేల అడుగుల లోతు వరకూ బొగ్గు దొరుకుతుందనీ, దాని మొత్తం 1167,90,00,000 టన్నులనీ భారత భూగర్భ పరిశోధనశాఖ తెలియజేస్తున్నది. 2 వేల అడుగులకు కిందకూడా చాలాబొగ్గు దొరుకుతుందనీ, అధునాతనయంత్రాలు, విద్యుచ్ఛక్తిల్ల వాటినికూడా తవ్వితీసుకోవచ్చునని తెలుస్తున్నది. (పి. టి. ఐ.)

గొప్ప బాధ్యతలు తలదాల్చడానికి సంసిద్ధులు కావాలి

పిల్లలకు పండిత నెహ్రూ ఉద్బోధ

న్యూఢిల్లీ, నవంబరు 20 : 'రానున్న రోజులలో పెద్ద బాధ్యతలను నిర్వహించడానికి సంసిద్ధులవండి. పాఠశాలలలోనూ, కళాశాలలలోనూ చదువుకు పనిపిల్లలు తమ కాలమును సద్వినియోగం చేయాలి. జ్ఞాన సముపార్జన చేయాలి' అని ప్రధాని పండిత నెహ్రూ ఈ రోజు యిక్కడ పిల్లలను ఉద్బోధించారు.

భారతప్రభుత్వ కిండర్‌గార్టన్ రచనా శాఖ వారు కిండర్‌గార్టన్ అనాథ స్త్రీలకు, బాలబాలికలకు నడుపుతున్న 'స్వతంత్ర నికేతనమును' ఈ వేళ నెహ్రూ వీక్షించారు. ఈ కిండర్‌గార్టన్‌లో 800 మంది స్త్రీలు, 110 బాలబాలికలు వున్నారు. వీరిలో చాలమందికి తల్లిదండ్రులు లేరు. తక్కినవారి తల్లులు నికేతనంలో వున్నారు.

బాలబాలికల కవాతును, విన్యాసములను పండితనెహ్రూ ప్రశంసించి, రిపబ్లిక్ ఉత్సవాల సందర్భమున జరిగే గొప్ప పెరేడుకు రావలసినదని వారిని ఆహ్వానించారు. జనవరి 26 వ జరిగే విన్యాసాలకు ఉత్తమములను మాత్రమే యెంచుకుంటారని ప్రధాని చెప్పుతూ, ఇప్పటినుంచీ తయారుకావాలని పిల్లలను ఉత్సాహపరిచారు.

కస్తూర్‌బా నికేతనమునంటే అనాథ శరణాలయాలు కలిగివుండటం కాదనీ, ఆదర్శ గృహాలుగా వుండాలనీ ఆయన కోరారు.

కాంగ్రెసులో ప్రకాశంగారి పునఃప్రవేశం

రాష్ట్ర పార్లమెంటరీ బోర్డు స్థాపనకు వ్యవధి లేదని కార్యవర్గ వాదం

ఇందుకు వీలుగా నిబంధనలను సవరించమని

కాంగ్రెసు ఎన్నికల ప్రచారం ఈ నెల ఆఖరు వారంలో ప్రారంభం

గుంటూరు, నవంబరు 21 : ఈ నెల ఆఖరువారంలో బెజవాడ గోపాలరెడ్డిగారు తూర్పుగోదావరి, విశాఖపట్టణం, శ్రీకాకుళం జిల్లాలలో పర్యటనకు ఉపక్రమిస్తారు. ఆంధ్రలో కాంగ్రెసు ఎన్నికలప్రచారం ప్రారంభమవుతుంది.

తూర్పు గోదావరిజిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు

గుంటూరు, నవంబర్ 21 : మొదటి కంటి తిరుమలరావుగారు ప్రస్తుతం ఐక్యరాజ్యసమితి తరపున వికేళాలలో పని చేసున్నందున ఆయన స్థానంలో తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడుగా పనిచేసే అధికారాన్ని ఆంధ్ర కాంగ్రెసు కార్యవర్గం కళా వెంకట్రావుగారికి ఇచ్చింది.

అధిష్ఠాన వర్గానికి విజ్ఞప్తి

[ఆంధ్రపత్రిక ప్రత్యేక విలేఖరి]

గుంటూరు, నవంబరు 21 : మద్దిసుదర్శనంగారి ఇంట్లో నిన్న రాత్రి జరిగిన ఆంధ్రకాంగ్రెసు కార్యవర్గసమావేశంలో ఆంధ్రను మొత్తం అయిదు మండలాలుగా విభజించి అభ్యర్థులను నిర్ణయించే కార్యక్రమానికి అయిదు సంఘాలను నియమించారు, సమావేశానికి బెజవాడ గోపాలరెడ్డిగారు అధ్యక్షత వహించారు.

ఎన్నికలలో పోటీచేయవలసిన అభ్యర్థులను నిర్ణయించేనిమిత్తం సెంట్రల్‌బడ వలసిన ఎన్నికల కమిటీవిషయంలో అనుసరించదగు నిబంధనలన్నింటినీ కాకాట్టికంగా రద్దుచేసి, వ్యవధి ఎక్కువలేదు కనుకనూ, ఆంధ్రలో యీర్పర్తుఅవసరపరిస్థితి దృష్ట్యానూ ఆ కమిటీకి బదులుగా ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గాన్ని పనిచెయ్యడానికి అనుమతించవలసిందిగా అఖిలభారత కాంగ్రెసుకార్యవర్గాన్ని ఆంధ్రకాంగ్రెసు కార్యవర్గం అభ్యర్థించింది.

కాంగ్రెసు నిబంధనావళి సవరించి ప్రతిచోట కాంగ్రెసు ఎన్నికల కమిటీని సర్వసభ్య సమావేశంలో మూడింట రెండువంతుల మెజారిటీతో ఎన్నుకోవాలి. పదవినిబట్టి ప్రదేశ కాంగ్రెసు అధ్యక్షుడు ఈ కమిటీలో సభ్యుడుగా వుంటారు. ఈయనకాక నలుగురిని కాని లేదా ఎనిమిదిమందిని సభ్యులను పై విధంగా ఎన్నుకోవాలి.

నిన్న రాత్రి జరిగిన ఆంధ్ర కాంగ్రెసు కార్యవర్గ సమావేశంలో అయిదు మండలాలకూ నియమించబడిన అయిదు కమిటీల వివరాలివి :

(1) శ్రీకాకుళం, విశాఖపట్టణం జిల్లాలు—శ్రీయుతులు బెజవాడ గోపాలరెడ్డి, అల్లూరి సత్యనారాయణ రాజుగారలు. (2) తూర్పు పశ్చిమగోదావరి జిల్లాలు—శ్రీయుతులు డి. రామప్రస్థానం, పిడతల రంగారెడ్డిగారలు. (3) గుంటూరు, కృష్ణజిల్లాలు—శ్రీయుతులు పి. పార్థసారథి, ఎమ్. పళ్ళంరాజుగారలు. (4) నెల్లూరు, చిత్తూరు జిల్లాలు—శ్రీయుతులు వేమూరి కూర్మయ్య, డాక్టరు నుల్లపరపు కృష్ణారావుగారలు. (5) కడప, కర్నూలు, అనంతపురంజిల్లాలు—శ్రీయుతులు గొట్టిపాటి బ్రహ్మయ్య, మంతెన వెంకటరాజు, వెండే కూర్మన్నగారలు.

ఈ కమిటీలు ఆయా ప్రాంతాలలో పర్యటించి, ఆయా నియోజకవర్గాలలో పలుకుబడి గలవారిని, తాలూకా, జిల్లా ప్రదేశ్ కాంగ్రెసు సభ్యులనూ కలుసుకొని సమాలోచనలు జరిపి, పరిస్థితులను తెలుసుకొని ఏలూరులో డిసెంబరు 12 వ తేదీ జరుగనున్న ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గానికి తమ నివేదికలను సమర్పిస్తవి.

(3 వ పేజీ చూడుడు)

'ఆజాద్ పఖ్తూనిస్తాన్ ఏర్పడాలి'

బొంబాయి పఠానుల సభా తీర్మానాలు

బొంబాయి, నవంబరు 20. పఖ్తూనిస్తాన్ కోరికకు ప్రజా బాహుళ్యం మద్దతును అర్పిస్తూనూ, పాకిస్తాన్ అమెరికా సైనిక ఒడంబడికను ఖండిస్తూనూ ఇక్కడి పఠానులు ఇవ్వాళ తీర్మానించారు.

కేంద్ర పఠాన్ జిర్గా ఇ-హింద్ ఆధ్వర్యాన ఈ సభ జరిగింది. హైదరాబాద్, మహారాష్ట్రాలలోని పఠాన ప్రతినిధులుకూడా హాజరైనారు. పఖ్తూనిస్తాన్‌ను తక్షణ శాశ్వత జాతిపరంగా చేసుకోవటానికి పాకిస్తాన్ చేసున్న ప్రచారాన్ని నిమ్మళించేందుకు పఖ్తూన్‌లంతా ఏకం కావాలనికూడా తీర్మానాలో ఒక విజ్ఞప్తిని పొందుపరచారు. కేంద్రసంస్థ ప్రధాన కార్యదర్శి ఖాన్ ఘాలీ కాబ్లీ అధ్యక్షత వహించారు. పఖ్తూన్లకు పుష్టికింతమ రాష్ట్రం పాకిస్తాన్లో ఒక ప్రత్యేకరాష్ట్రంగా వుండాలని కోరినీ, పాకిస్తాన్ ఆఫ్ఘనిస్తాన్ మధ్యవున్న బలూచిస్తాన్, బతేరిస్తాన్, చిత్రాల్, పరిసాద్దురాష్ట్రాలతో కూడిన 80 లక్షల మందికల, ప్రాంతమంతా ఆజాద్ పఖ్తూనిస్తాన్ గావుండాలనే తమ అభిమతమనీ ఆయనన్నారు.

పాకిస్తాన్ భారతదేశాల సభ్యతకు కాశ్మీర్ విభజన ఒక్కటే ప్రాతిపదిక

—మాంచెస్టర్‌గార్డియన్ సూచన

లండన్, నవంబరు 20: ఇటీవల పాకిస్తాన్ ప్రభుత్వంలో జరిగిన మార్పులు ఇండియా పాకిస్తాన్ల సంబంధాలు చక్కబడడానికి కారణభూతం కావచ్చునని మాంచెస్టర్ గార్డియన్ ఆశిస్తున్నది.

పాకిస్తాన్ గవర్నరు జనరలుగా గులాం మహమ్మద్ గతివారం భారతదేశం నుండా తూర్పు పాకిస్తానుకు వెళ్లుతూ చేసిన ఉదాం ప్రకటనమును గూర్చి పత్రిక ప్రస్తావిస్తూ ఉభయదేశాలూ రాయబారాలు ప్రారంభించడానికి అది ఆహ్వానంగా కనిపిస్తున్నదని చెప్పుతున్నది.

కాశ్మీరు తగిన పరిష్కారానికాలాలను చర్చిస్తూ పత్రిక ఇలా వ్రాసింది. ఇది గొప్పసమస్య. ఈ సమస్య పరిష్కార మైతేగాని ఉభయదేశాల మధ్య సత్సంబంధాలు ఏర్పడవు. ఇండియా బలీయమైన స్థితిలో ఉన్నది. కాశ్మీరు నందలి అతి సంపన్నములైన భాగాలను భారతదేశాలు ఆక్రమిస్తున్నవి. ఇందుకు అక్షేపణ తెలపవలసిన పాకిస్తాను చేయగలిగిన దేమీలేదు. కొంతత్యాగం చేయడంవల్ల యెక్కువలాభం కలుగుతుందని భారతదేశం నిర్ణయించుకోడం వల్లనే సిద్ధాంతం సాధ్యమవుతుంది. పాకిస్తాన్ యిబ్బందులపాలు దేనుండి? సంబంధాలు యిప్పటివలెనే ఉంటే ఉభయదేశాలు ఆయుధబలాలను పెంచుకోడం తప్పనిసరి అవుతుంది. ఇందువల ఆర్థిక పునర్నిర్మాణానికి అత్యవసరమైన ద్రవ్యమును ఉభయులు అయుధాలకోసం ఖర్చు పెట్టవలసి వుంటుంది. ఈ వాదానికి ధీటైన ప్రాముఖ్యం యివ్వవచ్చు. తాను ప్రధానిగా వుండినప్పుడే ఈ సమస్యను పరిష్కరించడం యెంతో వాంఛనీయమనీ నెహ్రూ గ్రహించవలసి వున్నది. నెహ్రూ తమ వాతి ప్రధానిఅయ్యే అతనికి దేశప్రజల మద్దతు లభించడం మరింత కష్టము. కాశ్మీరును విధిలంచిస్తుడీ సిద్ధాంతం కుదురుతుందని దాదాపు నిశ్చయంగా చెప్పవచ్చు. జనవాక్యంలేకుండా యిందుకు అంగీకరిస్తే అనేక చిక్కుల తొలగుతవి. భారతదేశం ఉదారభావముతో ఇదివరలో తమ మిత్రమనూ వున్న షేఖ్ అబ్దుల్లాను చెరనుండి విడుదల చేయవలి. ఇలాకాక ఇతర మిత్రదేశాల సహాయం ఉపయోగకరంగా వుంటుందని ఉభయులలో పే అట్టే సహాయం వెంటనే లభిస్తుంది.

మధ్యప్రాచ్య రక్షణ వ్యవస్థ

బ్రిటిష్ విదేశాంగమంత్రి అభిప్రాయం

లండన్, నవంబర్ 20: మధ్యప్రాచ్య రక్షణకు పశ్చిమ రాజ్యాలు అనుసరిస్తున్న పద్ధతిలో వ్యవస్థ ఇంకా ఏర్పడుతుందా అన్నది సందేహాస్పదమైన విషయం. అది ఇంకొక రూపంలో రావచ్చును. అయితే అది దాదాపుగా అది పెంపొందవలసిందే అని బ్రిటిష్ విదేశాంగ మంత్రి ఈడెన్ నిన్న బి. బి. సి. లో మాట్లాడుతూ చెప్పడంచారు.

దూరప్రాచ్య పరిస్థితులు ఇంకా ప్రమాదకరంగానే ఉండి, బ్రిటిష్ ప్రభుత్వానికి ఆందోళన కలిగిస్తున్నవని ఆయన అన్నారు.

ఫార్మోజా విషయమై ప్రమాద తీవ్రతను పడిలింపజేయాలంటే మొదట ఫార్మోజాను ఆక్రమించుకుని ఉన్న కొమింటాంగ్ దీవిపాల విషయం కొన్ని ఏర్పాట్లు చేయటం అవసరమని ఆయన సూచించారు. (రాయిటర్)

ఈజిప్ట్ అధ్యక్షపదవి

కైరో, నవంబరు 21 : ఇదివరలో మంత్రిగావుండిన లతీఫ్ ఎల్ నయ్యిద్‌ను ఈజిప్టు అధ్యక్షునిగా నియమించే ఉద్దేశం ఉన్నట్లు తెలుస్తోంది. విప్లవ మండలివారు ఆయనతో సమాలోచనలు జరుపుతున్నారు.

ఆంధ్ర శాసనసభ శాసనాధికారాలు రాష్ట్రపతిలో నిహితం చేయటానికి త్వరలో బిల్లు

న్యూఢిల్లీ, నవంబరు 20 : ఆంధ్ర రాష్ట్ర పరిపాలనను క్రమబద్ధం చేసుకొన్నట్లు రాష్ట్రపతి చేసిన ఖర్మానాను రాజ్యసభకూడా ఆమోదించటంతోటే, ఆంధ్ర శాసనసభ శాసనసంబంధ అధికారాలను రాష్ట్రపతిలో నిహితం చేసే బిల్లు నొకదానిని ప్రభుత్వం తీసుకువస్తుందని తెలిసింది.

రాజ్యాంగంలోని 356 వ నిబంధన ననుసరించి రాష్ట్రపతి ఏ రాష్ట్రపరిపాలనైనా చేపట్టినప్పుడు, ఆ రాష్ట్ర శాసనసభ అధికారాలు పార్లమెంటులో నిహితమవుతాయి. పార్లమెంటుచేత గానీ, దాని అధికారం పొందినవారి చేతిగానీ చెలాయించబడతాయి.

పంజాబు, పెప్సూలలో జరిగిన దాని ననుసరించి పార్లమెంటు శాసనాధికారాన్ని శాసనాలను పార్లమెంటు పరిశీలనముందు పెట్టటం, వాటిలో మార్పులుచేసే అధికారం పరిశీలన వుండటం మొదలైన బంధనాలతో, రాష్ట్రపతిలో నిహితం చేస్తారు.

ఆంధ్ర శాసనసభ ఇటీవల సమావేశం కావటానికి ముందు ఆ గవర్నరు అనుబంధపరిచిన కొన్ని ఆర్డినెన్సులు డిసెంబరు 9-వ తేదీలోగా తగిన అధికారం నుంచి శాసనాలు కాకపోయేటట్లయితే చెల్లకుండాపోతాయి. కనుక శాసనాధికారాన్ని ఇట్లా రాష్ట్రపతిలో నిహితం చేయటం చాలా అవసరం అయింది. మామూలుగా గవర్నర్లు అనుబంధపరిచే ఆర్డినెన్సులు, శాసనసభ సమావేశం ప్రారంభమయిన కొద్దిసేపటి తరువాత రాష్ట్రపతి ఆమోదం పొందుతాయి.

(3 వ పేజీ చూడుడు)

శాంతి అవసరాలకు అణుశక్తి వినియోగం

సంప్రతింపుల్లో అందరికీ స్థానం వుండాలని మీనన్ సూచన

న్యూయార్క్, నవంబర్ 20: శాంతియుత ప్రయోజనాలకు అణుశక్తి వినియోగం జరిగేట్లు చూసేందుకు అంతర్జాతీయ సంస్థను ఏర్పాటుచేయాలని ప్రస్తుతం ఆలోచిస్తున్న 8 పశ్చిమ రాజ్యాలేకాక, చర్చల్లో పాల్గొనదలుస్తూ, తగిన కనీస ఇతరదేశాలకు కూడా చర్చల్లో పాలు కేటాయించాలని ఇండియా నిన్న రాజకీయ సంఘంలో ప్రతిపాదించింది. పశ్చిమ రాజ్యాలు తీర్మానానికి సవరణగా భారత ప్రతినిధి కృష్ణమీనన్ దీనిని ప్రతిపాదించారు. ఈ ప్రతిపాదన అనంతరం చర్చలో బర్మాప్రతినిధి బారింగన్ మాట్లాడుతూ సంప్రదింపుల్లో పాల్గొంటున్న దేశాలే కనీసం కొన్నిటికి ఉన్న అర్హతలేయిన ఇండియాకు ఉన్నవని అన్నారు.

"ఈ సంప్రదింపుల్లో పాల్గొనేందుకు రెండు అర్హతలు అవసరమయినట్లు చెప్పబడుతున్నది. అణుశక్తికి సంబంధించిన సాంకేతిక విషయాలు తెలిసివుండటమా, లేక దానికి కావలసిన ముడిపదార్థాలను కలిగివుండటమా. లేక రెండూఉండటమా అవసరమని చెప్పబడ్డది. ఈ అర్హతలు ఇండియాకు కూడా అవ్వయి వస్తవని చెప్పవచ్చును." అనటం ఈ అర్హతలను నిర్ణయించటమన్నది కేవలం ఇప్పుడు చర్చిస్తున్నది పశ్చిమరాజ్యాలకూ, సోవియట్ రష్యాకూమాత్రం అవ్వయించేట్లు నిర్ణయించబడ్డట్లు కనిపిస్తున్నది. ఆసియా రాజ్యాల్లో వేటికీ ప్రాతినిధ్యంలేకుండా, ఈ ప్రధాన సమస్యను చర్చించటం సబబేకాదా అలోచించుకోవలసివుంటుంది." అని బర్మాప్రతినిధి వివరించారు.

అమెరికా ప్రతిఘటన

బారింగ్టన్‌కు ముందు అమెరికా ప్రతినిధి లాడ్జ్ మాట్లాడుతూ ఇండియా సవరణను ప్రతిఘటించారు. ఇండియా ప్రతిపాదించిన 60 మంది సభ్యులే కాక, ఇంకా అదనంగాకూడా చర్చల్లో పాల్గొనవలసివస్తుందనీ, దానివల్ల అసలు పథకం అలస్యంకావటమో, లేక పూర్తిగా ధ్వంసంకావటమో జరుగుతుందనీ, అంగీకరించ ఆ సవరణను తాను ప్రతిఘటిస్తున్నానని ఆయన వివరించారు. ఈ సమస్యపై ఆసక్తి తెలిపిన దేశాలతో పశ్చిమరాజ్యాలు సంప్రదించదగలవని ఆయన అన్నారు.

తాము ఏర్పాటుచేసే అంతర్జాతీయ సంస్థ డైరెక్టర్లలో వివక్షపడ్డదేశాలకు ప్రాతినిధ్యం ఇవ్వగలమని పశ్చిమ రాజ్యాలతరపున ఆయన హామీ ఇచ్చారు.

భారతప్రతినిధి కోరికప్రకారం, రాజకీయసంఘం ఈ సమస్యపై వోటింగును సోవియట్‌కానికి వాయిదావేసింది. (రాయిటర్)

విషిన్‌స్కీ లాడ్జి సమాలోచనలు

న్యూయార్క్, నవంబర్ 20: సమితిలో సోవియట్ ప్రతినిధి విషిన్‌స్కీ తాజాగా కోరి ఇవ్వాళ అమెరికా ప్రతినిధి కాబాట్ లాడ్జిని కలుసుకొని, అణుశక్తిని లోకకల్యాణానికి వినియోగించే విషయమై సమాలోచనలు జరిపారు. యీ సమావేశం పావుగంటసేపు జరిగింది. ఏ అంశాలను చర్చించారో తెలియలేదు.

"పరిసరాల పారిశుద్ధ్యానికి ప్రాధాన్యం ఇవ్వాలి"

ప్రపంచ ఆరోగ్యసంస్థ డైరెక్టర్-జనరల్ సూచన

న్యూఢిల్లీ, నవంబర్ 20: పరిసరాల పారిశుద్ధ్య కార్యక్రమాలకు, ఇండియా తదితర ఆసియా దేశాలూ ప్రాధాన్యతయిచ్చి, ఈపనికి సత్వరమే పూనుకోవాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ డైరెక్టర్ జనరల్ డా॥ ఎం. జి. కాండోటో నేటిక్కడ విలేఖరుల గోష్ఠిలో సూచించారు.

త్రాగునీరు సరఫరా కట్టుదిట్టం చేసుకోవడం ద్వారా అనేక వ్యాధులను అరికట్టవచ్చుననికూడా ఆయన చెప్పారు అయితే, విదేశాలలో పద్ధతులను ఇక్కడికి తెచ్చుకోడం ప్రయోజనకారి కాకపోవచ్చుననీ, ఈప్రాంతపు వ్యవహారాలకు అనుగుణంగా ఏర్పాట్లు చేసుకోవాలని ఆయన అన్నారు.

మలేరియా, క్షయ వ్యాధులు ఇంకా ఈ దేశాలను ఎదుర్కొంటున్న 2 పెద్ద సమస్యలు. వీటి నిర్మూలనకు ఈ వాడుదేశంలో జరుగుతున్న కృషి చాలా అవసరంగా ఉంది. ఇట్టి పనులకు శిక్షణపొందిన వైద్యులూ మొదలగు అనేక రకాల సిబ్బంది అవసరం గా అవసరం. అదే ఇండియాకు చేదు చాలినంత లేరు. దీనికి ఇప్పుడుభాగా కృషిజరుగుతున్నది. కొంచెం వ్యవధి అవసరం. ప్రస్తావ కావాలి. మొత్తానికి, ఇది సమస్యలను ఎదుర్కొంటున్న ఇతర దేశాలలో బోల్చి దూ స్తే, ఈ వ్యాధులు నిర్మూలనకు ఇండియా చేసున్న కృషి అమోఘం అని డా॥ కాండోటో ప్రశంసించారు. పి. టి. ఐ.

కావలెను

ఆంధ్రప్రాంతమునకు రీజినల్ బ్రాంచి కార్యదర్శిగా నియమింపబడుటకు తగినవారినుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. దరఖాస్తుదారు 30 సం॥ నుండి 40 సం॥ మధ్యవయసులో నుంటూ విద్యావంతుడుగను, వ్యాపార లేక యితర పబ్లిక్ సంస్థలలో ఎక్జిక్యూటివు కపాసిటీలో తగిన అనుభవముగలవాడుగాను యుండవలెను.

పై ఉద్యోగము రు. 400-40-800-50-800 గ్రేడులో మంజరగలదు. జీతముగాక కంపెనీయొక్క మామూలు సౌకర్యప్రకారం కరువుభత్యము, ప్రయాణఖర్చు అదనముగా యివ్వబడును. తగిన అర్హతలుగలవారు హెచ్చు జీతముతో నియమింపబడవచ్చును. ఈ ఉద్యోగము శాశ్వతికముగా ఒక సం॥ కాలమువుండగలదు. దరఖాస్తులు 30-11-1954 లోగా న్యూఇండియా అస్యూరెన్సు కంపెనీ లిమిటెడ్, బొంబాయికి చేరునట్లుపంపవలెను.

ఆయుర్వేద పండిత సంఘం

తిరుపతిలో ప్రారంభం

తిరుపతి, నవంబరు 19: మొన్న 17 వ తేదీవారు శుభంతు నామసంవత్సరంలో ఆయుర్వేద పండిత సభ జరిగింది. శుభంతు వారాయణదాసుగారు అధ్యక్షత వహించారు. ఆయుర్వేద ప్రాశస్త్యాన్ని గురించి పలువురు ప్రసంగించారు. రాయలసీమలో ఒక వైద్య విద్యాలయం ఏర్పాటుచేయుటకు ప్రయత్నించవలెనని, వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో ఆయుర్వేద వైద్యశాఖ నెలకొల్పవలెయనీ ఈ సభలో తీర్మానించబడింది. వారాయణదాసుగారు అధ్యక్షులుగా, పురం వెంకటసుబ్బయ్యగారు కార్యదర్శిగా ఒక సంఘంకూడా ఎన్నుకోబడింది. (ఒ. వి.)

రేడియో

మంగళవారం, నవంబరు 23

విజయవాడ

ఉ॥ 6-55 స్వాగతం, 7 తెలుగున వా॥ 7-15 మద్రాసు (బి) వలె, 7-30 మద్రాస్ వలె, 8 ఆంగ్లమున వా॥.

మ॥ 12-30 మధ్యమిక పాఠశాలకు-యంత్రనిర్మాణములో పై చిత్రిక-మోటారుకారు ఇంజన్‌లో (ప్రసంగం), 1 (ఎ) వలె, 1-40 హిందీలో వా॥ 1-50 తెలుగున వా॥ 2 (బి) వలె, 2-15 ఉన్నత పాఠశాలలకు రంగస్థలము: మంచి దర్శకత్వం (ప్రసంగం) ముదికొండ లింగమూర్తి, 4 ప్రాథమిక పాఠశాలలకు - దశరథమూర్తి చరిత్ర: బుద్ధోద్ధవుడు.

సా॥ 5-30 శిష్ట ప్రభాకర కృష్ణమూర్తిశాస్త్రి, 6 పంగిరిశిక్షణ, 6-15 ప్రాంతీయ వా॥ 6-25 స్థానిక ప్రకటనలు, 6-30 గ్రామ కార్యక్రమం, 7 తెలుగున వా॥ 7-15 పురాణ కాలక్షేపం, 7-30 (రి), 7-40 ప్రశ్న వేదిక, 8 పంకజనంట లాలూ సాహెబ్-నాదస్వరం, 8-30 ఎం. వి. కృష్ణమూర్తి, 9 ఆంగ్లమున వా॥ 9-15 గతించిన ఒక అజ్ఞాత రాజకీయవేత్త (ఆంగ్లప్రసంగం) డి. వి. రామస్వామి, 9-30 పంకజనంటు లాలూసాహెబ్-నాదస్వరం, 10 ప్రసారసమాప్తి.

మద్రాస్ (ఎ)

ఉ॥ 6-55 స్వాగతం 7-0 వాద్య సమ్మేళనం 7-15 తమిళ వా. 7-30 హిందీ. ఇ. నారాయణన్ 8-0 ఆంగ్లమున వా.

మ॥ 12-30 మా॥ పాఠశాలలకు 1-0 మనిశాస్త్రమండలి-క్లియోపాత్ర (ప్రసంగం) కూచి రామలక్ష్మి 1-30 (రి) 1-40 హిందీ వా. 1-50 (రి) 2-0 తమిళ వా. 2-10 బి వలె 2-15 ఉ॥ పాఠశాల (రి) 4-0 (ప్రా॥ పాఠశాల 4-30 పాశ్చాత్య సంగీతం.

సా॥ 5-30 ఆర్. శారద—వీణ 6-0 ఆంగ్లమున వా. 6-15 ప్రాంతీయ వా. 6-25 పి. ఎస్. రాజలక్ష్మి 7 భక్తి గీతములు మంగళ అచ్యుతరామ 5 7-15 తమిళ వా. 7-30 సంధ్యాగానం (రి) 7-45 తిరుచిరలె 8-0 ఆంగ్లమున వా. 9-15 హిందీ పాఠం 9-30 పాటార్ ఎం. కృష్ణమూర్తి 10-0 వాద్యసంగీతం (రి) జి. రామయ్య (రి) పల్లడం సంజీవరావు (రి) సుబ్బారి గడి పాంచిత్ర అమ్మాళ్ (గోటువాద్యం) గాలిప్ర శిష్యవారి-నాదస్వరం 10-30 ప్రసార సమాప్తి.

మద్రాస్ (బి)

ఉ॥ 7-0 తెలుగున వా. 7-15 ఉదయగానము (రి) 7-30 ఎ వలె.

మ॥ 12-0 కార్మికుల కార్యక్రమం 12-30 మధ్యమిక పాఠశాలలకు 1-0 (రి) 1-30 ఆంగ్లమున వా. 1-40 (రి) 1-50 తెలుగున వా. 2-0 సారంగి నిలయవిద్యాంసుడు 2-15 ఉ॥ పాఠశాలకు 4-0 (ప్రా॥ పాఠశాలలకు 4-30 ఎ వలె.

సా॥ 5-30 ఎ వలె 6-15 ప్రాంతీయ వా. 6-25 లలితగీతం—బాలాంత్రపురజనీకాంతరావు (నాదేశారుతి) 6-30 గ్రామ కార్యక్రమం 7-0 తెలుగున వా. 7-15 పురాణ కాలక్షేపం 7-30 తిరుచి వలె 7-45 ఎ వలె 9-15 తమిళ వాతిక 9-30 తిరుచి వలె 10 ఎ వలె 10-30 ప్రసార సమాప్తి.

హైదరాబాద్

ఉ॥ 6-55 సుప్రభాత్ 7-0 తెలుగున వా॥ 7-15 ఎం. ఎస్. మహాదేవన్ 7-45 ఆంధ్రీసి మాధ్యాస్-గీడ్ 8-0 ఆంగ్లమున వా॥ 8-15 హిందీ వా॥ 8-30 శాస్త్రసంగీతం 8-45 గీత్, ఘజల్.

మ॥ 12-30 భజనమాల (రి) 12-50 మరాఠీ వా॥ మహిళాసమాజం 1-40 నాదస్వరం (రి) 1-50 తెలుగు వా॥ 2-0 పాఠశాలలకు (హిందీ)

సా॥ 5-30 గాత్ర సంగీతం 5-45 హిందీ 6 మరాఠీలో కార్యక్రమం 6-30 తలత్ మహమూద్ (రి)6-45 స్థానిక ప్రకటనలు 6-45 గ్రామసీమ 7-0 తెలుగు వా॥ 7-15 గ్రామసీమ 7-45 కన్నడ వా॥ 8-0 కమ్యూనిటీ ప్రోగ్రెస్ ప్రాంతాలలో మార్పులు-విద్యలో. 8-15 శ్రోతల ఉత్తరాలకు జవాబులు 8-20 గీతావళి 8-30 ఎం. ఎస్. మహాదేవన్ 9-0 ఆంగ్లము వా॥ 9-15 ఉర్దు వా॥ 9-30 హిందీ వాతిక 9-10 మిళ అంగ్ కి అశోక్ రాగ్ : [illegible]

క్రీడారంగం

థామస్ కప్ బాడ్మింటన్

పాకిస్తాన్‌పై ఇండియా పైచేయి

కరాచీ, నవంబర్ 20: నేడిక్కడ ప్రారంభమయిన ఆసియా జోన్ థామస్ కప్ బాడ్మింటన్ సెమిఫైనల్స్ పోటీలలో ఇండియా పాకిస్తాన్‌ను 4 ఆటల్లో ఓడించింది. పాకిస్తాన్ ఒక్క డాంట్లో కూడా గెలవలేదు. మరొక్క ఆటలో గెలిస్తే, ఇండియా ఫైనల్స్‌లో ప్రవేశిస్తుంది.

వివరాలు-సంయో నాటేకర్ నజీర్ జూర్ సూ (15-8, 15-2), త్రిలోక్ వాథ్ పేట్ ఘంషాద్ అలీని (15-18, 15-10), నాటేకర్, ఆర్. దోంగ్రేలు పోరెజ్, గనాయీలను (15-5, 15-8) మనోజ్ గుహ, జి. హెమ్మాడీలు సంపాద్, ఇర్షాద్ లను (11-15, 15-7, 15-18) ఓడించారు.

కర్నూలు పోస్టల్ ఆటల పోటీలు

కర్నూలు, నవంబరు 20. ఇక్కడ జరుగుతున్న ఆంధ్రా సర్కిల్ తంతి, తపాలా శాఖోద్యోగుల ఆటల పోటీలలో ఎథెలిటిక్ పోటీలు నేడు ముగిసినవి. రేపు జరిగే ప్రత్యేక సమావేశంలో గవర్నరు త్రివేది బహుమతులు పంచి పెడతారు.

ప్రతి పోటీలోనూ మొదటి మూడు స్థానాలను సంపాదించిన వారి పేర్లు ఈ విధంగా ఉన్నవి.

లాంగ్ జంప్-ఎ. నాగేశ్వరరావు, ఎం రామముదులి, ఎ. వెంకట్రావు, హైజంప్-పి. జి. జాకబ్, కె. కృష్ణారావు ఎ. వెంకట్రావు, పోల్ వాల్టు-పి. శ్రీనివాసులు, ఎన్. సూర్యనారాయణమూర్తి, పి. వెంకయ్య.

షాట్ పుట్-కె. సాంబశివరావు, పి. వెంకయ్య, యూసఫ్‌ఖాన్, డిస్కస్ త్రో-కె. సాంబశివరావు పి. చెన్నయ్య చెట్టి, పి. వెంకయ్య, హామర్ త్రో-కె. సాంబశివరావు, పి. వెంకయ్య, పి. చెన్నయ్యచెట్టి.

టెస్ట్ ట్రయల్ క్రికెట్

కొల్హాపూర్, నవంబరు 20: పాకిస్తాన్‌కు వచ్చే ఇండియా క్రికెట్ జట్టును ఎంచుకునేందుకు ఇక్కడ 29 మంది ఆటగాళ్లు ఒక పరీక్ష ఆటను నేడు ప్రారంభించారు. ఛత్రపతి టీం ఒకటి క్రికెట్ బోర్డు అధ్యక్షుని టీం రెండవది.

నేటి ఆటలో మాధవ్ మంత్రి సరిగా 100 పరుగులు చేశాడు. మహారాష్ట్ర అలీ కాండర్ ఎస్.ఆర్.పాటిల్ బాటింగ్‌లో మంచి నైపుణ్యం చూపించగా బౌలింగ్‌లో వాడీకర్ 56 పరుగులకు 4 వికెట్లు తీసుకున్నాయి.

ఛత్రపతి టీం—ఎం. ఎల్. ఆప్టే (శోధన్) 8 వి. మెహ్రా (కాట్-పాటంకర్, బాబు ఫిం ప్రకాశ్) 18 ఎం. కె. మంత్రి (వాడ్‌కర్డి) 100, డి. మేథ్ (దాని, ఇందర్‌జిత్) 88, సి. జి. బోర్డే (వాడ్‌కర్డి) 24, పి. భంజారీ (శోధన్ వాడ్‌కర్డి) 24, రాజ్ సింగ్ (అవుటుకాలేదు) 88, ఎస్. ఆర్. పాటిల్ (వాడ్‌కర్డి) 87, కె. పటేల్ (అవుటుకాలేదు) 0, ఎక్స్ ట్రాలు, మొత్తం 7 వికెట్లకు 288.

నేషనల్ టెన్నిస్‌లో కృష్ణన్ పాల్గొనకపోవచ్చు

కలకత్తా, నవంబరు 20: ఇండియా నేషనల్ టెన్నిస్ ఛాంపియన్ ఆర్. కృష్ణన్ 8 నెలలపాటు ఆస్ట్రేలియాలో పర్యటించటానికి వెళ్లినందువల్ల ఈ సం॥ నేషనల్ ఛాంపియన్‌షిప్ పోటీలలో అతడు పాల్గొనక పోవచ్చును. అంటే కిందటి సం॥ పోటీలలో తనకు కలిగిన ఓటమికి ఆస్ట్రేలియా ప్రతినిధి అర్కిన్‌స్టాల్ యీ తడవ బదులు తీర్చుకోలేకపోతాడన్న మాట.

ఆస్ట్రేలియా జేవిస్ కప్ టీము కాప్టెన్ హారీహోప్మన్ మూడు నెలలపాటు కృష్ణన్‌కి అతి గట్టి శిక్షణ ఇవ్వబోతున్నాడు. ఆస్ట్రేలియా నుండి కృష్ణన్ లండన్‌కు పరాసరి వెళ్లిపోవచ్చును.

నేషనల్ బాస్కెట్‌బాల్: ఆంధ్రజట్టుకు సహాయం

విజయవాడ, నవంబరు 19: ఆంధ్ర రాష్ట్ర జేస్కెట్టుబాలు సంఘ గౌరవ కార్యదర్శి శ్రీ పి. వేణుగోపాల్ గారు ఈ క్రిందివిధముగా తెలుపుచున్నారు.

రాబోవు 5 వ జాతీయ జేస్కెట్టుబాలు ఆటలు డిసెంబరు రెండవ వారములో కలకత్తాలో జరుగనున్నవి. ఆంధ్రరాష్ట్రమునుండి టీములు పంపుటకు నిర్మాయములు జరిగినవి. ఆంధ్ర రాష్ట్ర జేస్కెట్టుబాలు ఎసోసియేషన్ ఆర్థికముగా చాల వెనుకబడియున్నది. ఇప్పుడు కలకత్తా టీముపంపుటకు సుమారు రు. 1200 కావలసియున్నది. అందువలన ఆంధ్ర రాష్ట్రము లోని క్రీడాభిలాషులు లందరిని తమ శక్తికొలది ఈ సంఘమునకు ఆర్థిక స్తోమతి నిచ్చి మన రాష్ట్రజట్టును కలకత్తాకు పంపుటకు తోడ్పడుకలందులకు కోరుచున్నాను. వ్యవధి తక్కువగుటచే వెంటనే విరాళము లివ్వదలచినవారు సెక్రటరీ ఆంధ్ర రాష్ట్ర జేస్కెట్టుబాలు ఎసోసియేషన్ వ్యాయామ కళాశాల, విజయవాడ" వారికి తెలుప [illegible] (స్వ. వి.)

రాజోలు వరిపంట పోటీ ఫలితాలు

బొలిశెట్టి సత్యంగారికి ప్రథమ బహుమతి

రాజోలు, నవంబర్ 16: రాజోలు తాలూకాలో వరిపంట పోటీలలో బొలిశెట్టి సత్యం (నుగటపల్లి) గారికి ప్రథమ బహుమతి వచ్చింది. వీరు ఎకరానికి 6640 పౌనులు పండించారు. బోళ్ళ వీర వెంకన్న (పెదపట్నం అగ్రహారం) గారికి రెండవ స్థానం, బిక్కిన సీతారామయ్య (తాటిపాక) గారికి మూడవ స్థానం వచ్చింది. చివరి ఇరువురు వరుసగా ఎకరానికి 87½ బస్తాలు, 80 బస్తాల పంట పండించారు.

భావదేవరపల్లిలో గ్రామకాంగ్రెసు

దివి, నవంబరు 16: నిన్న ఉదయం తూర్పు కృష్ణాజిల్లా కాంగ్రెసు కార్యదర్శి మండలి వెంకటకృష్ణరావుగారు దివి తాలూకా భావదేవరపల్లి గ్రామంలో గ్రామకాంగ్రెసు కార్యాలయానికి ప్రారంభోత్సవం చేశారు.

గ్రామ కాంగ్రెసు అధ్యక్షులు ముక్కామల్లి రెడ్డి ఆంజనేయులుగారు స్వాగతం చెప్పారు. దివి తాలూకా కాంగ్రెసు కార్యదర్శి సింహాద్రి వాంచారయ్యగారు జాతీయ పతాకను ఎగురవేశారు. గ్రామకాంగ్రెసుల స్థాపనావశ్యకతను, అవి చేయవలసిన పనిని గురించి కృష్ణారావుగారు తమ ప్రారంభోపన్యాసంలో విశదీకరించారు.

రాజమండ్రి నిస్తంత్రీ వార్తాప్రసార సౌకర్యం

మంత్రి యేర్పాటు చెయ్యాలని విజ్ఞప్తి

రాజమండ్రి, నవంబరు 19: ఆంధ్ర ప్రభుత్వ రేడియో ఇంజనీరు, శ్రీ వి. ఎల్. రావుగారు ఇటీవల ఇక్కడికి వచ్చారు. గోదావరి రైలుస్టేషను వద్ద ఆయనకు అసిస్టెంటు రేడియో ఇంజనీరు శ్రీ హెచ్. జోగారావు, రేడియో సూపర్ వైజరు శ్రీ చింతా సూర్యనారాయణమూర్తిగారలు స్వాగతమిచ్చారు.

రాజమండ్రి పురపాలక సంఘానికి చెందిన నిస్తంత్రీ వార్తా ప్రసారయంత్రాలను శ్రీ వి. ఎల్. రావుగారు చూచారు. పురపాలక సంఘాధ్యక్షుడు డాక్టరు ఎ. బి. నాగేశ్వరరావు, కమిషనరు శ్రీ బి. రవీంద్రబాబ్, ఇంజనీరు శ్రీ కె. వెంకటేశ్వరరావు మొదలయిన పురపాలక సంఘోద్యోగులు కూడా అప్పుడు అక్కడికి వచ్చారు.

ఈ నిస్తంత్రీ వార్తాప్రసార కార్యక్రమాలలో స్థానిక కార్యక్రమాలను ప్రసారం చేయగలదన్న నిమిత్తాన్ని తొలగించవలసిన అవసరం గురించి దైర్యమా, కమిషనరూ శ్రీ రావుగారితో చెప్పారు.

లోగడ ఈ కార్యక్రమాలలో రాజమండ్రి పురపాలక సంఘాలవారు స్థానిక కార్యక్రమాలనుకూడా ప్రసారం చేసేవారు. అందుకు తపాలా శాఖవారు అభ్యంతరం చెప్పి ఆల్ ఇండియా రేడియోవారి కార్యక్రమాలను మాత్రమే ఈ కార్యక్రమాలలో కూడా ప్రసారం చెయ్యాలనీ, పురపాలక సంఘంవారి స్థానిక కార్యక్రమాలను ప్రసారం చెయ్యరాదనీ అడ్డుకున్నారు. (స్వ. వి.)

అంధ్ర చెడుగుడుపోటీలో ఏ. సి. కళాశాల గెలుపు

సంగం జాగర్లమూడి, నవంబరు 14: శ్రీ సర్వజన విద్యాప్రదాయినీ పుస్తకభాండాగార 89 వ వార్షికోత్సవ సందర్భంలో ఈ నెల 12 వ తేదీన కొత్త రఘురామయ్యగారి అధ్యక్షతన బహిరంగసభ జరిగింది. ఈ సందర్భంలో జరిగిన ఆంధ్రరాష్ట్ర చెడుగుడు పోటీలలో విజ్ఞాన్సుగా గుంటూరు ఏ. సి. కళాశాల విద్యార్థులు, రన్నర్సుగా పెదరావూరు బనవన్నయ్య మెమోరియల్ జట్టువారు గెలుపొందారు. గెలుపొందినవారికి రజత పాత్రలు బహూకరించారు. విన్నర్సుకు రోలింగ్ కప్పుకూడా యివ్వబడింది. ఏ. సి. కళాశాల విద్యార్థులకిరువురు ప్రిన్సిపాల్ కప్పును స్వీకరించారు.

చెరుకుపాడు నరసింహం, పాతూరు నాగభూషణంగారలు గ్రంథాలయోద్యమాన్ని గురించి ఉపన్యసించారు. తెనాలి నాట్యకళామందిర్ బాలికలు భరతనాట్యం చేశారు.

రేపల్లె బాడ్మింటన్

రేపల్లె, నవంబరు 19: రేపల్లె తాలూకా క్లబ్బువారిచే ఇచ్చట గత వారంరోజులనుంచి నడపబడుచున్న యూసఫ్ మెహరాలీ మెమోరియల్ డబుల్సు బాడ్మింటన్ టోర్నమెంట్సులో నిన్న ఫైనల్సులో తేనాలికి చెందిన లవకుమార్, సుబ్రహ్మణ్యంలు రేపల్లెకు చెందిన కృష్ణమూర్తి అందు పార్టనర్ ను (29-24, 29-24, 29-22) పోడించిరి. గెలిచినవారికి రన్నర్స్ అప్‌కు, ఆంధ్రస్టేటు బాడ్మింటన్ సంఘ సెక్రటరీ శ్రీ ప్రభల శేషారామశాస్త్రిగారు కప్పులు మెడల్సు పంచిపెట్టిరి.

ఇచ్చట డిశెంబరు 22 నుంచి స్టైట్స్, డబుల్స్‌లో అఖిల భారత బాల్ బాడ్మింటన్ టూర్నమెంటులో తాలూకా క్లబ్బువారిచే ఏర్పాటుచేయబడినట్లు నేడు ప్రకటింపబడినది. ఈ పోటీలకు దక్షిణాదినుండి, హైదరాబాదునుంచి, ఆంధ్రలో పలుతావుల నుంచి మంచి ఆటగాండ్రు పాల్గొనెదరని [illegible] (స్వ. వి.)

నౌకా రవాణా అభివృద్ధికి పరోక్ష సంస్థ స్థాపన

ప్రయత్నాలు సాగుతున్నవని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి ప్రకటన

బొంబాయి, నవంబరు 20: "ఇండియా విదేశవాణిజ్యంలో నూటికి బదుపాళ్ళు మాత్రమే మన నౌకలు రవాణా చేస్తున్నవి. మన ఎగుమతి, దిగుమతులను స్వాధీనమైనంత ఎక్కువగా మన నౌకలే రవాణా చెయ్యాలి. పంచవర్షప్రణాళికా క్రింద మనం నిర్ణయించుకున్న 6 లక్షల టన్నుల ప్రమాణానికి 473 వేల వరకూ సాధించాం. వ్యవధి ముగిసేలోగా నిర్ణీత ప్రమాణాన్ని అధిగమించాలి" అని రైల్వేమంత్రి లాల్ బహదూర్ శాస్త్రిగారు నేడిక్కడ ఉద్ఘాటించారు.

నౌకాయజమానుల సలహా సంఘం వార్షికసమావేశంలో ప్రసంగిస్తూ మన నౌకాయానంకోసం మూడు సంస్థలు నెలకొల్పాలని ఇదివరకే నిర్ణయించుకున్నామనీ, 'ఈస్టర్న్ షిప్పింగ్ కార్పొరేషన్' పేరిట ఒకటి అవతరించి ఉన్నదనీ, ఇప్పుడు మరొక కార్పొరేషన్ నెలకొల్పడానికి ప్రయత్నాలు సాగుతున్నవనీ శ్రీ శాస్త్రిగారు చెప్పారు.

అయితే, ఈవిషయం ఇంకా ప్రాథమిక దశలోనే ఉన్నందువల్ల ప్రభుత్వం తుదినిర్ణయం చేయడానికి కొన్నాళ్లు పట్టగలదనీ, ప్రభుత్వమూ, ప్రవేటు పెట్టుబడిదారులు కలసి ఈ సంస్థను నిర్వహించవలసి ఉంటుందనీ ఆయన వివరించారు.

మన నౌకాయాన రవాణాస్థోమతను ఇతోధికం చేసేందుకు ప్రభుత్వంతో సహకారంగా ఋణాలు ఇస్తున్నదనీ, ఈ సంవత్సరం మొత్తం ఎనిమిదికోటి రూపాయలు ఋణాలరూపేణా మంజూరు చేసిందనీ మంత్రిగారు తెలియచేశారు.

ఈనాడు మనదేశానికి ఉన్న ఓడలు కోస్తాతీరక్రమంలో ఇంచుమించు పూర్తిగానూ, ఇరుగుపొరుగులతో వర్తకంలో చెప్పుకోతగినంతవరకూ సరుకు రవాణా చేయగలుగుతున్నవి. విదేశాలకు మనం ఎగుమతి చేసే సరుకులనూ, అక్కడనుండి దిగుమతి చేసుకునే సరుకులనూ మొత్తం నూటికి ఐదువంతులు మాత్రమే మన ఓడలు రవాణా చేస్తున్నాయి. ఇది శోచనీయం. మనం పాగించే విదేశవాణిజ్యం పిలైనంతే ఎక్కువగా మన నౌకలే ఉపయోగించుకోనే స్థోమతి కావాలి. ఈ లక్ష్యం సాధించడానికి నౌకలయజమానులు గట్టిగా కృషి చేయాలి. ఈ విషయంలో, ప్రభుత్వం ఒక ఋణాలయోగ్యత మాత్రమే కాకుండా, విదేశాలకు ప్రభుత్వం పంపే సరకుల రవాణా కూడా మన దేశపు ఓడలకు లభించే ఏర్పాట్లు చేసి పెట్టడం మొదలైన సహాయాలు చేయడానికి సిద్ధంగా ఉంది అని లాల్ బహదూర్ శాస్త్రిగారు తెలియ చెప్పారు.

ఇందుకు ఏవిధానాలు అవలంబించాలో ఏ చర్యలు తీసుకోవాలో భారతీయ నౌకాయజమానులు ప్రభుత్వానికి సూచించాలి. మరొకవిషయం భారతీయ నౌకలకు సరకు రవాణా ఒప్పగిస్తే వారా ఇబ్బందులూ, కొంత నష్టమూ వాటిల్లుతున్న పని ఎగుమతిదారులు పడేపదే ఫిర్యాదులు చేస్తున్నారు. విదేశీ వాణిజ్యరంగంలో కొన్ని నిబంధనలవల్ల భారతీయ నౌకలు ఎదుర్కొంటున్న ఇబ్బందులనుకూడా ప్రభుత్వం గుర్తించింది. ఈ ఇబ్బందులు తొలగించడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుంది అని ఆయన హామీ ఇచ్చారు.

పంచవర్ష ప్రణాళికక్రింద మనం పెట్టుకున్న ప్రమాణం ఆరులక్షలటన్నులు. 1953 నవంబరులో 435 వేల టన్నులవరకు వచ్చాం. ఈ ఏటికి ఈ ప్రమాణం 478 వేల టన్నులకు పెరిగింది. ఇదికాక, 68 వేల టన్నుల రవాణాకు నిర్దేశించబడ్డ 11 ఓడలు మన దేశపు కంపెనీలకై నిర్మించబడుతున్నాయి. మనస్థోమతి పెంచడానికై విదేశాలనుండి పాత ఓడలను కొనడానికి గాని, కొత్తఓడలనే నిర్మింపచేయడానికి గాని ప్రభుత్వం రుణాలు ఇస్తుంది ఐతే, మనదేశంలోనే నౌకా నిర్మాణపరిశ్రమను పైకితేవాలన్న విషయం నౌకలయజమానులు మన సులో పెట్టుకుని, సముచితంగా వ్యవహరించగలరని ప్రభుత్వం ఆశిస్తున్నది. విశాఖపట్టణంలో మనకే నౌకానిర్మాణ పరిశ్రమఉంది. అక్కడ అన్నిరకాల, అన్ని పరిమాణాల ఓడలూ నిర్మించవచ్చు. రుణాలు కొనాలంటే లభిస్తాయి అని మంత్రిగారు వక్కాణించారు.

కొన్ని నెలలనుండి, ప్రయాణీకుల నౌకలలో డెక్ ప్రయాణీకులకు" పొగార్యాలు పూర్వం కన్న మెరుగుగా ఉంటున్నందుకు ఆయన సంతోషం వెలిబుచ్చారు. నౌకలయజమానులంతా, డెక్ ప్రయాణీకులను ఇదివరకు వలె నిర్లక్ష్యం చేయరాదన్నారు.

వాణిజ్యకుల నియామకం మొదలైన విషయాలలో శ్రద్ధవహించి కట్టుదిట్టాలు చెయ్యడానికి, సౌకర్యాలు ఇనుమడింప చేయడానికి ప్రభుత్వం కృషి చేయగలదన్నారు. నౌకాశ్రయాలలో పనివారికీ యజమానులకూ కొన్నాళ్లుగా సంబంధాలు బాగున్నట్లు కనపడటం లేదంటూ, పనివారు సమ్మెలు చేసినందువల్ల రేవులలో పని స్తంభించిపోవడం, నష్టం వాటిల్లడం జరుగుతున్నదనీ, యజమానులూ, పనివారూ సామరస్యంతో సమస్యలు పరిశీలించుకోవాలనీ మంత్రిగారు వక్కాణించారు.

(పి. టి. ఐ)

చెరుకు పరిశ్రమ అభివృద్ధి

పరిశోధన ఉపసంఘం సూచనలు

వాల్చందనగర్, నవంబరు 19: ఆంధ్ర మద్రాసు రాష్ట్రాలలో చెరుకు పరిశోధనకు సంబంధించి కొత్త కార్యక్రమాలను అమలుజరపాలనీ, యు. పి. బీహారు మున్నగు రాష్ట్రాలలో పరిశోధన కార్యక్రమాలను విస్తరింప జేయాలనీ, పరిశోధన ఉపసంఘం ప్రధాన పరిశోధన సంస్థకు సిఫార్సు చేసింది.

వ్యవసాయ పరిశోధన ఉపసంఘం నిన్న యీవాళ పంజాబు చెరుకు కమిషనరు సర్దార్ హర్చన్‌సింగ్ అధ్యక్షతన ఇక్కడ సమావేశమైంది. వివిధ రాష్ట్రాలలోనూ చెరుకు పరిశోధన అభివృద్ధి కార్యక్రమాలను గురించి అందిన నివేదికలను సభికులు వివరంగా చర్చించారు.

కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల నిపుణులు, వాల్చందనగర్ పరిశ్రమల డైరక్టరు శ్రీ గులాబ్‌చంద్ హీరాచంద్, పార్లమెంటు సభ్యుడు సర్దార్ లాల్‌సింగ్ ప్రభృతులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

ఆంధ్ర మద్రాసు రాష్ట్రాలలో ఫాక్టరీ ప్రాంతాలలో చెరుకుపంటను అభివృద్ధి చేయడానికి కొత్త పథకాలను అమలుజరపాలనీ, ఆంధ్రరాష్ట్రం లోనూ, మధ్యభారత్, భోపాల్ రాష్ట్రాలలోనూ మేలిరకం విత్తనాలను పంపకం చేయడానికి కొన్ని కార్యక్రమాలను అనుసరించాలనీకూడా ఉపసంఘం సూచించింది.

చెరుకు అభివృద్ధి పథకాల నిర్వహణ వ్యయాన్ని ఇదివరకు లాగానే పెరిచరంగా పంచుకోవాలని ఉపసంఘం సిఫార్సు చేసింది.

ద్వితీయ పంచవర్ష ప్రణాళికక్రింద 1951 లోగా, 48 లక్షల ఎకరాలలో చెరుకు పండించాలనే ప్రతిపాదన ఆచరణ సాధ్యమేనని, అయితే ప్రభుత్వం ఆయా కార్యక్రమాలకు తగిన ధన సహాయంమాత్రం చేస్తూ వుండాలనీ ఉపసంఘం అభిప్రాయపడింది.

వివిధ రాష్ట్రాలలోనూ పంటల సంరక్షణ శాఖలను యథాపూర్వంగానే నిర్వహిస్తూ వుండాలనీ, ద్వితీయ ప్రణాళిక క్రింద వీటిని యింకా అభివృద్ధి చేయాలనీ ఈ సంఘం సూచించింది.

బెల్లం గురించిన ఉపసంఘం, ప్రధాన సంస్థ ఉపాధ్యక్షులైన సర్దార్ లాల్‌సింగ్ అధ్యక్షతన సమావేశమై, ఆంధ్రరాష్ట్రంలో బెలాన్ని నిలవ చేయడానికి ప్రతిపాదించబడిన పథకాన్ని ఆమోదించింది. బొంబాయిలో బెలపు బట్టీలను గురించిన అంతిమ నివేదికనూకూడా ఆమోదించబడింది.

కాంగ్రెసు ప్రజాపార్టీల పోటీ ఉండరాదు

నెల్లూరు, నవంబరు 18: ఆంధ్ర ప్రజాపార్టీ అధ్యక్షులు శ్రీ అమృతరావుగారిలా సూచిస్తున్నారు "కాంగ్రెసు ప్రజాపార్టీ ప్రతినిధులలో ఒక సెలెక్ట్ కమిటీని ఏర్పాటుచేసుకొని రాబోయే ఎన్నికలలో పోటీచేసే నిమిత్తం అర్హులైనవారిని ఎంచుకొనడానికి ఏర్పాటుచేయడం మంచిదని ప్రజాపార్టీ నాయకుడు శ్రీ విశ్వనాథం గారు చేసిన సూచన బెజవాడ గోపాల రెడ్డిగారికి నచ్చలేదు. కాబట్టి విశ్వనాథంగారి సూచన గుంటూరు కార్యవర్గ సమావేశంలో వచ్చినప్పటికీ, అంగీకరింపబడే సూచన లేదు. ఈసూచనకు కాంగ్రెసు అంగీకరించని పక్షంలో ప్రజాపార్టీ సభ్యులు కాంగ్రెసులో చేరిపోవడంఅసంభవం. కాంగ్రెసు ప్రజాపార్టీల మధ్య రాజీకుదిరి కమ్యూనిస్టులను ఓడించడానికి యీక్రింద సూచన చేస్తున్నాను. ఒక నిర్యోజక వర్గంలో ప్రజాపార్టీ అభ్యర్థి నామినేషన్ చేసినచో కాంగ్రెసువారు పోటీ అభ్యర్థిని నిలబెట్టకుండా ఉంటేట్లు కాంగ్రెసు అభ్యర్థిని నిలబెట్టకుండా ఉంటేట్లు ఒప్పందానికి రావాలి.

మంత్రివర్గ నిర్మాణంలో కాంగ్రెసు అభ్యర్థులను పెట్టకొంటే పెట్టుకోవచ్చు ప్రజాపార్టీ సభ్యులకు కాంగ్రెసు మంత్రివర్గంలో స్థానంలేక పోయినా తప్పలేదు" (స్వ. వి.)

వ్యవసాయాభివృద్ధి విధానాలలో 250 మందికి శిక్షణ

ఆంధ్రప్రభుత్వానికి కేంద్రప్రభుత్వ సహాయం

కర్నూలు, నవంబరు 19: వ్యవసాయాభివృద్ధి విధానాలలో ఏటేట 250 మంది గ్రామాలలో పనిచేసే కార్యకర్తలకు శిక్షణ ఇవ్వడానికి అవసరమైన సిబ్బందిని త్వరలో ఆంధ్రప్రభుత్వం నెలకొల్పనున్నది. ఈ విషయంలో ఆంధ్రప్రభుత్వానికి కేంద్రప్రభుత్వం సహాయపడుతున్నది.

మొదటి పంచవర్షప్రణాళిక అమలు జరిగే వ్యవధి పూర్తిఅయేటప్పటికి ఆంధ్రలో నెలకొల్పబడనున్న 60 జాతీయ విస్తరణ కార్యక్రమాలకూ ఇటువంటి కార్యకర్తలు మొత్తం 600 మంది అవసరమవుతారని అంచనా. ఇప్పటికే ఆంధ్రలో 27 బృందాలు పనిచేస్తున్నవి.

ప్రస్తుతం గ్రామసేవకుల శిక్షణ అనే పేరున ఇట్టి కార్యకర్తలు ఆంధ్రలో శిక్షణ పొందుతున్నారు. ఈ శిక్షణ చాలదని భారతప్రభుత్వం భావిస్తున్నది. ఈ శిక్షణకు బదులు యీ కార్యకర్తలు ప్రాతిపదిక వ్యవసాయ శిక్షణాకేంద్రంలో ఒకయేడాది శిక్షణ పొందాలనీ, ఆ తరువాతి వికాసకార్యక్రమ శిక్షణాకేంద్రంలో ఆరునెలలు శిక్షణపొందడం అవసరమనీ భారత ప్రభుత్వం అభిప్రాయపడుతున్నది.

కనుక ఇట్టి శిక్షణకు అవసరమైన సౌకర్యాలను ఏర్పాటుచేసే విషయంలో ఆంధ్రప్రభుత్వానికి సహాయపడడానికిగాను వ్యవసాయ భివృద్ధిశాఖ డిప్యూటీ కమీషనరు శ్రీ జి. ఎన్. సింగ్‌ను భారతప్రభుత్వం ఆంధ్రకు పంపించింది.

ఆంధ్రలో రెండు ప్రాతిపదిక వ్యవసాయ శిక్షణాకేంద్రాలనూ, హామర్‌కోటలోని వికాస కార్యక్రమశిక్షణాకేంద్రానికి అనుబంధంగా ఒక వ్యవసాయ శిక్షణావిభాగాన్నీ నెలకొల్పే ప్రతిపాదనలతో శ్రీ సింగ్ ఇక్కడికి వచ్చారు.

వ్యవసాయ సౌకర్యాలను రెండూ కలిసి మొత్తం సుమారు 200 మందికి శిక్షణ ఇస్తవి. హామర్‌కోట వికాస కార్యక్రమ కేంద్రానికి అనుబంధంగా నెలకొల్పబడనున్న విభాగంలో మరో యాభయిమందికి శిక్షణ లభిస్తుంది. ఈ కేంద్రాలలో (పాఠశాలల్లో) శిక్షణ పొందిన కృతార్థులయ్యే అభ్యర్థులు శిక్షణాకేంద్రంలో మొదట ఆరు నెలలు పనిచేస్తారు. ఆ తరువాత వారిని గ్రామీణ కార్యకర్తలుగా నియమిస్తారు.

ఈ రెండు వ్యవసాయ శిక్షణాకేంద్రాలనూ నెలకొల్పవలసిన స్థలాలను ఇంకా నిర్ణయించవలసివున్నది. నందిగామ, గోపన్నపాలెం ఇందుకు సరిపోతవని రాష్ట్రప్రభుత్వం భావించింది. అయినా కేంద్రప్రభుత్వం నిర్ణయించే ప్రాంతంలో ఇందుకు అవసరమైన భవనాలను వచ్చే మార్చి నెలనాటిక

యూరప్ సమావేశాన్ని వాయిదా వేయ్యటానికి రష్యా సంసిద్ధత

పారిస్ ఒప్పందాల ఆమోదాన్ని పశ్చిమ రాజ్యాలు నిలిపివేయాలని షరతు

మాస్కో, నవంబరు 20: పాశ్చాత్య దేశాలు కనక పారిస్ ఒప్పందాలను ఆమోదించటాన్ని వాయిదా వేయడానికి ఒప్పుకొంటే, తాము సూచించిన అఖిలయూరప్ సమావేశాన్ని నవంబరు 29 నుంచి మరో తేదీకి వాయిదా వేయటానికి రష్యా ఇవాళ సంసిద్ధత వెల్లడించింది.

రష్యా విదేశాంగమంత్రి మాలటోవ్ పత్రికలవారితో గోష్ఠి జరుపుతూ, ప్రాచ్య విశేషాలు అడిగినదానికి సమాధానంగా తాము పంపుకు సిద్ధంగా వున్నట్లు తెలియచేశారు. పాశ్చాత్య దేశాలు పశ్చిమ జర్మనీని పునరాయుధం చేసే విధానాన్ని కొనసాగిస్తే పశ్చిమ జర్మనీ పునరాయుధీకరణం గురించి పాశ్చాత్య దేశాలూ రష్యా సంప్రతించటంలో అర్థం వుంటుందని ఆయన అన్నారు.

యూరప్ సమావేశం గురించి రష్యా సూచించిన వారం దాటింది. ఇప్పటికే కమ్యూనిస్టు దేశాలు మాత్రమే హాజరు కావటానికి ఒప్పందల తెలిపాయి. పాశ్చాత్య దేశాలు జవాబులు పంపలేదు కాని, వాటి రాయబారులు రష్యాతో సంప్రతింపులతో ముందు పారిస్ ఒప్పందాలను ఆమోదించటం జరిగిపోవాలని ప్రకటనలు చేసివున్నారు.

మాలటోవ్ ఇవ్వాళ మళ్లీ పశ్చిమ జర్మనీ పునరాయుధ ధారణ యూరప్‌లో ఒక కొత్త పరిస్థితిని కలిగిస్తుందనీ, ఒక కొత్త యుద్ధభయాన్ని రెట్టింపుచేస్తుందనీ హెచ్చరించారు. ఈ పరిస్థితిలో శాంతి కోరే యూరప్ రాజ్యాలన్నీ వాటి భద్రతకు హామీయిచ్చే కొత్త చర్యల గురించి ఆలోచించాలన్నారు. అమెరికా, బ్రిటను, ఫ్రాన్సు తాము సూచించిన సమావేశం జరగకుండా చేసేందుకు, యితర యూరప్ రాజ్యాలపై 'తీవ్ర దౌత్యపరి' తీసుకువస్తున్నవని అంటూ, అన్ని రాజ్యాలూ సమావేశమై యూరప్ సమస్యా రక్షణకు ఎవరికి తోచిన మార్గాలు వారు వెల్లడించుకోవటానికి పుష్కలంగా ఈ సమావేశంవల్ల శాంతిని కోరే ఏ రాజ్యానికి ప్రమాదం ఉండదనీ, శాంతికి దోహదం చేయటానికీ, అంతర్జాతీయ వైషమ్యాన్ని తగ్గించటానికీ అది ఉపకరిస్తుందనీ కూడా ఆయన అన్నారు. ఇది జరక్కపోవటం మాత్రం యూరప్‌లో శాంతికి హాని కలిగించకుండా వుండదన్నారు.

రష్యా సూచించిన అఖిల యూరప్ సమావేశానికి పరిశీలకుని పంపించటానికి చైనా నేడు సమ్మతించింది.

ఒప్పందాలను వెంటనే ఆమోదించటం అవసరం

వాషింగ్టన్, నవంబరు 20: పారిస్ ఒప్పందాలను వెంటనే ఆమోదించటం పాశ్చాత్య ప్రపంచంలో బలమత్యానికి తోడ్పడుతుందని ఫ్రాన్సు, అమెరికాలు గుర్తించిన వంటూ, ఫ్రెంచి ప్రధానీ, అమెరికా విదేశాంగమంత్రీ మూడురోజులు గా జరుపుతున్న సంప్రతింపుల అవంతరం నేడు జారీఅయిన ఒక ప్రకటనలో తెలుపబడింది.

విదేశాంగశాఖవారు చేసిన ఈ ప్రకటనలో, ఇండోచైనాలో తాముఅవలంబించే విధానం సందర్భంలో ఈఉభయ దేశాలూ సంప్రతించి సమన్వయించుకోవటానికి ఒక స్థిరమయిన ఏర్పాటు చేసుకొంటున్నట్లు కూడా వుంది. ఉత్తరాఫ్రికాలో బయటివారి ప్రభావం వల్ల ఫ్రాన్సు భద్రతకు ప్రమాదం అవహించిందని ఉత్తర అట్లాంటిక్ ఒడంబడిక సమావేశం జరగకుండా చేసేందుకు, యితర యూరప్ రాజ్యాలపై 'తీవ్ర దౌత్యపరి' తీసుకువస్తున్నవని అంటూ, అన్ని రాజ్యాలూ సమావేశమై యూరప్ సమస్యా రక్షణకు ఎవరికి తోచిన మార్గాలు వారు వెల్లడించుకోవటానికి పుష్కలంగా ఈ సమావేశంవల్ల శాంతిని కోరే ఏ రాజ్యానికి ప్రమాదం ఉండదనీ, శాంతికి దోహదం చేయటానికీ, అంతర్జాతీయ వైషమ్యాన్ని తగ్గించటానికీ అది ఉపకరిస్తుందనీ కూడా ఆయన అన్నారు. ఇది జరక్కపోవటం మాత్రం యూరప్‌లో శాంతికి హాని కలిగించకుండా వుండదన్నారు.

రష్యా సూచించిన అఖిల యూరప్ సమావేశానికి పరిశీలకుని పంపించటానికి చైనా నేడు సమ్మతించింది.

రసాయన పరిశ్రమాభివృద్ధి

శ్రీమతి రాజకుమారి అమృతకౌరు సూచనలు

బొంబాయి, నవంబరు 20: రసాయనం పరిశ్రమ యూరప్ రసాయినిక ద్రవ్యాలను, మందులను తయారుచేయాలని ఆరోగ్యశాఖ మంత్రిణి శ్రీమతి రాజకుమారి అమృతకౌరు ఈవేళ యిక్కడ రసాయనిక పారిశ్రామికులను ఉద్బోధించింది.

భారత రసాయనిక ఉత్పత్తిదార్ల సంఘ సభను ప్రారంభిస్తూ ఆమె ఇలా అన్నది: ఇప్పటికి పరిశ్రమ విదేశాల నుండి వచ్చిన మందులను బిళ్లలు, మాత్రలు, చూర్ణాలు, ద్రావకాలుగా మారుస్తున్నది. ఇలాగాక మూలరసాయనిక ద్రవ్యాలను, మందులను ఈ పరిశ్రమ ఉత్పత్తిచేయాలి. ఇందుకు పెట్టుబడి ద్రవ్యం విస్తారంగా కావాలి. విదేశాలనుండి యంత్రాలను గూడా దిగుమతి చేసుకోవలసి వుంది.

ఈ పరిశ్రమాభివృద్ధికి ఈ సంఘం చేయవలసినది యెంతైనా వున్నది. భారతదేశంలో పశుసంపద విస్తారంగా వున్నది. ప్రామాణికంగా అంగీకరించబడిన వైద్యశాస్త్ర గ్రంథాలలో నిమందులలో, జంతు గ్రంథులనుండి తయారు చేసే మందులలో 100 కి 75 వంతులు గూడా భారతదేశంలో వున్నవి. ఇట్టి సందర్భంలో జంతు గ్రంథులలో నుండి తయారుచేసే ఇన్‌స్యులిన్‌ను మన్నుగువాటిని, మూలికలనుండి తయారు చేసే ఆకలీయిడ్లు మన్నుగువానిని మనం యెందుకు తయారు చేయగూడదో బోధపడడంలేదు.

మూలరసాయన పరిశ్రమాభివృద్ధి కార్యాచరణను యిటీవల ఢిల్లీలో జరిపిన చర్చల ఫలితంగా హాలో తాకు మన్నుగురసాయనిక ద్రవ్యాల ఉత్పత్తి విషయమై సలహాయిచ్చే ఒక ప్రణాళికనేవ భారత ప్రభుత్వానికి లభ్యమవుతుందని ఆశిస్తున్నాము. ఇట్టి పరిణామములు నిన్నటివి ప్రయివేటు పారిశ్రామికులు పూర్తిగా ఉపయోగించుకోవాలి. రసాయనిక ద్రవ్యాలలో భారతదేశం స్వయంసమృద్ధ మవడానికి గాను ప్రభుత్వానికి తోడ్పడాలి."

మందుల పరిశ్రమాభివృద్ధికి పరిశోధనలు అవశ్యవరము. దేశీయ పరిశ్రమ ఈ పరిశోధన విషయమై తగినంత శ్రద్ధ వహించక పోవడం శోచనీయము. పరిశోధనలవల్లనే విదేశాలవారు ప్రశస్తమైన మందులు తయారుచేయ గలుగుతున్నారు."

ఆసియా-ఆఫ్రికా సమావేశం

ఈజిప్టు వైఖరి

కైరో, నవంబర్ 20: జకర్తాలో జరిగే ఆఫ్రికా ఆసియా సమావేశానికి కొలంబో రాజ్యాలు ఇజ్రేలు ను ఆహ్వానించదలచి నట్లయితే, అందులో పాల్గొనేందుకు ఈజిప్టు నిరాకరించగలదని తెలుస్తున్నది. ఈ విషయాన్ని ఈజిప్టు విదేశాంగమంత్రి నిన్న ఇండోనీషియా రాయబారికి సూచించినట్లు తెలుస్తున్నది.

అరబ్ లీగ్ ఈ నెలాఖరులో ఇక్కడ సమావేశమై జకర్తా సమావేశ కార్యక్రమాన్నీ, ఆహ్వానితులనూ గురించి చర్చిస్తుంది. ఈజిప్టు ముత్తమిందా ఇటువంటి సమావేశం జరగాలన్న ప్రతిపాదకు ఆమోదం వెల్లడించినా, చర్చనీయాంశాలూ, ఆహ్వానితులు జాబితా తెలిసేవరకూ ఆహ్వానాన్ని ఈజిప్టు అధికారికంగా అంగీకరించదు.

ఆసియా-ఆఫ్రికా రాజ్యాల సమావేశం తనంతట తాను కానీ, ఇతరులతో కలిసి కానీ, ఎటువంటి ముఠానూ కట్టరాదని ఈజిప్టు సూచించింది. పాలస్తీనా, ఉత్తరాఫ్రికా, జాతి వివక్షత, ఆయుధాలతగ్గింపు, అణుశక్తి కంట్రోలు సమస్యలపై చర్చించటానికి సుముఖంగా ఉన్నది.

(రాయిటర్)

బీమవరంలో రిక్షా వాళ్లసమ్మె

భీమవరం, నవంబరు 19: స్థానిక పురపాలక సంఘంవారు తమ రిక్షాలను నిలబెట్టుకోనడానికి తగిన విశ్రాంతి స్థలాలను (స్టాండులను) చూపించనందుకు అధికేషణగా ఈ పట్టణంలోని రిక్షాలలాగే వారందరూ నిన్న సమ్మె చేశారు. రిక్షాలను రోడ్లమీద రొక్కడపడితే అక్కడ నిలిపివుంచు చున్నందున పోలీసువారు రిక్షాలలాగే వారిపై కేసులు పెడుతున్నారు. ఇప్పుడు రిక్షాలు లాగేవారు చేస్తున్న ఆందోళన పట్ల సానుభూతిగా రిక్షాల యజమానులు తమ బండ్లను ఈవేళ బాడుగకు యివ్వలేదు.

సూయజ్ ఒప్పందానికి ఈజిప్టు ఆమోదం

టర్కీతో సహకార ప్రయత్నం

కైరో, నవంబర్ 20: సూయజ్ ప్రాంతంనుంచి 70 వేల బ్రిటిష్ సేనల్ని ఉపసంహరించే విషయమై బ్రిటన్, ఈజిప్టులు చేసుకున్న ఒప్పందాన్ని ఈజిప్టు మంత్రివర్గం నేడు ఆమోదించింది. ప్రభుత్వాధిపతి హోదాలో ప్రధాని నజీబ్ దానిపై సంతకం చేశారు.

ఇటీవలవరకూ ప్రభుత్వాధ్యక్షుడుగా ఉన్న మహమ్మద్ నజీబ్ ఈ ఒప్పందంలో కొన్ని అంశాలను ప్రతిఘటించారు. గత ఆదివారం ఆయన పదభ్రష్టుడయేవరకూ ఆయనపంతకం అవసరమవుతూందా, కాదా అన్న అనుమానాలుఉన్నవి.

టర్కీతో సహకారం

టర్కీ ప్రధానిని తమదేశంనుంచి వెళ్లవలసిందిగా ఈజిప్టు ప్రభుత్వం ఆహ్వానించినట్లు తెలుస్తున్నది. అంటే, సైనిక మైత్రిమరో, తదితరవిధాల ఉభయ దేశాలమధ్యనూ సహకారాన్ని పెంపొందించి కృషిజరుగుతుందని భావించబడుతున్నది.

(టర్కీమీద దురాక్రమణ జరిగితే, సూయజ్‌కు బ్రిటిష్ సేనలు తిరిగిరావటానికి సూయజ్ ఒప్పందం అవకాశం ఇస్తున్నది).

అయితే, టర్కీతో సహకారానికి ఈజిప్టు ఈ కిందిషరతులు పెట్టగలదని తెలుస్తున్నది.

(1) టర్కీ ఇజ్రేలుకు రహస్యంగా సరుకులు చేరవేయటాన్ని నిలిపివేసి, అరబ్ రాజ్యాలతో వర్తకాన్ని ఎక్కువచేయాలి.

(2) అంతర్జాతీయ సంస్థల్లో అరబ్ వ్యవహారాలకు వ్యతిరేకంగా వోటు చేయటం మానివేయాలి.

(3) టర్కీకూడా మధ్యప్రాచ్య ప్రాంతంలోనే ఉన్నప్పటికీ, ఆర్థికంగా, రాజకీయంగా, నైతికంగా ఆ ప్రాంతదేశాలకన్నా భిన్నమైనదాని నని జ్ఞాపకముంచుకోవాలి.

(రాయిటర్)

బ్రిటిష్ గయానా ప్రజల ఐకమత్యం

భారతీయులకూ ఆఫ్రికన్లకూ విభేదాలులేవని బరన్ హాం

జార్జిటౌను, నవంబరు 20: బ్రిటిష్ గయానాలో ఇప్పుడు భారతీయులకూ ఆఫ్రికన్లకూ మధ్య అనుమానాలూ, అవిశ్వాసం పెరిగిపోతున్నవని బ్రిటిషు రాజ్యాంగ కమీషన్‌వారు వెల్లడించిన అభిప్రాయం ఎంతమాత్రం నిజంకాదని పీపుల్స్ ప్రోగ్రెసివ్ పార్టీ అధ్యక్షుడు ఎల్.ఎఫ్.ఎస్. బరన్‌హామ్ అన్నారు. ఈ అభిప్రాయం వెల్లడించటంలో ఆ కమీషన్ వుద్దేశమూ, ఆపక్షే నిజాంశాలను వెల్లడించటంగానీ, ఆచరణయోగ్యమైనవి సూచించటంగానీ కాదనీ, వివిధ జాతులకూ, మతాలకూ చెందిన ప్రజలలో అసహిష్ణుత అనైక్యతలను వ్యాపింప చేయటమైన ప్రసిద్ధిచెందిన పద్ధతి ద్వారా బ్రిటిషు సామ్రాజ్యాన్ని 'నిక్షేపం'గా నిలుపటమేనని ఆయన అన్నారు. తమపార్టీ భారతీయులనూ, ఆఫ్రికన్లనూ రాజకీయంగా ఏకం చేసిందనీ, ఆ పక్షమత్యం అట్లాగేవున్నదనీ, దానిని భగ్నంచేయటానికి జరిగిన ప్రయత్నాలేమీ ఫలించలేదనీ కూడా ఆయన అన్నారు.

కొచ్చర్లకోట వ్యవసాయ కూలీల దుస్థితి

గుండ్లకమ్మకమిటీసభ్యులవిజ్ఞప్తి

కొచ్చర్లకోట, నవంబరు 18: నెల్లూరుజిల్లా దరిశిలాలూకా కొచ్చర్లకోట మొదలయిన గ్రామాలలోని వ్యవసాయ కూలీల ఇబ్బందులను వివరిస్తూ ప్రభుత్వం తక్షణం జరిపించవలసిన పనులను సూచిస్తూ గుండ్లకమ్మ కమిటీ తరపున శ్రీయుతులు జి. సి. అంకిరెడ్డి, ఎన్. వీరారెడ్డిగారలు ఒక ప్రకటన చేస్తున్నారు. ఈ ప్రాంతంలోని పాటక జనానికి పనులు చూపించడానికిగాను రోడ్లపనులు, చెరువు మరమ్మత్తు కార్యక్రమాలు మొదలయినవాటిని జరిపించాలని సూచిస్తున్నారు.

రేగడచెలిక రైతుల సమస్యలు

జిల్లా అటవీ శాఖాధికారి వద్దకు రాయబారం

నెల్లూరు, నవంబరు 18: నెల్లూరు జిల్లా, కోవూరుతాలూకా రేగడచెలిక రైతులు ఈ నెల 16 వ తేదీన పి. జి. కె. రెడ్డిగారి నాయకత్వాన జిల్లా అడవీ సంపద శాఖాధికారివద్దకు రాయబారం వెళ్లి అడవులలో తమ పశువులను మేపుకొనే విషయంలో ఎదుర్కొంటున్న కష్టాలను ఆయనకు వివరించారు. ఆయా విషయాలు లన్నింటినీ పరిశీలించి తగు చర్య తీసుకొంటానని ఆ అధికారి రాయబార వర్గానికి చెప్పినట్లు తెలుస్తున్నది.

దక్షిణవీయట్నాంకు పోయేవారికి సౌకర్యాలు

యుద్ధ విరమణ సంఘప్రకటన

సైగాన్, నవంబర్ 20: వియట్నామ్ ప్రాంతంనుంచి వీయట్నాంకు వెళ్లదలచిన వారు వెళ్లేందుకు వీలును తాము వీయట్నామ్‌లతో సంప్రదించి కలిగించినట్లుగా అంతర్జాతీయ యుద్ధ విరమణ తనిఖీ సంఘం నేడొక ప్రకటనలో తెలియజేసింది. వెళ్లదలచుకున్న కొందరికి సౌకర్యాలు ఇప్పుడు ఇవ్వబడుతున్నవనికూడా తనిఖీ సంఘం తెలియజేసింది.

నేడు వాషింగ్టన్‌లో ప్రెంచి ప్రధాని మెండేస్ ఫ్రాన్సు, అమెరికా విదేశాంగమంత్రి డలెస్ ఇండోచైనా పరిస్థితినిగురించి చర్చించారు. రాయిటర్

చైనా-ఫార్మోజా సంఘర్షణలు

పరస్పర విమానదాడులు

లండన్, నవంబర్ 20: కమ్యూనిస్టు చైనా బాంబర్ ఫైటర్ విమానాలు కలిసి నేడు కొమింటాంగ్ ఆధీనంలో ఉన్న పిస్కాల్ ద్వీపంమీద దాడిచేసినట్లు న్యూచైనా వార్తాసంస్థ ప్రకటించింది. దాడిచేయదలచుకున్న స్థావరాలన్నిటిమీదనూ తమ విమానాలు దెబ్బతీసినవని ఆ వార్తాసంస్థ తెలియజేసింది.

ఈ దాడిఅయిన తరవాత కొమింటాంగ్ విమానాలు కొన్ని చైనాభూభాగంపై ఎదురుదెబ్బతీయాలనివచ్చినవనీ, అయితే కమ్యూనిస్టు విమానాలు ఎదుర్కొనేందుకు రావటం చూసిన వెంటనే, దక్షిణదిశగా పారిపోయినవనీ న్యూచైనా వార్తాసంస్థ వెల్లడించింది.

టైపెలో కొమింటాంగ్ విమానదళం నేడొక ప్రకటనచేస్తూ, ఈవేళ తెల్లవారుజామున తమ విమానాలు తూమెన్ ద్వీపంమీద దాడిచేసి, అక్కడి ఫిరంగి స్థావరాలమీద దెబ్బతీసినవని తెలియజేసింది. తూమెన్ ద్వీపం కొమింటాంగ్ ఆధీనంలోఉన్న తాచెన్ ద్వీపానికి ఉత్తరంగా 10 మైళ్ళ దూరంలో ఉన్నది. విమాన విధ్వంసక ఫిరంగులు కొల్పులుతప్పితే, శత్రువిమానాలేవీ తమను ఎదుర్కోలేదనీ, తమ విమానాలన్నీ సురక్షితంగా తిరిగివచ్చినవనీ కొమింటాంగ్ ప్రకటన తెలుపుతున్నది. (రాయిటర్)

చైనాప్రజల సంకల్పం

పారిస్, నవంబర్ 20: "చైనా ప్రజలు ఫార్మోజాను విడిపించటానికి కంకణంకట్టుకున్నారు. ప్రపంచంలో ఎవరూ దీనిని ఆపలేరు" అని చైనా కమ్యూనిస్టుపత్రిక 'జెన్‌మిన్ జియుపావ్' (పీపుల్స్‌డెయిలీ) నేడు ఉద్ఘాటించింది.

కొమింటాంగ్ ద్వీపాలను చైనా కమ్యూనిస్టులు ఆక్రమించ ప్రయత్నిస్తే అమెరికా దానిని సాగనివ్వరాదనీ, వాటిరక్షణకు అమెరికా గట్టిగా పూనుకున్నదని తెలిస్తే, వాళ్లు దాడిచేయకపోవచ్చునని, సెనేట్‌లో రిపబ్లికన్ నాయకుడు నోలెండ్ నేడు వాషింగ్టన్‌లో హెచ్చరించారు.

(యు. పి. ఐ.—ఎ. ఎఫ్. పి.)

కర్నూలులో స్త్రీ హత్య

కర్నూలు, నవంబరు 19: ఈ పట్టణంలోని ప్రభుత్వోద్యోగుల నివాసాలలో 'ఏ' కాంపు ఇండ్లలో పనిచేసే ఎరుకల వరమ్మ అనే ఆమె బుధవారపు పేటలోని తన ఇంట్లో నిద్రించుచుండగా నిన్న రాత్రి ఎవరో ఆమెను దంపివేశారు. ఆమె ఇంట్లో పగలూ మొదలైన వన్నీ పోయాయి. కనుక దోరీ నిమిత్తమే ఈహత్య జరిగినట్లను కొంటున్నారు. పోలీసువారు కేసు రిజిస్టరుచేసి పరీక్షకు ఆమె శవాన్ని ఆసుపత్రికి పంపించారు.

ఆంధ్ర పరీక్షల కవిరాపన్‌పై హైకోర్టులో రిట్

మద్రాసు, నవంబరు 21: కళాశాల తరగతులు చదవడానికి అర్హతలుగాడని ఆంధ్రప్రభుత్వ పరీక్షలు కమిషనరు జారీచేసిన ఉత్తర్వును రద్దుచేయవలెనని శ్రీ వంకటేశ్వర విశ్వకళా పరిషత్ విద్యార్థి కె. వి. కృష్ణమూర్తి దాఖలు చేసుకున్న దరఖాస్తును మద్రాసు హైకోర్టు వ్యాయమూర్తి పి. రాజగోపాలన్ గారు నిన్నను దాఖలు చేసుకున్నారు.

కళాశాల తరగతులు చదవడానికి తాను అర్హుడైనట్లు 1954 మేలో ప్రకటించబడి ఎస్. ఎస్. ఎల్. సి. పట్టం గూడా పరీక్షల సంఘ కార్యదర్శి తనకు జారీచేశారనీ ఆ దరఖాస్తు పనిపరించి తనకు శ్రీ వెంకటేశ్వర విశ్వకళా పరిషత్తు జూనియర్ ఇంటర్మీడియట్ కాలేజులోకి ప్రవేశం లభించినదనీ, ఆపిమ్మట 21 వ తేన సర్టిఫికెట్ ఒక పారి దూచి తిరుగ ఇవ్వడానికి పంపవలసినదిగా కమిషనరు వారు వ్రాశారనీ, తీరా నవంబరు 4 తేదీన తాను కళాశాల తరగతులు చదవడానికి అర్హుడనుగానని వారు తనకు జాబు వ్రాశారనీ, ఆ ప్రకారం ప్రిన్సిపాల్ తన్ను కళాశాలనుంచి నంపివేశారనీ దరఖాస్తుదారుడు తెలుపుకున్నాడు.

ఒకసారి తనపరీక్ష ప్యాసయ్యానని ప్రకటించాక దాన్ని మార్చే అధికారం కమిషనరుకు లేదని దరఖాస్తు దారునివాదం. ప్రతివాదులకు న్యాయమూర్తి నోటీసు జారీచేయించారు. దరఖాస్తు రిపబ్లికరనుయ్యేవరకూ తుత్తర్వు అమలు నిలుపుదల చేశారు.

ప్రాంతీయ సైన్య దినోత్సవాలు

ఈ ద్వితీయ శ్రేణిని పటిష్ఠం చేయాలని శ్రీ త్యాగి ఉద్బోధ

బొంబై, నవంబరు 20: ప్రాంతీయ సైన్య దినోత్సవాలు నేడు దేశంలోని ప్రధాన నగరాలలో సంరంభంతో జరిగాయి.

ఢిల్లీ, బొంబై, కలకత్తా, మద్రాసు, నాగపూర్ మొదలైన నగరాల రాజవీధులలో ప్రాంతీయ సైనిక దళాలు ఊరేగింపులు జరిపాయి. సాయంకాలం ఆయా నగరాలలో ప్రాంతీయ సైనిక శాఖ ఆయుధ సంపత్తి, పరికరాలూ ప్రదర్శించబడ్డాయి.

ఇండియా రక్షణ వ్యవస్థ మంత్రి శ్రీ మహావీర్ త్యాగి ఆలిండియా రేడియో ఢిల్లీ కేంద్రంనుండి ప్రసంగిస్తూ దేశరక్షణ బాధ్యత ప్రభుత్వం, సైన్యం మాత్రమే వహించే రోజులు వెళ్లిపోయినవనీ, నేటి పరిస్థితులదృష్ట్యా ఈ బాధ్యత ప్రజలుకూడా వహించాలనీ అన్నారు. ఇండియా సర్వదా కోరేది శాంతి, స్నేహం అయితే, మనం ఆత్మరక్షణకు తగిన హస్తేమత కలిగి ఉండాలి. ఇందుకై భారీ యెత్తున సైన్యం ఉండడం మనకు సాధ్యమూకాదు, ఉచితమూకాదు. దానికల మన అభివృద్ధి కార్యక్రమాలకు కావలసిన డబ్బుకి ఇబ్బంది ఉంటుంది. అందువల్లనే ఈ ప్రాంతీయ సైన్యం అనేది ఏర్పాటయింది. ఇది మన దేశానికి ద్వితీయ రక్షణశ్రేణి. ఇందులో అందరికీ సైనికశిక్షణ ఇవ్వబడుతుంది. అయితే, వాళ్లు మామూలుగా తమ నిత్యజీవనవృత్తి వ్యవహారాలు చూసుకోవచ్చు. అవాంతరపరిస్థితులు వచ్చి పడబోవుమాత్రమే వారిని రక్షణశ్రేణికి పిలువడం జరుగుతుంది అని శ్రీ త్యాగి వివరించారు.

ప్రాంతీయసైన్యం పలేలనుండీ, పట్టణాలనుండీ అనేకులు ఉత్సాహంతో వచ్చి చేరుతున్నారనీ, మనం నిర్ణయించుకున్న ప్రమాణాలలో నూటికి 95 పాళ్లు సాధించామనీ, ఇదెంతో ముదావహమైన విషయమనీ, ఇదే ఉత్సాహంతో కృషిచేసి మన లక్ష్యం సాధించాలనీ ఆయన ఉద్బోధించారు.

ఈ ద్వితీయ రక్షణశ్రేణిని పటిష్ఠం చేయవలసినబాధ్యత ప్రతిపౌరునిపైనా ఉన్నదని ఆయన వక్కాణించారు.

ఢిల్లీలో ఉదయం 600 మంది (12 దళాలకు చెందినవారు) రాజవీధులలో ఊరేగారు. సాయంకాలం ప్రాంతీయ సైనికోద్యోగులకూ, సైనికులకూ, ఢిల్లీ పౌరులు ఎట్టికోటలో, విందు చేశారు. మహావీర్ త్యాగి, ప్రాంతీయ సైనిక శాఖడైరెక్టరు బ్రిగేడియర్ బి. ఎల్. కాల్ ప్రభృతులు హాజరయారు.

బొంబైలో సాయంకాలం ప్రాంతీయ సైనిక ఆయుధ, పరికరాల ప్రదర్శనకు మేయరు ప్రారంభోత్సవం జరిపారు కలకత్తాలో జరిగిన ఉత్సవాల సందర్భంలో ముఖ్యమంత్రి డా. బి. సి. ముఖర్జీ 12 వందల రూపాయలు ప్రాంతీయ సైన్యానికి విరాళం ఇచ్చారు. నాగపూర్, భూపాల్ ఎన్నాటికీ మొదలైన ప్రాంతాలలో కూడా ఊరేగింపులూ, విన్యాసాలూ, ప్రదర్శనలూ జరిగినట్లు వార్తలువచ్చాయి. (పి.టి.ఐ)

మద్రాసు ముఖ్యమంత్రి ఉద్బోధ

మద్రాసు, నవంబరు 21: ప్రాంతీయ సేనలో యువకులు బాగాచేరి అందువల్ల లభించే అవకాశాలను వినియోగించుకోవాలని మద్రాసు ముఖ్యమంత్రి కె. కామరాజనాడారు గారు నిన్న సాయంత్రం రాజేంద్ర సింగ్ క్రీడాస్థలంలో ప్రాంతీయసేన దినోత్సవాన్ని ప్రారంభిస్తూ చెప్పారు. నాడారుగారు మాట్లాడుతూ సైనికులు విదేశీయుల బంట్లు అనేరోజులు పోయినవనీ యువకులు విరివిగా ప్రాంతీయ సేనలో చేరి జాతీయ రక్షణ వ్యవహారాలకు తగినశిక్షణ పొందవలెనన్నారు. మేజర్ జనరల్ జె. సి. కటారీ గారు ముఖ్యమంత్రికి స్వాగతమిచ్చి ప్రాంతీయసేనలో యువకులు చేరాల్సిన ఆవశ్యకతను చెప్పారు.

అన్నత్రులలో ఇడ్లీ, సాంబారు

మద్రాసు, నవంబరు 20: మద్రాసు రాష్ట్రంలోని ప్రభుత్వఆసుపత్రులలో రొట్టె, వెన్న, పంచదార బదులు రోగులకు ఇడ్లీ సాంబారు ఇవ్వాలని నిన్న మద్రాసు ప్రభుత్వం వారు తీర్మానించారు. అవసరమని తలచిన రోగులకు రొట్టె ఇవ్వడానికి అభ్యంతరం ఉండదనిగూడా అందులో తెలిపారు.

తెలుగులో వక్తృత్వ పోటీ

మద్రాసు, నవంబరు 21: వై. ఎం. బి. ఎ. (జార్జిటౌను) అధ్వర్యాన నవంబరు 22 వ తేదీ సాయంత్రం 5 గంటలకు గోఖలేహాలులో వాణిశ్రీ వెంకటేశ్వరశాస్త్రిలు రోలింగ్ కప్పునకు, ఇతర బహుమతులకు తెలుగులో వక్తృత్వపోటీలు జరుగగలవు.

గమనిక

ఈనెల 21 వ తేదీన 'ఆంధ్రపత్రిక'లో మొదటి పేజీ మొదటి కాలంలో శిస్తు మాఫీ సౌకర్యం అనే శీర్షిక కింద వార్త రెండవ పేరాలో "శ్రీ మినహాయింపును పచ్చే ఫసలీ బాకా అనులు జరపకుండా ఉండే విషయం లోగడ పరిశీలించబడినట్లు తెలుస్తున్నది" అని ఉండవలెను.

పై ఏడాదినుంచి హిందీ నిర్బంధ బోధనా భాష

రాష్ట్రప్రభుత్వకొత్తఆదేశం

(స్వకీయ విలేఖరి)

తిరుపతి, నవంబరు 17: 1955-56 అకాడమిక్ సంవత్సరంనుంచీ ఒకటి నుంచి పాలుగవఫారంవరకూ హిందీని మూడవభాషగా నిర్బంధంగా నేర్పాలనీ, 5, 6 ఫారాలలోకూడా హిందీ బోధనాబిధానం తర్వాత కొనసాగించబడుతుందనీ ఆదేశిస్తూ రాష్ట్రప్రభుత్వ ఉత్తర్వులను ఆ మేరకు మార్చివేశారు. చేతి పనులు అందరికీ వారానికి రెండు పీరియడ్లలో బోధించబడుతుంది. 1954 జూలైలో ప్రభుత్వం జారీచేసిన ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు దీనితో రద్దు అయినట్లుకూడా ఈ కొత్త ఉత్తర్వులో వివరించబడింది.

ఆంధ్రరాష్ట్ర హిందీ ప్రచారసంఘంవారు చేసిన అనేక ప్రతిపాదనలను పరిశీలించి రాష్ట్ర సెకండరీ విద్యాబోర్డువారు హిందీని మూడవ భాషగా నిర్బంధవిద్యగా ప్రవేశపెట్టాలని సిఫార్సు చేశారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలను ఆమోదించి, పై విధంగా ఉత్తర్వులు చేసింది.

మద్రాసు ప్రభుత్వ శెలవులు

మద్రాసు, నవంబరు 21: మద్రాసు ప్రభుత్వంవారు 1955 సంవత్సరానికి సెలవుదినాలుగా ఈ తేదీలు, పండుగలు ప్రకటించారు. ఆంగ్ల సంవత్సరాది జనవరి 1 శనివారం; వైకుంఠ ఏకాదశి జనవరి 5 బుధవారం; భోగి జనవరి 13 గురువారం; పొంగలి జనవరి 14 శుక్రవారం; రిపబ్లిక్ దినోత్సవం జనవరి 26 బుధవారం; తెలుగు సంవత్సరాది మార్చి 25 శుక్రవారం; గుడ్ ఫ్రైడే ఏప్రిల్ 8; తమిళ సంవత్సరాది ఏప్రిల్ 14 గురువారం; రంజాన్ మే 24 మంగళవారం; అర్ధసంవత్సరం లెఖ్యలముగింపు జూన్ 30 గురువారం, నాన్ బ్యాంకు ట్రజరీలకు ఇతర ప్రభుత్వ కార్యాలయాలకు సెలవుగారు. ఆవని ఆకట్టం జూలై 5 మంగళవారం; బక్రీద్ జూలై 30 శనివారం; స్వాతంత్ర్య దినోత్సవం ఆగస్టు 15 సోమవారం; మొహరం ఆగస్టు 29 సోమవారం శ్రీ నారాయణ గురుదేవ్ జన్మదినోత్సవం సెప్టెంబరు 2 శుక్రవారం (తెలుగు సంవత్సరాది బదులు మలబారుజిల్లాలో మాత్రమే); శ్రీజయంతి సెప్టెంబరు 9 శుక్రవారం; వినాయకచవితి సెప్టెంబరు 19 సోమవారం; మహాలయ అమావాస్య అక్టోబరు 14 శనివారం; ఆయుధపూజ అక్టోబరు 24, 25, 26 సోమ, మంగళ, బుధవారాలు; మీలాడినాబి అక్టోబరు 26 శనివారం; దీపావళి నవంబరు 14 సోమవారం; అర్ధసంవత్సరం లెఖ్యలు పరూపచేసి డిసెంబరు 31 శనివారం (బ్యాంకు అకౌంట్లు పరూపచేసి ప్రభుత్వ కార్యాలయాలకు సెలవులేదు.

ప్రతి ఆదివారం; ప్రతి మూడో శనివారం (ఆ శ్వయుజ మాసంలో మూడో శనివారం తప్ప మామూలు సెలవలుగానే ప్రకటింపబడినవి.

అయిదు ప్రాంతీయ సంఘాలనియామకం

(1 వ పేజీ తరువాయి)

ఈ కమిటీలు ఆయాప్రాంతాలలో పరిస్థితులను స్వయంగా పరిశీలించి నియోజకవర్గాలన్నింటిలో స్వయంగా విచారణ జరిపి కాంగ్రెసు టికెట్టు కావాలని కోరే అభ్యర్థుల బలాబలాలను స్వయంగా తెలుసుకొని సిఫార్సులు చేస్తవి. కనుక ఏదో ప్రత్యేక అవసర సందర్భంలో వినా సాధారణంగా ఎట్టి సవరింపులూ లేకుండా యీ సిఫార్సులు ఆమోదింపబడుతవి. అట్టి ప్రత్యేక సందర్భాలు ఏర్పడవనే అనుకొంటున్నాను" అని ఆంధ్ర కాంగ్రెసు సహాయ కార్యదర్శి 'ఆంధ్ర పత్రిక' ప్రతినిధితో అన్నారు. ఈ కమిటీలు ఆయాజిల్లాలలో చేయనున్న పనిలో ఆయాజిల్లాల కాంగ్రెసు అధ్యక్షులు సహాయపడతారని ఆయన చెప్పారు. ఏదైనా ఒక సందర్భంలో ఒకవేళ వివాదమేమైనా వస్తే ముత్తం ఈ వ్యవహారమంతటినీ పార్లమెంటరీ బోర్డు పరిశీలనకు పంపించే బదులు అట్టి వివాదాలను ఇక్కడే పరిశీలించి పరిష్కరించేనిమిత్తం పార్లమెంటరీ బోర్డు సభ్యులలో ఒకర్ని ఆంధ్రకు పంపించవలసిందిగా పార్లమెంటరీ బోర్డును ఆంధ్ర కాంగ్రెసు కార్యవర్గం అభ్యర్థించింది.

ఆంధ్ర కాంగ

హైదరాబాదు ఉద్యోగులకు అధికసదుపాయాలు

చీఫ్‌ఇంజనీర్ వివరణ

విజయవాడ, నవంబరు 12: ఆంధ్రా హైదరాబాద్‌లో పనిచేస్తున్న మేస్త్రీలు మొదలయినవారిలో సుమారు నూటికి 80 మందికి, మా లీలలో కొందరికి రాష్ట్రీయఉద్యోగులుగా చేయాలని ప్రభుత్వానికి సిఫారసు చేసినట్లు ఆంధ్ర హైదరాబాద్ చీఫ్‌ఇంజనీరు శ్రీ కె. యం. ఫ్రెడరిక్ నేడు ఇక్కడ తెలియపరిచారు. ఆంధ్రా హైదరాబాద్ ఉద్యోగుల సంఘం ప్రధానకార్యదర్శి శ్రీ కె. సత్యనారాయణ, అర్గనైజింగ్ కార్యదర్శి శ్రీ వి. హనుమంతరావుగారలు ఆయన పని నిన్న కలుసుకొని లోగడ తమ సంఘం సమర్పించిన విజ్ఞప్తిపత్రంలోని విషయాలపై సుమారు ఒకగంట చర్చించారు. ఈ సందర్భంలో ఆయన ఉద్యోగులసర్వీసు రిజిస్టర్లను జిల్లా అధికారులు తయారుచేస్తున్నట్లు కూడా తెలియజరిచారు. ప్రభుత్వం రాష్ట్రీయోద్యోగులుగా చేయాలన్న సిఫారసును ఆమోదించినపుంటే సెలవులు, ప్రావిడెంటుఫండు, ఇతర సౌకర్యాలు అమలుజరుగుతాయని అన్నారు.

కైదార్లకు, క్లర్కులకు జీతాలట్టిల్లు అమలు జరుగుతున్నాయనీ, ఇంక్రిమెంట్లు ఇవ్వనివారికి ఇవ్వటం జరుగుతుంది. వీరికి ఇంక్రిమెంటు అలవెన్సు ఇస్తున్నట్లు, మేస్త్రీలకు పైకిలీ అలవెన్సు జీతంలోనే కలిపిఇస్తున్నట్లు కూడా చీఫ్‌ఇంజనీరు తెలిపారు.

వ్యక్తిగతవిషయంలో వాటికిసంబంధించిన స్థానిక ఇంజనీర్లతో మాట్లాడుమన్నారు. గత 7 వ తేదీన ఉద్యోగుల సంఘ కార్యనిర్వాహకవర్గం సుంకర్లు కార్మికులజీతాల కోతినుగురించి, ఏలూరు, నూజివీడు, సుంకర్లు సెక్షన్‌లలో తొలగించబడిన కార్మికులగురించి చేసిన తీర్మానాలను ప్రతినిధులు ఆయనకు సమర్పించారు.

అశోక్ మెహతాపై దౌర్జన్యం

కాజ ప్రజాసోషలిస్టు పార్టీవారి నిరసన

కాజ, నవంబరు 16: కృష్ణాజిల్లా కాజ గ్రామం ప్రజాసోషలిస్టుపార్టీ సభ్యులు, బలభద్రిచేవారు మొన్న ఇక్కడ శ్రీ వి. విశ్వనాథ్ గారి ఆధ్వర్యమున సమావేశమై కొల్లేరులో ప్రజాసోషలిస్టుపార్టీ నాయకులు అశోక్ మెహతా, పనంత్రిప్రకాశ్ ఉమర్ ఛిట్ ఆదామిగారలపై జరిగిన దౌర్జన్యాన్ని నిరసిస్తూ తీర్మానించారు.

పోలీసు కాన్‌స్టేబిలుకు జరిమానా

భీమవరం, నవంబరు 16: కోర్టు హాలులో కేకలువేసి కోర్టుపనికి అంతరాయం కల్గించాడనే నేరమునకుగాను, ఒక పోలీసు కానిస్టేబిలుకు, ప్రిన్సిపల్ సబ్‌మేజిస్ట్రేటుగారు ఒక రూపాయ జరిమానా విధించారు.

బినాకా టూత్‌పేస్టును ఎందుకు వాడవలయును?



బినాకా రోజ్, లేక క్లోరోఫర్‌తో కూడిన బినాకా గ్రీన్, వారంటీ.

BINACA

వాణ్యమైన సీబా-టూత్‌పేస్టు.

ప్రతి బినాకా ట్యూబులో ఒక అందమైన రంగుల ట్రాన్స్‌ఫరీ వుంటుంది. ఇది చైనా, పర్సీచరు, అద్దాలు, గోడలు అలంకరించడానికి ఆదర్శంగా వుంటుంది.

CBK-21114

అరకు, మాచ్‌ఖండు లోయల భూసారం

ఉన్నతాధికారుల పరిశీలన

కర్నూలు, నవంబరు 19: ఆంధ్ర దేశపు ఈశాన్యప్రాంతంలో ఉన్న అరకు, మాచ్‌ఖండ్ లోయల లో భూసారం తెలిసికోవటం గురించి ఆంధ్ర ప్రభుత్వపు వ్యవసాయ, అటవీ, నీటిపారుదల, విద్యుచ్ఛక్తి శాఖాధిపతులు సర్వేజరపాలని ప్రత్యేకం పరిశీలన జరుపుతారు. ఆ ప్రాంతంలోని భూసారసముద్ధరణంగురించి వారు ప్రభుత్వానికి నివేదిక సమర్పించవలసి ఉన్నది.

ఇదివరకే కొన్నేళ్లు ఈ ప్రాంతాలు అనేక పరదలకు గురి అయినాయి. ఈ రెండు లోయలలో భూసార సముద్ధరణ క్రమంగా జరిగితే ఈ ప్రాంతాలలోని కొండజాతుల వారికోరకు అనులు జరపాలను కుంటున్న వివిధ పథకాలకు మంచి అవకాశం చిక్కుతుంది. దాదాపు 50 కొండజాతివారి కుటుంబాలకు అరకులోయలో నివాసం కల్పించి, ఆధునిక వ్యవసాయ పద్ధతులు నేర్పే పథకం ఒకటి వీటిలో ఉన్నది.

కమ్యూనిస్టుపార్టీ నుంచి రాజీనామా

రేపల్లె, నవంబరు 16: కమ్యూనిస్టుపార్టీతో తెగతెంపులు చేసుకొని కాంగ్రెసుపార్టీలో చేరుతున్నానని శ్రీ కుమ్మడి సత్యనారాయణగారు ఒక ప్రకటన చేశారు. శ్రీ సత్యనారాయణగారు 1948 నుంచీ కమ్యూనిస్టుపార్టీలో సభ్యుడుగా వుంటున్నారట. కొంతకాలం నుంచీ కమ్యూనిస్టుపార్టీ అవలంబిస్తున్న విధానాలను ఆయన ఆ ప్రకటనలో విమర్శించారు ఇకముందు కాంగ్రెసులో చేరి వచ్చే ఎన్నికలలో కాంగ్రెసు విజయానికి తామూ తమ మిత్రులూ కృషి చేస్తామని ఆయన ఆ ప్రకటనలో తెలియచేస్తున్నారు.

ప్రజాసోషలిస్టుపార్టీకి రాజీనామా

రేపల్లె, నవంబరు 19: పామర్రి వరనయ్యగారు రేపల్లెపట్టణ ప్రజాసోషలిస్టుపార్టీ సభ్యత్వానికి రాజీనామా దాఖలు చేశారు. మద్యనిషేధం విషయంలో ప్రజాసోషలిస్టుపార్టీ వాయకుడు పి. వి. జి. రాజుగారుపార్టీవిధానానికి విరుద్ధంగా వోటుచేసినందుకు నిరసనగా ఆ పార్టీ సభ్యత్వానికి రాజీనామాయిస్తున్నానని ఇకముందు కాంగ్రెసులో చేరి కృషి చేస్తానని వరనయ్యగారు చెప్పారు. (స్వ. వి.)

శ్రీ వి. రామకృష్ణ యూరప్ ప్రయాణం

మదరాసు, నవంబరు 20: శ్రీ వి. రామకృష్ణ బిసియస్ (రిటైర్డు) కె. సి. పిలిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టరు యీ దినం ఉదయం విమానంలో ఇంగ్లాండు, బరోపాఖండాలకు పర్యటనకు వెళ్లారు. పనువెంటనే కోయంబత్తూరు ప్రముఖ పారిశ్రామికుడు శ్రీ పి. ఆర్. రామకృష్ణన్‌గారు కూడా వెళ్తున్నారు.

శ్రీరామకృష్ణగారు ఇంగ్లాండుకే కాకుండా, పశ్చిమ జర్మనీ, ఫ్రాన్సు, స్విడెన్, నార్వేదేశాలకువెళ్లి, భారతదేశంలో పంచదార పిండి పరిశ్రమల అభివృద్ధికి దలయ్యు యంత్రసాధనాలు ఎంతవరకు తీర్చుకోటానికి వీలగునో సంగతిని తెలుసుకోవాలని ఉద్దేశించియున్నారు.

సప్లిమెంటరీ విద్యార్థుల వద్ద రుసుము

విద్యార్థుల ఆందోళన

గుంటూరు, నవంబరు 18: స్కూల్ ఫైనలు పరీక్షకుపోయే సప్లిమెంటరీ విద్యార్థులు యీ సంవత్సరం మొదటినుంచీ నెలకు ఒకరూపాయి అదనంగా రుసుము చెల్లించాలన్న గుంటూరుజిల్లా బోర్డు ఉత్తరువుల నుపసంహరించుకోవలసిందిగా కోరుతూ డెమాక్రటిక్ విద్యార్థి సంఘం అధ్యక్షుడు శ్రీ ఎస్. వి. ఎల్. నరసింహారావు, ఆంధ్రరాష్ట్ర విద్యార్థిసమ్మేళనం అధ్యక్షుడు కె. కోటయ్యగారలు ప్రకటనలు చేశారు. ఈ జిల్లాబోర్డువారు ఇదివరకే ఎనిమిదినెలలకు బదులుగా పదినెలలకు విద్యార్థులవద్ద రుసుం వసూలు చేస్తున్నారట.

రేపల్లె విద్యార్థులసమ్మె

రేపల్లె, నవంబర్ 19: విద్యార్థులు పాఠశాలకు చెల్లించే రుసుము ఎక్కువ చేయబడినందుకు నిరసనగా స్థానిక బోర్డు హైస్కూలు విద్యార్థులు మొన్న ఒక రోజు సమ్మెచేశారు. నిన్న మామూలుగా బడికి హాజరయారు. జిల్లాబోర్డువారు ఈవిధంగా రుసుము పెంచినందువల్ల విద్యార్థులలోనూ, తల్లిదండ్రులలోనూ చాలా అసంతృప్తి బయలుదేరింది.

పెదకూరపాడు విద్యార్థులసమ్మె

పెదకూరపాడు, నవంబర్ 18: రెండవ సంవత్సరం స్కూల్ ఫైనల్ చదివే విద్యార్థులు చెల్లించవలసిన రుసుము నెలకు 1 రూపాయి ఎక్కువ చేయబడినందుకు నిరసనగా పత్తేపల్లి తాలూకా పెదకూరపాడు బోర్డు హైస్కూలు విద్యార్థులు నేడు సమ్మె చేశారు. ఆతరువాత ఊరేగింపూ ప్రదర్శనలూ జరిగినవి.

పా॥ గోదావరి స్కౌట్సు గైడ్సు నిర్మాణ కృషి

తాడేపల్లిగూడెం, నవంబర్ 16: పశ్చిమ గోదావరిజిల్లా భారత స్కౌట్సు అండ్ గైడ్సు అత్యవసర కార్యవర్గ సమావేశం యీనెల 14 వ ఏలూరులో జరిగింది. ఈసమావేశంలో తాడేపల్లిగూడెంతాలూకా వాకపల్లి గ్రామము నకు సుమారు 2 మైళ్ళలోపు కంకరరోడ్డు నిర్మించుటకున్నూ, పిప్పర గ్రామంలో యున్న పశువుల ఆసుపత్రికి భవనమునిర్మించుటకున్నూ, కమ్యూనిటీ ప్రాజెక్టు కార్యక్రమ కేంద్రము నొక దానిని ఏర్పాటు చేయుటకు, లోగడ జరిగిన కార్యక్రమాలను ఆమోదిస్తూ, జనవరినెలలో దానిని ప్రారంభించుటకుగాను ఈక్రింది వారితో ఒక కమిటీ ఏర్పాటుచేయబడింది.

శ్రీ తుమ్మలపల్లి సత్యనారాయణమూర్తి (వ. గో. జిల్లా స్కౌట్సు, గైడ్సు సంఘ అధ్యక్షులు) శ్రీ నందూరి రామకృష్ణారావ్ కమీషనరు, శ్రీ టి. యస్. యన్. శర్మ, కార్యదర్శి.

ఈకార్యక్రమంలో పాల్గొనుటకు జిల్లాలోని వివిధ అనుబంధ స్కౌట్సు సంస్థలనుంచి 100 మంది స్కౌట్సు అండ్ గైడ్సు తక్కువ కాకుండా వచ్చి 8 వారాలు పనిచేసి, ఈ 2 కార్యక్రమాలను నిర్వహించగలరని తెలుస్తున్నది.

శ్రీ గోటేటి జోగిరాజుగారి మృతికి సంతాపం

పటమట, (విజయవాడ) నవంబరు 15: వ్యవసాయశాస్త్ర పారంగతులు శ్రీ గోటేటి జోగిరాజుగారి మృతికి సంతాపసూచకంగా యిక్కడ సర్వోత్తమభవనంలోని ఆంధ్రదేశగ్రంథాలయ సంఘ కార్యాలయం, పుస్తకాల గ్రంథాలయ విశారదవిద్యాలయము, సర్వోదయ ప్రెస్సుయూనీ చేయబడినవి.

సంతాపసభలో శ్రీ బుద్ధివరపు సత్యనారాయణమూర్తిగారు, జోగిరాజుగారి జీవిత విశేషాలను తెలియజేసు ప్రసంగించారు. పాతూరినాగభూషణంగారు, జోగిరాజుగారితో తమకు గల పరిచయంగురించి తెలియజేశారు. వ్యవసాయంలో తమ అనుభవాలను గ్రంథస్థం చేసి రైతులకు కానుకగా వారెంతో సేవచేశారని ప్రస్తుతించారు. ఆంధ్ర గ్రంథాలయ ట్రస్టుకు భాగము కల్పించుటద్వారా వారెంతో సహాయంచేశారన్నారు. వారిజ్ఞాపకార్థం నవంబరు నెల గ్రంథాలయ సర్వస్వమును జోగిరాజుగారి స్మారకసంచికగ ప్రచురించు సంకల్పం పెట్టుకొన్నారు. వారు తమ కప్పగించిన గ్రంథాలలో తొమ్మిదింటినిమాత్రమే ప్రచురించగలిగామని, మిగతా గ్రంథాలను వారి బంధువులకైనా ప్రచురించుటకు ప్రయత్నిస్తామని శ్రీ నాగభూషణంగారు చెప్పారు.

జగ్గాపురం

జగ్గాపురం, నవంబర్ 16: వ్యవసాయశాస్త్ర ప్రవీణులు గోటేటి జోగిరాజు ఎంతలుగారి మృతికి సంతాపం తెలుపుతూ, వారి కుటుంబానికి తమ సానుభూతి తెలియజేస్తూ విజయనగరంతాలూకా జగ్గాపురంలోని శ్రీ రామవిజయంతి గ్రంథాలయం పాలక వర్గం ఒక తీర్మానం చేసింది.

సాయుధ దుండగుల అఘాయిత్యం

శంగారిపల్లి గ్రామస్తుని ఇంటిపై దాడి

కంభం, నవంబరు 20: ఇక్కడికి సమీపంలోవున్న శంగారిపల్లి గ్రామంలో పరుచూరిపంకటయ్యబ్రయ్యఅనేవారి యింటిమీదికి ఈనెల 17-వ తేదీరాత్రి అయిదుగురు వ్యక్తులు తుపాకీలు, కత్తులతో దాడిచేసి ఇద్దరు ఆడవాళ్లనూ, ఒక నౌకరునూ కొట్టారు. ఇదివరకే పగలకొట్టబడానికి వారు ప్రయత్నిస్తూండగా గ్రామస్తులందరూ ఆ యింటివద్ద సమకూడారు. అంతట ఆ దుండగులు అయిదుసార్లు తుపాకీలు కాల్చారు. ఎవరికీ గాయాలు తగులలేదు. దుండగులు వెళ్లిపోతూ పోతూ ఒక స్త్రీని కొంతదూరం లాక్కుపోయారు. కాని ఆమె వద్ద నగనాణ్యాలేమీ లేకపోవడంవల్ల కొంత దూరంలో వదలిపెట్టి వెళ్ళారు. ఈ సమాచారం తెలియరాగానే జిల్లా పోలీసు డిప్యూటీ సూపరింటెండెంటు ఆ గ్రామం వెళ్ళారు. దర్యాప్తు జరుగుతున్నది. ఈ సంఘటనవల్ల ఈ సమీప గ్రామాలలోని ప్రజలు భయకంపితులయిపోతున్నారు. (స్వ. వి.)

రాజమండ్రి పురపాలక సంఘ సమావేశం

రాజమండ్రి, నవంబరు 18: నిన్న సాయంత్రము 4 గం.కు చైర్మన్ డాక్టర్ ఎ. బి. నాగేశ్వరరావుగారి అధ్యక్షతన జరిగిన, రాజమండ్రి పురపాలక సంఘ అవసర సమావేశమునకు 22 మంది సభ్యులు హాజరయారు.

పేర్వేరు వార్డులలోని సందులు 10 కి మూడింగుళముల దళసరి సిమెంటు రస్తా వేయుటకుగాను సుమారు రు. 9900/- విలువగల పనులకు కంట్రాక్టరుల నియమిస్తూ తీర్మానించారు.

టవుళ్ ప్లానింగు స్కీములు సందర్భములో స్థానిక సబ్‌కలెక్టరు కార్యాలయములో మున్సిపల్ ఖర్చుమీద పని చేయుచున్న సీబ్బందిని, సబుకలెక్టరుగారు కోరినట్లు రాబోయే మూర్చి నెలాఖరువరకూ వుంచుటకు కౌన్సిలు అంగీకరించలేదు.

మున్సిపల్ రబ్బిషుకార్టు డ్రయివర్లుగా పనిచేసి పనిపోయిన ఎం. వెంకన్న-ఎం. సూర్యారావుగార్ల వారసులకు వారు దరఖాస్తు చేసుకొన్నట్లుగా ఒక్కొక్కరికి రు. 750/-లు పరిహారం మిచ్చుటకు తీర్మానించారు. ఈసమ్మె సరియైనవారసులకు చెరువట్లు చూడవలసినదిగా కమీషనరుగారిని కోరారు.

మున్సిపల్ పరిపాలనకు సంబంధించిన మరికొన్ని విషయాలను పరిష్కరించారు. కమీషనరు శ్రీవి. రవీంద్రనాథ్ ఆరోగ్యశాఖాధికారి డా॥ సీతంరాజు లక్ష్మణసాగర్, ఇంజనీరు శ్రీ పంపట్ల వెంకటేశ్వరరావు, ప్లానింగు ఆఫీసరు శ్రీ పిండిప్రోలు సుబ్బారావు గారలు కూడా సమావేశానికి హాజరయ్యారు. (స్వ. వి.)

హిందుస్థాన్ కో-ఆపరేటివ్ ఇన్సురెన్సు ప్రగతి

కలకత్తా ప్రధాన కార్యాలయ స్థానంగా గల హిందూస్థాన్ కో-ఆపరేటివ్ ఇన్సూరెన్స్ సొసైటీ లిమిటెడ్ వారి దశమ వాల్యుయేషన్ నివేదికను బట్టి యీ కంపెనీ 81-12-1953 తో అంతమైన యీ త్రివర్షకాలంలో మంచి ప్రగతిని సాధించినట్లు వ్యక్తమౌతుంది. ఈ వాల్యుయేషన్ కాలములో కంపెనీ కొత్తగా ఇచ్చిన పట్టాల సంఖ్య రు.8 శాతము పెరిగింది. పట్టాయొక్క సరాసరి ప్రమాణము 24 శాతము పెరిగింది. ఇదివరకటిలో యీ కంపెనీ వాల్యుయేషను వాల్గు సంవత్సరముల కొక సారి జరిగేదని యీ సారి మూడేండ్లకు మాత్రమే జరిగిందనీ యీ సందర్భములో గుర్తించుకొనవలసి వుంటుంది.

ఈ వాల్యుయేషన్ కాలంలో కంపెనీవారు మరణాలవల్ల గాని మెచూరిటీలవల్ల గాని రూ. 2,67,49,286 లు చెల్లించినారు. కంపెనీ పెట్టుబడులపై నికర రాబడి 1953 లో నూటికి 3.69 వడ్డీ గిట్టినట్లు తేలింది. 1953 లో వ్యయపు దామాషా 14.83 శాతము మాత్రమే. ప్రస్తుతపు విలువ ఎంతో హెచ్చుగా నున్నా యీ రోజులలో కూడా ఖర్చుల దామాషా యింత తక్కువగా ఉండటం చాలా ప్రశంసనీయము. వాల్యుయేషన్ కాలములోని మరొక విశేష మేమిటంటే "మార్జిన్" శాతము అనుకున్న దానిలో సగభాగము కూడా తేలకపోవుట.

ఈ మూడేళ్లలోని అదనపు మొత్తం రూ. 1,79,24,680 గా ఆక్చువరీలు తేల్చిరి. అందునుండి యూనిట్లీనిత పట్టాలపై జెయ్యికి సాలుకు రూ. 17½ ఎండోమెంటు పట్టాలపై జెయ్యికి సాలుకు రూ. 15/- రివర్షనరీ బోనస్ యిచ్చుటకు ఆక్చువరీలు సిఫారసుచేసినారు. పెట్టుబడులమీద డివిడెండు పెంచదలచిన వాటికి ఒక కోటి రూపాయలు కేటాయించిన వెనుక కూడా యింత అధికమైన బోనసును యివ్వగల్గడం కంపెనీవారు గర్వకారణంగా భావిస్తున్నారు. ప్రథమ శ్రేణికి చెందిన యితర కంపెనీలతో పోలిస్తే యీ కంపెనీ ప్రగతి చాలా ఆశాజనకంగా వున్నదని కంపెనీ ఆక్చువరీలు అభిప్రాయపడుతున్నారు.

మద్రాసులో చేతి పనుల ప్రదర్శన

అఖిల కాంగ్రెసు సందర్భంలో

న్యూఢిల్లీ, నవంబరు 19: జనవరిలో జరుగనున్న అఖిల కాంగ్రెసు సమావేశ సందర్భంలో మద్రాసులో ఒక చేతి పనుల ప్రదర్శన ఏర్పాటు చేయబడగలదు. దేశం నలుమూలలనుంచి సేకరించబడిన వస్తువులు ఈ ప్రదర్శనలో వుంచుతారు.

అఖిలభారత చేతి వృత్తుల సంస్థ కార్యవర్గంవారు యీ ప్రదర్శన జరపాలని నిర్ణయించారు.

కరాచీలో యీనెలలో జరుగనున్న అంతర్జాతీయ బొమ్మల ప్రదర్శనలో భారతీయ సాంప్రదాయాల కనుగుణంగా వేషధారణ చేయించిన కొన్ని బొమ్మలను ప్రదర్శింప జేయునిమిత్తం కూడా కార్యవర్గం కేంద్ర వాణిజ్య పరిశ్రమలశాఖకు సిఫార్సుచేసింది. (పి. టి. ఐ.)

పంచదార ధరగూర్చి వప్పందం

లండన్, నవంబరు 19: కామన్వెల్తు దేశాలు పంచదార ధరగురించి చేసుకొన్న వప్పందం ప్రకారం టన్ను పంచదార ఖరీదు 40 పౌండ్లు 15 షిల్లింగులు వుండగలదని ప్రకటించబడింది.

ఈ రాత్రితో ఇక్కడ వివిధ దేశాల మధ్య జరిగిన సంప్రతింపులు ముగిసినవి. నవంబరు 10 నుంచి సంప్రతింపులు ప్రారంభమైనవి. కామన్వెల్తు దేశాలలో పంచదార ఎగుమతిచేసే దేశాల ప్రతినిధులు, బ్రిటిషు ఆహారశాఖ ప్రతినిధులు యీ చర్చలలో పాల్గొన్నారు.

1955 లో వుండివలసిన ధరలగురించి పూర్తి వప్పందం కుదిరిందని ప్రకటనలో పేర్కొనబడింది. 1962 వరకు వప్పందం అమలులో వుంటుంది. రాయిటర్

భారత జనపనార

కలకత్తా, నవంబరు 19: భారత జనపనార మార్కెటులోనికి కమ్యూనిస్టుచైనా ప్రవేశించింది.

చైనీస్ వాణిజ్య ప్రతినిధులు భారతదేశంలో విశేషంగా జనపనార సరుకులు కొన్నారనీ, పి టి ని నవంబరు, డిసెంబరులలో రవాణా చేస్తారని భారత జనపనారమిల్లుల సంఘం వారు తెలిపారు. వారు ఇంకా కొనుగోళ్లు చేస్తారు. భారతజనపనార వాణిజ్యంలో చీనా ప్రవేశించడంవల్ల సరుకులధర యిదివరకే హెచ్చింది. ఇంకా హెచ్చే అవకాశం వున్నదని వారు అన్నారు.

ఇటీవల ఉభయదేశాలు వాణిజ్యం వప్పందం చేసుకున్నవని పాఠకులకు తెలిసివున్నది.

అమలాపురం హిందీ ప్రేమీ మండలి

అమలాపురం, నవంబర్ 18: ఈనెల 14 తేదీన అమలాపురంలో హిందీప్రేమీ మండలి ఏర్పాటయింది. ఆజాటీసభకు ఆంధ్రరాష్ట్ర హిందీ ప్రచార సంఘం ఆర్గనైజర్ శ్రీ చిట్టూరి లక్ష్మీనారాయణశర్మగారు అధ్యక్షత వహించారు. అమలాపురంలోని హిందీ భాషాభిమానులు సభలో పాల్గొన్నారు. సంభాషణాపద్ధతిలో వయోజనులకు హిందీ నేర్పవలెనని తీర్మానించారు. ఆ తరువాత అమలాపురం హిందీ ప్రేమీమండలికి దువ్వూరి వెంకటకృష్ణారావ్ గారు అధ్యక్షులుగానూ, ఎన్. అచ్యుతరామచంద్రమూర్తి, కొల్లూరు చిన వెంకటరత్నంగారలు ఉపాధ్యక్షులుగానూ, శిరిక్చంద్రమాలి ప్రసాదరావ్ గారు సహాయ కార్యదర్శిగానూ ఎన్నికయారు. కె. కామేశ్వరరావ్ గారి కృతజ్ఞతాభివందనలతో సభ ముగిసింది.

మార్కాపురం హైస్కూలు పెడ్లు

జిల్లాబోర్డుల విరాళానికి విజ్ఞప్తి

మార్కాపురం, నవంబరు 18: కర్నూలు జిల్లాబోర్డువారు స్థానిక హైస్కూలు పెడ్లు పునర్నిర్మాణానికిగాను పదిహేనువందల రూపాయలు మంజూరుచేస్తే, పని పూర్తిఅయి తరగతులకు ఎట్టి యిబ్బంది ఉండదని హైస్కూలు పెడ్లు పునర్నిర్మాణ సంఘ కార్యదర్శి ఓ. వి. రమణయ్యగారు కర్నూలు జిల్లాబోర్డు స్పెషల్ ఆఫీసర్ పర్సనల్ అసిస్టెంటు నరసింహరాజుగారికి తెలియజేశారు. ఈ విషయంలో వెంటనే చర్యతీసుకొనాలని కూడా కోరారు.

కర్నూలు జిల్లాబోర్డు స్పెషల్ ఆఫీసర్ పర్సనల్ అసిస్టెంటు నరసింహరాజుగారు నిన్న ఇక్కడకువచ్చి యర్రగొండపాలెం, కొలుకుల గ్రామాలకు వెళ్ళివచ్చారు. ఈ పట్టణములోని హైస్కూలు పెడ్లు పునర్నిర్మాణసంఘ కార్యదర్శి రమణయ్యగారు ఆయన్ని కలుసుకుని గత మేనెలలో అగ్నికి ఆహుతి అయిన పాఠశాల పెడ్లు పునర్నిర్మాణానికి దాదాపు రు 2500 లు విరాళాలు ప్రోగుచేసి, శాశ్వత ఏర్పాట్లు కొంత జరపటం జరిగిందనీ, అయితే ఆర్థికసహాయం లేక నిర్మాణం ఆగిందనీ, ఈ విషయంలో శ్రద్ధ తీసుకుని తగిన ఛర్యతీసుకోవాలనీ తెలియజేశారు. డా॥ ఎన్. వెంకటేశ్వర్లుగారుకూడా ఈవిషయమై ప్రత్యేకంగా సంప్రదించారు.

ఈ విషయమై తగు చర్య తీసుకుంటాం

పశ్చిమగోదావరి సకలార్థసాధక పాఠశాల

తణుకు హైస్కూలు తగిలున్నదని డెప్యూటీ డైరెక్టర్ సూచన

తణుకు, నవంబరు 18: తణుకు హైస్కూలు సకలార్థసాధక పాఠశాలగా రూపొందించుటకు సర్వ విధములా తగి ఉన్నదని విద్యాశాఖడిప్యూటీడైరెక్టర్ పి. రయుసాధన్‌గారు ఇదివరకు అన్నారు. ఇటీవలే చేసిన సందర్భంలో చెప్పారు.

అఖిలభారత చేతి వృత్తుల సంస్థ కార్యవర్గంవారు యీ ప్రదర్శన జరపాలని నిర్ణయించారు.

తణుకు హైస్కూలును పశ్చిమగోదావరిజిల్లాకు సకలార్థ సాధక పాఠశాలగా ఏన్నుకొన్న సందర్భంలో ఆయన యీ స్కూలును సందర్శించారు. వారు వచ్చినప్పుడు తణుకు బోర్డు హైస్కూలు ఉపాధ్యాయ సంఘంవారు స్వాగతపత్రం సమర్పించారు. డిప్యూటీ డైరెక్టర్ కేంద్రప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్ట దలచిన సెకండరీ విద్యావిధానాన్ని గురించి వివరించారు.

ప్రధానోపాధ్యాయులు కర్రి పుల్లయ్యనాయుడుగారి వందన సమర్పణతో సభ ముగిసింది. స్వ. వి.

ఎన్నికలలో నందికొండ ప్రాజెక్టు కమిటీ పోటీ

గుంటూరు, నవంబరు 16: రాబోవు ఎన్నికలలో నందికొండ ప్రాజెక్టుకమిటీ తరపున అభ్యర్థులను నిలిపే విషయం చర్చించడానికిగాను ఈనెల 80-వ తేదీన గుంటూరుజిల్లా మిరుగొండలో సమావేశం జరుగుతుందని, నందికొండ ప్రాజెక్టు ప్రాంతంలోని పశ్చిమగోదావరి, కృష్ణా, గుంటూరు నెలూరుజిల్లాల మెట్టప్రాంతాల కమిటీ సభ్యులు ప్రాజెక్టు అభిమానులు, కంభం, మార్కాపురం తాలూకాల కమిటీ సభ్యులు హాజరుకావాలని రాష్ట్ర ప్రాజెక్టుకమిటీ అధ్యక్షులు శ్రీ కోసూరి కన్నయ్యగారు వ్రాస్తున్నారు.

కోయిలకొండ ప్రాజెక్టుకు విద్యార్థుల యాత్ర

మునగాలపాడు నగరం, నవంబరు 14: మాధ్యమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. కృష్ణమూచారిగారి ప్రోత్సాహంతో నిన్న నూరుమంది విద్యార్థులు కోయిలకొండ ప్రాజెక్టును చూడటానికివెళ్లి వచ్చారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అక్కడ ప్రాజెక్టు ప్రాముఖ్యతిని గురించి వివరించారు.

ప. గోదావరి పత్రికా రచయితల సంఘం

భీమవరం, నవంబరు 15: పశ్చిమగోదావరి పత్రికా రచయితల సంఘాన్ని దక్షిణ భారత పత్రికారచయితల సమాఖ్యకు అనుబంధంగా చేయాలని ఆ సంఘ కార్యవర్గంవారు నిన్న ఇక్కడ తీర్మానించారు. సంఘప్రధాన కార్యదర్శి శ్రీ వి. వి. రామారావుగారి కార్యాలయంలో ఈ కార్యవర్గంవారు సమావేశమైనారు. శ్రీ జి. ఆర్. వర్మగారు అధ్యక్షతవహించారు. ప్రత్యేక ఆహ్వానంపై "హిందూ" విలేఖరి శ్రీ ఎన్. సుబ్బేశ్వరరావు, 'ఆంధ్రప్రభ' విలేఖరి శ్రీ వి. సత్యనారాయణగారలు కూడా హాజరైనారు.

సహాయ కార్యదర్శి, కోశాధికారి అయిన శ్రీ వై. సూర్యనారాయణమూర్తిగారు చేసిన 42-13-0 లు ఖర్చు ఆమోదించారు. పత్రికా రచయిత శ్రీ మద్దూరి అన్నపూర్ణయ్యగారు శాంత్రి మంత్రి శ్రీ కిద్వాయ్‌గారల మృతికి సంతాపం ప్రకటించారు.

డిసెంబరు 2-వ వారం కార్యనిర్వాహక సభ్యసమావేశం పాలకొల్లులో జరపాలని తీర్మానించారు. అల్పాహార విందు జరిగింది.

రాజోలు తాలూకా కాంగ్రెసు సమావేశం

రాజోలు, నవంబరు 12: ప్రస్తుత పరిస్థితి దనుసరించి అవసరంగా జిల్లా కాంగ్రెసు నియోజకవర్గాల సందర్భంలో కొన్ని కూర్పుల సంగీకరించి, ఆమోదానికై సంఘాలను కోరుతూ రాజోలు తాలూకా కాంగ్రెసు సర్వసభ్య సమావేశంలో నేడు ఒక తీర్మానం చేశారు. కమ్యూనిస్టేతర పక్షాలను సంఘటితపరచి ఎన్నికల ప్రణాళిక యాలూందించాలని ప్రదేశ కాంగ్రెసును అభ్యర్థించారు. అవిశ్వాస తీర్మానం బలపరచిన శంకరరెడ్డిగారి చర్యను నిరసించారు.

సమావేశానికి శ్రీ సైదాల గణేశ్వరరావుగారు అధ్యక్షతవహించారు.

తాపేశ్వరం సహకార క్రయ విక్రయ సంఘం

తాపేశ్వరం, నవంబరు 12: తాపేశ్వరం సహకార క్రయ విక్రయసంఘం (మార్కెటింగు సొసైటీ)కు ఈ క్రింది వారు డైరెక్టర్లుగా ఎన్నుకోబడ్డారు. శ్రీయుతులు డి. సుబ్బారావు, ఇ. బులిరాజు, పి. పాపారావు, బి. వీరెడ్డి, బి. తాతబ్బాయి, వి. సంగరాజు, డి. వెంకట్రావు, డి. సత్యన్నారాయణరెడ్డి, జి. వీరరాజుగారలు.

శ్రీ తోటే వీరరాజుగారు ప్రతిపాదించగా శ్రీయుతులు కాశీ విశ్వనాథం గారు బలపరిచారు.

టామని పర్సనల్ అసిస్టెంటుగారు వాగ్దానం చేశారు. వాలుగవఫారంకు ఉపాధ్యాయులు లేరని చేసిన విజ్ఞప్తికి వెంటనే ఉత్తర్వులు పంపుతారని తెలిపారు. (స్వ. వి.)

భారత సేవకసమాజ కార్యకర్తల సమావేశం

ఖమ్మం సమీపంలో త్వరలో జరిగే సూచన

ఖమ్మంమెట్టు, నవం 19: ఆంధ్ర, తెలంగాణాలకు సంబంధించిన భారత సేవక్ సమాజ కార్యకర్తల సమావేశం ఒకటి జనవరినెల చివరివారంలో గానీ-ఫిబ్రవరి మొదటివారంలోగానీ ఖమ్మంమెట్టుకు సమీపంగావున్న ఏదైనా ఒక నిర్మాణ కార్యక్రమ కేంద్రంలో జరుగుతుందని తెలుస్తున్నది. కేంద్ర ప్లానింగు మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందాగారు యీ సమావేశాన్ని ప్రారంభిస్తారనీ, 'అఖిల' కాంగ్రెసు మహాసభకు విచ్చేసే ప్రముఖ జాతీయ నాయకులూ, నిర్మాణ కార్యక్రమాలకు కొందరు ప్రత్యేకంగా యీ సమావేశానికి ఆహ్వానింపబడతారనీకూడా తెలిసింది. బహుశా యీ సమావేశం, కాంగ్రెసు మహాసభలో పాల్గొనే ప్రముఖుల తేదీలు ప్రయాణ సందర్భంలో, అనుకూలమైన తేదీలలో జరగవచ్చు.

మార్కెటు కమిటీ ఉద్యోగులవద్దహామీ

మద్రాసు వాణిజ్య పంటల మార్కెటు చట్టం సవరణ

కర్నూలు, నవంబరు 19: మద్రాసు వాణిజ్యపంటల మార్కెటు చట్టంలోని 1948 సం॥ రం నిబంధనల సవరణ చిత్తు ప్రతి నిన్న ప్రకటించబడింది. మార్కెటుకమిటీ అధికారులు, పని వారి డబ్బుతో, సోర్సుతో సంబంధించిన వారివద్ద దీనిప్రకారం హామీ తీసుకుంటారు. గుంటూరు మార్కెటు కమిటీ క్యాషియర్ వద్ద 1,000 రూ రొక్కం

మంత్రివర్గం అసెంబ్లీ రద్దును కోరడం సమంజసమే

గోపాలరెడ్డిగారి అభిభాషణ

(స్వకీయ విలేఖరి)

నెల్లూరు, నవంబరు 19: "ఆంధ్రలో ప్రకాశం మంత్రివర్గం ఒక్క ఓటుతేడాతో ఓడిపోయింది. ముఖ్యమంత్రి అసెంబ్లీని రద్దుజేసి, ఎన్నికలు జరిపించమని గవర్నర్ త్రివేదిగారికి సలహాయిచ్చారు. రాజ్యాంగ సమ్మతమైన ప్రభుత్వం ఏర్పరచబడలేని పరిస్థితులను ఆళింపు చేయుమని గవర్నర్ పంపిన నివేదిక ప్రకారం రాష్ట్రపతి ఆంధ్రరాష్ట్ర పరిపాలన తివాకీ వసం చేసుకున్నారు. అసెంబ్లీ రద్దుచేయబడింది. ఈ చర్య అత్యంత సమంజసమైనది. ఇది పార్లమెంటరీ సంప్రదాయం. కాబట్టి, మన ముఖ్యమంత్రి ప్రకాశంగారు అసెంబ్లి రద్దుచేయమని గవర్నర్‌కు సలహాయిచ్చినందుకు ఎవ్వరూ విమర్శించవలసిన అవసరం లేదు. గవర్నర్ అసెంబ్లి రద్దునివిషయంలో శాస్త్రీయంగా వ్యవహరించారు." అని నిన్న ఇక్కడ జరిగిన ఒక ప్రత్యేక విలేఖరుల సందర్భంలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు బెజవాడ గోపాలరెడ్డిగారు స్పష్టీకరించారు.

అసెంబ్లి చేసిన నిర్ణయాలనుగురించి ప్రస్తావిస్తూ "అసెంబ్లి చేసిన ప్రతి పద్దునూ మంత్రివర్గం వెంటనే అమలుపరచితీరాలని ఎక్కడా లేదు. ప్రభుత్వం తిమకున్న అనేకఇబ్బందులను పురస్కరించుకొని, అసెంబ్లీ నిర్ణయాన్ని అమలుజరుపటం వాయిదా వేయవచ్చు. ఈ అధికారం మంత్రివర్గానికి ఉంది. ఇది రాజ్యాంగ విహితం." అనికూడా గోపాలరెడ్డిగారు విపులీకరించారు.

నెల్లూరు ఆంధ్రసభవారి యూజమాన్యాన జిల్లా సహకారబ్యాంకు భవనంలో నిన్న పాయంకాలం 6 గంటలకు "రాష్ట్ర ముఖ్యమంత్రికి ఏ సందర్భంలో రాజీనామా, అసెంబ్లిని రద్దుచేయమని గవర్నర్‌కు సలహాయిచ్చే అధికారంఉన్నదా? లేదా?" అను విషయంపై చర్చ ఏర్పాటుచేయబడింది. టి. వి. శివరామయ్యపంతులు అధ్యక్షతన జరిగింది. ఆంధ్ర విశ్వవిద్యాలయ హోం-ఫైనాన్సర్ బెజవాడ గోపాలరెడ్డి, మల్లిఖార్జునరావు, ఆచార్య, ఆర్. సుబ్బారెడ్డి ఉపన్యసించారు. సభకు అనేక న్యాయవాదులు, పురప్రముఖులు, విద్యార్థులు హాజరైనారు.

గోపాలరెడ్డి ప్రసంగం

శ్రీ గోపాలరెడ్డిగారు తమ ఉపన్యాసంలో ఇంకా ఇలా అన్నారు: "రాష్ట్ర మంత్రివర్గంపై అవిశ్వాసతీర్మానం నెగ్గినదగ్గరకి, ముఖ్యమంత్రి తన రాజీనామాను గవర్నర్‌కు సమర్పిస్తూ, అసెంబ్లీని వెంటనే రద్దుచేయ, ఎన్నికలు జరుపవలసిందిగా సలహాయిచ్చారు. ఈ సందర్భంలోముఖ్యమంత్రి ధర్మంపై అనేకమంది, అనేక అభిప్రాయాలు వెలిబుచ్చారు. ప్రభుత్వవిధానం నిరంకుశమనీ, ఆ ప్రజాస్వామ్యమనీ, రాజ్యాంగపరిధిని మీరి విమర్శించారు. లోక్‌సభలో ఈ విషయమై కమ్యూనిస్టుసభ్యులు ఏ. కె. గోపాలన్‌గారు వర్ణించ లేకపోయారు. ఈ పరిస్థితులలో మంత్రివర్గ, అధికారం అసెంబ్లి శాసనాలు, రాజ్యాంగవిధానం వంటి అనేక వివాదగ్రస్త విషయాలను గూర్చి వివరంగా ప్రజాస్వామికానికి లోబడి, సత్యం చెప్పి పిటర్ల చిత్రపటాన్ని నిరాకరణతం చేయటం అవసరం.

"తమకు రాజ్యాంగపరమైన విధి విధానాల రాజ్యాంగాల పరిశీలం. ముఖ్యంగా, పార్లమెంటుకీ ప్రజాస్వామ్యాన్ని ఇంగితజ్ఞానంగల పద్ధతులపై నిర్మించుకొన్నాం. బ్రిటన్‌లో ఒక ఒక కేంద్ర ప్రభుత్వం, మనదేశంలో ఒక కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలు ఉన్నాయి. ఎన్నికల గడువు విషయంలో ఇంగ్లాండు పార్లమెంటు విధానాన్ని అనుసరిస్తున్నాం. అయితేగీర్ ఒకసారి ఎన్నికలు జరుగుతాయి. మనం బ్రిటన్, అమెరికాదేశాల రాజ్యాంగాలను దృష్టిలో పెట్టుకొని, మన ప్రభుత్వవిధానాలలో పార్లమెంటరీ సంప్రదాయాలను నెలకొల్పాలి."

అసెంబ్లి రద్దుకోరటమంటే ఏమిటో వివరిస్తూ "అసెంబ్లి రద్దుకోరటమంటే, ప్రభుత్వవిధానాలనుగూర్చి తీర్పుఇవ్వమని ప్రజలకు చేసేవిజ్ఞప్తి. ప్రజాతీర్పు అయిన. కర్తవ్యదారి ధర్మం. కాబట్టి, అసెంబ్లిరద్దునుగురించి, ఎవరు కూడా ఆశ్చర్యపడి, ఆందోళనచెందు, భయపడవలసిన అవసరంలేదు." అని అన్నారు.

పార్లమెంటును సమావేశపరచి, వారి అనుమతితీసుకోకుండానే, కేంద్ర మంత్రివర్గం, అవసరమైతే యితర దేశాలపైయుద్ధంకూడా ప్రకటించవచ్చునా అని ప్రశ్నించారు.

అయితే, ప్రభుత్వకార్యక్రమాల నిరంకుశవిధానాలను అదుపులో పెట్టేందుకు న్యాయశాఖకు అధికారాలు సంక్రమింపజేయబడ్డాయనీ, ఉదాహరణకు మన మంత్రివర్గం ఒక నిర్ణయంచేసినా, మన పార్లమెంటు ఒక బిల్లును ఆమోదించినా, మన సుప్రీం కోర్టు ఆదేశానికి భిన్నంగా తెలిపి, పరిస్థితి ఎలాగున్నా అన్యథా ప్రకటించగలదు. ప్రస్తుతం ఇలా జరగకపోయినా, ఇలా జరగవచ్చునని, అన్నారు. ప్రజలకు ఇవి పరిచితమైన విషయాలు కనుక వీటిని ఎత్తిచూపి, ప్రజల అభిప్రాయాలను తెలుసుకొని, ఆ ప్రకారం ప్రవర్తించాలని కోరారు.

పెద్దలు, ప్రముఖులు, విద్యార్థులు పాల్గొని ప్రశ్నలు సంధించారు. వీటికి సమాధానాలు ఇచ్చారు. సభ ఆద్యంతమూ ఆసక్తికరంగా జరిగింది. సభ ముగిసేసరికి రాత్రి 9 గంటలయింది.

భూమి సంస్కరణల కమిటీ ప్రశ్నావళి

కొన్ని వివరాలు

కర్నూలు, నవంబరు 20: భూమి సంస్కరణల కమిటివారు 80 ప్రశ్నలున్న ప్రశ్నావళిని సుమారు 1500 మంది వ్యక్తులకూ, సంస్థలకు పంపించనున్నారు.

అతి ప్రధానమైన భూమి సంస్కరణల సమస్యను పరిశీలించే నిమిత్తం డాక్టరు లక్కరాజు సుబ్బారావుగారు అధ్యక్షులుగా యీ సంఘం జూలై మూడవ తేదీన నియమించబడింది. ఈ సంఘంలోని మిగతా సభ్యుల పేర్లివి: శ్రీ రొక్కం లక్ష్మీనరసింహం, పార్లమెంటు సభ్యులు శ్రీ బి. ఎస్. మూర్తి మైసూరు వ్యవసాయ శాఖ డైరెక్టరుగా పనిచేసి ప్రస్తుతం విశ్రాంతి తీసుకొంటున్న శ్రీ హెచ్. రామిరెడ్డి, శ్రీ జి. నాగభూషణం, డాక్టరు బి. విపాయన్నగారలు. డాక్టరు సాయన్నగారు ఈ సంఘానికి కార్యదర్శి. నివేదిక సమర్పించే నిమిత్తం యీ కమిటీకి ఆరు నెలల వ్యవధి ఇచ్చారు. ఈ కమిటీ మొదటిసారిగా అక్టోబరు 20వ తేదీన కాకినాడలో సమావేశమై ప్రజలకు అందచేయబడిన ప్రశ్నావళి గురించి తుదివిర్ణయాలు చేశారు. వ్యక్తులనుకలిసికొని వారితో సంభాషణలు జరిపే పద్ధతితో సహా దాదాపు 8 వేల మందిని ఈ కమిటీవారు విచారిస్తారనుకొంటున్నారు.

ప్రశ్నావళిలో ముఖ్యంగా కొన్ని వివరాలకు సంబంధించిన ప్రశ్నలు ఏదో ఒక కారణంవల్ల వదలివేయబడి వుండవచ్చు. వ్యక్తుల సాక్ష్యం స్వయంగా తీసుకునే సందర్భంతో అట్టి అంశాలుకూడా పరిశీలించబడుతవని ఈ కమిటీ కార్యదర్శి డాక్టరు సాయన్నగారు 'ఆంధ్రపత్రిక' ప్రతినిధితో అన్నారు.

1954 డిశంబరు 31 వ తేదీ నాటికి ఈ కమిటీవారి ప్రశ్నావళికి జవాబులు రావలసివున్నది. తగినంతగా ప్రజలు కోరే సందర్భంలో ఈ సమాధానాలను పంపించే వ్యవధిని మరికొంతకాలం పొడిగించవచ్చును. ప్రశ్నావళికి జవాబులు వచ్చిన తరువాతి ఆంధ్రలోని అన్ని జిల్లాలలోనూ పర్యటించాలని ఈ కమిటీ అనుకొంటున్నది. ఈ కమిటీవారు సమర్పించే నివేదికలోకూడా 18 విభాగాలున్నా లేకపోయినా 1956 లో ప్రకాశంగారి అధ్యక్షతన నియమించబడిన ఎస్టేట్స్‌భూములబదలాయింపు కమిటీ సమర్పించినంతటి పెద్ద నివేదికను ఇప్పటి ఈభూమి సంస్కరణల సంఘంకూడా సమర్పించవచ్చునని దీనుకొంటున్నారు.

పార్లమెంటుసభ్యులూ శాసనసభా సభ్యులుగా పనిచేసినవారికీ, వ్యవసాయదారులకూ, న్యాయవాదులకూ, సమాజహితకార్యక్రమాలలో పనిచేసే వారికీ, వ్యవసాయం, రైతు సంఘాలలో పనిచేసేవారికీ ఈ ప్రశ్నావళిని పంపిస్తారు.

ఇంతవరకూ, అక్టోబరు 20 వ తేదీన కాకినాడలో ఒక్క పార్టీ మాత్రమే ఈకమిటీ సమావేశం జరిగింది. ప్రజలు ప్రశ్నావళికి జవాబులు పంపించడానికి ఇవ్వబడిన వ్యవధి ముగిసినతరువాత ఈ కమిటీ మళ్ళీ సమావేశమవుతుందనుకొంటున్నారు.

ఈక్రింది విషయాలను పరిశీలించి ప్రస్తుత సమాజపరిస్థితులనూ, అవసరాలనూ దృష్టిలో పెటుకొని తగిన సిఫార్సులుచేయవలసిందిగా ప్రభుత్వం యీ కమిటీని కోరింది.

(1) కవులు విధానానికి సంబంధించిన విషయాలు. ముఖ్యంగా భూమి కవులుదార్లకు రక్షణ గిరాయతీల నిర్ణయం. మొత్తంమీద భూస్వాములూ కవులుదార్ల సంబంధాలను క్రమబద్ధం చేయడం. (2) వ్యక్తులవద్ద ఉండదగిన కనీస గరిష్ఠభూమి పరిమితులు. ఈ సందర్భంలో యీక్రింది అంశాలను పరిశీలించి సూచనలు చెయ్యాలి.

(ఎ) ప్రస్తుతం వ్యక్తుల అధీనంలో వున్న భూవసతుల వివరాలు-తిరిగి భూమిని పంపిణీచేసే విషయం. (బి) ముమ్మందు వ్యక్తులు ఇంకా ఎక్కువ భూములు సంపాదించే పద్ధతినీ, లేదా వాటిని పంపిణీచేసి చిన్న చిన్న విభాగాలు చేసేపద్ధతిని అరికట్టడం. (సి) భూవసతి వున్నవారు స్వయంగా భూములను సాగుచేసేపద్ధతిని తిరిగి అమలులోకి తీసుకువచ్చేపద్ధతి. (2) భూములను చేతులు మార్చేపద్ధతిని అరికట్టడం. (ఎ) చాలీచాలని భూములున్నవారి సమస్య. ఈ సమస్య విషయంలో యీక్రింది అంశాలను పరిశీలించాలి. (ఎ) ప్రస్తుతం చీలికలు చీలికలుగా వున్న భూములనుకూడగట్టుకు రావడం. (బి) అట్టి భూములను వీలయినంతవరకు ఎక్కువగా సహకార పద్ధతిలోగాని వ్యక్తిగతంగాగాని సాగుచేసేటందుకు అవసరమైనచర్యలు (సి) అట్టి భూఖండాల క్రమంగా కనీస భూమి పరిమితి మేరకుఅభివృద్ధి చేసేటందుకు వుపయోగపడే చర్యలు.

(5) భూములను వీలయినంత ఎక్కువగా ఉపయోగంలోకి తీసుకు వచ్చే వ్యవసాయాభివృద్ధికి తోడ్పడ్డం. రకరకాల పంటలు పండించి వ్యవసాయదారులకి సామర్థ్యాల నభివృద్ధి చేసి వారి అభ్యుదయానికి తోడ్పడడం (6) ఈ కమిటీ చేసే సిఫార్సులకు సంబంధించిన ఆర్థిక విషయాలు, ఇందుకు సంబంధించిన ఇతర విషయాలు

ఈ ప్రశ్నావళిలో మొత్తం మీద 18 భాగాలున్నవి. మొదటి విభాగంలో వ్యక్తుల వివరాలు, కుటుంబాన్ని లేదా భూస్వాములకూ కవులుదార్లకూ మధ్య ఉండవలసిన సంబంధాలను క్రమబద్ధం చేసే విషయాలు రెండవ భాగంలో ఉన్నవి. భూవసతిని పరిమితం చేయడానికి సంబంధించిన విషయాలు శివ భాగంలో ఉన్నవి. భూములను చేతులు మార్చేపద్ధతిని అరికట్టడానికి వినియోగపడే విషయాలు నాలుగవ భాగంలో వున్నవి. చాలీచాలని భూములకు సంబంధించిన విషయాలు అయిదవ విభాగంలోనూ, భూమిని ఇంకా ఎక్కువగా ఉపయోగంలోకి తీసుకువచ్చే విషయాలు ఆరవభాగంలోనూ, పంటలను అభివృద్ధి చేయడానికి సంబంధించిన విషయాలు ఏడవభాగంలోనూ రైతుల శక్తి సామర్థ్యాల నభివృద్ధిజేసి వారియోగక్షేమాలకు కృషి చేసేందుకు వుపయోగపడే విషయాలు ఎనిమిదవభాగంలోనూ ఉన్నవి.

నివేదిక సమర్పణ గడువు పెంచే అవకాశం

కర్నూలు, నవంబరు 20: భూమి సంస్కరణల సంఘంవారు నివేదిక సమర్పించ వలసిన గడువును కొంతకాలం పెంచే అవకాశం కనిపిస్తున్నది.

మొదట్లో యీ కమిటీ నివేదికను అందచేయుటకు ఆరు నెలలగడువు ఇవ్వబడింది. కాని, జూలై మూడవ తేదీన నియమించబడిన కమిటీ ప్రథమ సమావేశం జరుగుటకు మూడు నెలలు పట్టింది. అయితే కమిటీ ప్రథమంగా సమావేశమైనప్పటినుంచీ ఆరు నెలల్లోగా నివేదిక సమర్పించవచ్చని అనుకొంటున్నారు.

అదిగాక అసెంబ్లీరద్దు అయింది. ఫిబ్రవరి నెలలో ఎన్నికలు జరుగవలసివున్నందున గ్రామోద్యోగులకు పని ఎక్కువ వుండును గనుక ఈ కమిటీ నివేదిక సమర్పించుటకు మరి కొంత వ్యవధి ఇవ్వటం అవసరమని తలంచబడుతున్నది.

ఏమయినప్పటికీ ఎన్నికల అనంతరం ప్రభుత్వం యేర్పడి అసెంబ్లి సమావేశం జరుగునాటికి అంటే జూన్ నెలరూ ఈ కమిటీకి నివేదిక సమర్పించుటకు వ్యవధి లభించవచ్చును.

అంతర్జాతీయ న్యాయస్థానం కృషి

విజయవాడ సభలో వివరణ

విజయవాడ, నవంబరు 19: "అంతర్జాతీయ న్యాయస్థానం ప్రపంచ శాంతికి చెప్పుకోదగిన కృషి చేయలేకపోయినప్పటికీ, ప్రపంచంలో గల విద్వేషాల తీవ్రతలను కొంతవరకు తగ్గించింది." అని నిన్న సాయంత్రం విజయవాడ గోఖలేర్క్ల్ బ్బు సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ కర్రా సోమేశ్వరరావుగారు చెప్పారు.

ఐక్యరాజ్యసమితి చార్టరు తయారు చేసినవారు ప్రముఖ గోఖలేసభ్యులయి వుండాలి. కారణం ఈ రెండు సంస్థలకు గల ఆశయాలు ఒక్కటే కావడమే నని ఆయన అన్నారు.

అంతర్జాతీయ న్యాయస్థానం గూర్చి ప్రసంగిస్తూ ఈ న్యాయస్థానం చేసే నిర్ణయాలను సభ్యదేశాలు విధిగా పాటించవలసిన అవసరం లేదు. ఒక చట్టంలేదు. ఈ నిర్ణయాలను అమలుపర్చటానికి తగిన అధికారంలేదు. అయితే ఈ మధ్య ఉన్న న్యాయసూత్రాలను చట్టరూపంలో తయారుచెయ్యాలని, నిర్ణయాలు తీర్పులు సభ్యదేశాలను బద్ధులుగా చేయడానికి, ఆ తీర్పులను అమలుపరచటానికి తగిన వ్యవస్థను ఏర్పాటు చేయడానికి కృషిజరగాలని సూచనవచ్చింది. అయితే ఇది ఎంతవరకు జయప్రదం అవుతుందో చూడాలి" అని ఆయన చెప్పారు.

ఈ న్యాయస్థానంలో జడ్జీలుగా ఎన్నికయి తమ జాతీయతత్వాన్ని పొగొట్టుకొనకుండా వున్నప్పటికీ, తమ సూత్రదేశపు వాదనలను గూడ త్రోసివేసిన జడ్జీలున్నారన్నారు.

శ్రీ కొంకిమల్లి వాగర్థమణరావు సభకు అధ్యక్షతన వహించారు.

శ్రీ చాగంటి సూర్యనారాయణమూర్తిగారు వందనములతో సభ ముగిసింది. (స్వ. వి.)

పెద్దకొట్టాలపల్లి జూనియర్ రెడ్‌క్రాస్ సంఘం

పెద్దకొట్టాలపల్లి, నవంబరు 9: స్థానికబోర్డు ఉన్నత పాఠశాలలోని జూనియరు రెడ్ క్రాసు సంఘంవారు గ్రామంలో సంఘోద్దేశ్యాలను ప్రచారం చేస్తూ జరుపుతున్న వారోత్సవాలు నిన్నటితో ముగిసినాయి. విద్యార్థుల ఆరోగ్యపరిక్షణ వర్తమానాభివృద్ధికై ఆటలు ఆరోగ్య విషయక ప్రదర్శనాలు ఏర్పాటుచేయబడినాయి.

పాఠశాలా సారస్వతసంఘంవారు ఈ పందర్భంలోనే సంఘ వార్షికోత్సవం జరిపి విద్యార్థుల భాషాత్మక వ్యాసరచన, ఉపన్యాస, పురాణపఠనాలలో పోటీ పందెములు ఏర్పాటుచేశారు.

నిన్న సాయంత్రం పాఠశాల ఆవరణంలో ప్రధానోపాధ్యాయులు శ్రీ ఎం. పి. రామారావుగారి అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది. ఉన్నతపాఠశాల విద్యార్థులు, ప్రాథమిక పాఠశాలలోని "క్లబ్బు" సంఘంవారు వినోద ప్రదర్శనాలు ఏర్పాటుచేశారు. అధ్యక్షులు బహుమతులు పంచారు.

జూనియర్ రెడ్‌క్రాస్ సంస్థ పనితీరు శ్రీ వై: కరి బసన్నగారు వందన సమర్పణచేశారు.

కమ్యూనిజం రైతులకు ప్రబల శత్రువు

పాకాల సభలో హంగరీ మాజీ ప్రధాని హెచ్చరిక

పాకాల, నవంబరు 14: "కమ్యూనిస్టులకు స్వాతంత్ర్యంలోగాని, ప్రజాస్వామ్యంలోగాని, ప్రజాభ్యుదయంలోగాని నిజంగా విశ్వాసంలేదు. ప్రజారాజ్యమనీ, అభ్యుదయమనీ, వారు చేసేపేళికలు కేవలం వంచన" అని హంగరీ మాజీప్రధాని డా॥ పెరెస్సీ నాగి ఇక్కడి చిత్తూరుజిల్లా లోక్‌సభా పార్టీ కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ కర్రా సోమేశ్వరరావుగారు చెప్పారు.

ఐక్యరాజ్యసమితి చార్టరు తయారు చేసినవారు ప్రముఖ గోఖలేసభ్యులయి వుండాలి. కారణం ఈ రెండు సంస్థలకు గల ఆశయాలు ఒక్కటే కావడమే నని ఆయన అన్నారు.

అంతర్జాతీయ న్యాయస్థానం గూర్చి ప్రసంగిస్తూ ఈ న్యాయస్థానం చేసే నిర్ణయాలను సభ్యదేశాలు విధిగా పాటించవలసిన అవసరం లేదు. ఒక చట్టంలేదు. ఈ నిర్ణయాలను అమలుపర్చటానికి తగిన అధికారంలేదు. అయితే ఈ మధ్య ఉన్న న్యాయసూత్రాలను చట్టరూపంలో తయారుచెయ్యాలని, నిర్ణయాలు తీర్పులు సభ్యదేశాలను బద్ధులుగా చేయడానికి, ఆ తీర్పులను అమలుపరచటానికి తగిన వ్యవస్థను ఏర్పాటు చేయడానికి కృషిజరగాలని సూచనవచ్చింది. అయితే ఇది ఎంతవరకు జయప్రదం అవుతుందో చూడాలి" అని ఆయన చెప్పారు.

ఈ న్యాయస్థానంలో జడ్జీలుగా ఎన్నికయి తమ జాతీయతత్వాన్ని పొగొట్టుకొనకుండా వున్నప్పటికీ, తమ సూత్రదేశపు వాదనలను గూడ త్రోసివేసిన జడ్జీలున్నారన్నారు.

శ్రీ కొంకిమల్లి వాగర్థమణరావు సభకు అధ్యక్షతన వహించారు.

శ్రీ చాగంటి సూర్యనారాయణమూర్తిగారు వందనములతో సభ ముగిసింది. (స్వ. వి.)

రాష్ట్రం వెలుపల కొన్నవాటిపై పన్ను

అధికారిపై హైకోర్టులో దరఖాస్తు

గుంటూరు, నవంబరు 16: 1950-51 లో తమపై అక్రమంగా విధించబడిన పన్నులవసూలు సందర్భంలో గుంటూరులోని డిప్యూటీ కమర్షియల్ టాక్సు అధికారి ఎటువంటిచర్య తీసుకోకుండా, అపవలసిందిగా కోరుతూ వి. యం. సయ్యద్ మహమ్మద్ అండ్ కంపెనీవారు దాఖలుచేసిన మాండమస్ రిట్ దరఖాస్తును ఆంధ్ర హైకోర్టు న్యాయమూర్తి శ్రీ కె. భీమశంకరంగారు అంగీకరించారు. వివాదంలో ఉన్న మొత్తంపై పన్నువసూలు తాత్కాలికంగా నిలిపివేస్తూ న్యాయమూర్తి ఉత్తరువు జారీచేశారు.

దరఖాస్తుదారులు పశుదర్శన క్రయ నిర్మాతలు. 1950-51 లో ఆ కంపెనీవారు 5,85,345 లకొనుగోలు చేశారు ఇందులో రూ. 8,74,565 లకు ముద్రాసురాష్ట్రం వెలుపల, రూ. 37,090 లకు విదేశాలలో కొనటం తెలిగింది. అధికారి ఈ మొత్తంపై పన్ను విధించాడు. ఇతర రాష్ట్రాలలోను, విదేశాలలోను కొన్నవాటి ఖరీదును మినహాయించలేదు. ఈ పందర్భానికి వర్తించే రెండు తీర్పులను చూపుతూ తమ నిర్ణయాన్ని పునఃపరిశీలించ వలసినదిగా అధికారిని కంపెనీవారు కోరగా, ఆయన నిరాకరించారు. తరువాత కంపెనీవారు కమర్షియల్ టాక్సులాఫీసరుకు అప్పీల్లి విచారణసంఘానికి అప్పీలు చేయగా ప్రయోజనం లేకపోయింది.

దరఖాస్తుదారుని సలహాదారులు బాబులు రెడ్డిగారు వ్యాపార మొత్తాలకు, వాటిపై విధించే పన్నుకు సంబంధించిన వియమాలలో 16 (ర) క్రమ విరుద్ధమని కొట్టివేయబడినందున విదేశాలలో, ఇతర రాష్ట్రాలలో కొన్నవాటిపై పన్ను విధించేఅవకాశం లేదని వివరించారు. కనుక రాజ్యాంగ చట్టంలో 265 వ అర్టికలకు ఈ పన్ను విరుద్ధమనికూడా ఆయన చెప్పారు.

శ్రీ పి. బాబు రెడ్డి, శ్రీ వి. ప్రసాదరావుగారలు దరఖాస్తుదారు తరపున హాజరైనారు. (స్వ. వి.)

కొండాపురానికి కొత్తగా ఆస్పత్రి

గ్రామస్థులకొరకై ఒక క్లబ్బుకడాడాను

కడప, నవంబర్ 18: కొండాపురంలో కొత్తగా నిర్మింపదలచుకొన్న రూరల్ ఆస్పత్రి భవనానికి డి. పంజీ పయ్యగారున్ను, క్లబ్బు భవనానికి నీలం సంజీవరెడ్డిగారున్ను ఈ నెల 18 తేదీ నాడు శంకుస్థాపనచేశారు.

జాతీయ విస్తరణ ప్రణాళిక క్రింద ప్రభుత్వం చేపట్టిన పథకాలలో ఈ ఆస్పత్రి భవనం ఒకటి.

వివేకానంద క్లబ్బు అధ్యక్షుడు టి. బాలసుబ్రహ్మణ్యం గారు స్వాగతమిచ్చారు. ఆస్పత్రికి భవననిర్మాణ అవసరాన్ని తెలియజేస్తూ, దీని నిర్మాణానికి మదరాసు వర్తక ప్రముఖుడు గ్రంథేవరసయ్యశ్రేష్ఠిగారు రు 2500 ధూరి విరాళం మిచ్చిన సంగతి ఆయన వెల్లడించారు.

క్లబ్బు భవనానికి శంకుస్థాపనచేస్తూ సంజీవరెడ్డిగారు క్లబ్బు జీవితంయొక్క విలువను విశదీకరించారు. సంఘం యొక్క దృక్పథాన్ని విశాలతరంచేయడంలో క్లబ్బులుచాలా తోడ్పడతాయన్నారు. స్వ. వి.

హిందూపురం జాతీయ వికాస కేంద్రకృషి

హిందూపురం, నవంబరు 14: హిందూపురం జాతీయవికాస కేంద్ర ప్లానింగ్, అభివృద్ధిసంఘం పెనుకొండ సబ్‌కలెక్టర్ ఎస్. ఆర్. రామమూర్తిగారి అధ్యక్షతన చెలూరులో ఇవాళ సమావేశమైంది. బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరు కె. శివప్పగారు నివేదికను సమర్పిస్తూ ఈ ప్రాంతంలో 17 పనులు అమలులోఉన్నవనీ, ఇంతవరకూ రు. 10500 లు ఖర్చుపెట్టటం జరిగిందనీ 15 వ్యవసాయసంఘాల నిర్మాణంజరిగిందనీ, విత్తనాల కొనుగోలు కై తక్కువ వ్యవధి అప్పులనుగు. 10,650లు దాకా ఇవ్వటంజరిగిందనీ, జపాన్ పద్ధతి నాటుక్రిందకు 102 ఎకరాలు తేచ్చారనీ వివరించారు.

పశువుల పెంపుదల కార్యక్రమాల క్రింద హిందూపురంలో ఒక కృత్రిమ సంపర్క కేంద్రాన్ని స్థాపించారనీ, రెండుకోళ్ల పెంపకం కేంద్రాలు ప్రారంభించబడినవనీకూడా చెప్పారు.

సహకారోద్యమంక్రింద రైతులకు రు. 61048 లు తక్కువ వ్యవధి అప్పులు ఇవ్వటం జరిగిందనీ, హిందూపురం, బసవనహల్లి, కంచిపముద్రం, చెలూరులలో మార్కెటింగు గిడ్డంగులు నిర్మాణానికి ఏర్పాట్లు జరుగుతున్నవనీ, సాంఘిక విద్యాప్రచార సందర్భంగా 127 వినోద కార్యక్రమాలు ఏర్పాటు చేయబడినవనీ వివరించబడింది.

రాబోయే సంవత్సరం అభివృద్ధి కేంద్రాన్ని సంపాదించాలనే దృష్టితో కార్యక్రమాన్ని ఇంతోధికంగా కొనసాగించటానికి సంఘం తీర్మానించింది. (స్వ. వి.)

కులద్వేష ప్రచారం

హైద్రాబాద్ కాంగ్రెసు కార్యదర్శి నిశిత విమర్శ

ఖమ్మంమెట్టు, నవంబరు 16: ఎన్నికలలో పోటీ చేయబోయే అభ్యర్థులు కొందరు కుల, మత, వర్గ ప్రాధాన్యంతో ప్రచారం సాగించుతూ ఉండటం దురదృష్టకర విషయమనీ, కాంగ్రెసువాదులే చేస్తున్న యీ కుల విద్వేష ప్రచారం, కాంగ్రెసు మూలసూత్రాలకే విరుద్ధమనీ హైద్రాబాద్ ప్రదేశ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి జొన్నకంటి పత్యనారాయణరావుగారు ప్రస్తుతం జరుగుతున్న కాంగ్రెసు ప్రతినిధుల ఎన్నికల విషయం ప్రస్తావిస్తూ మధిరపట్టణంలో ఉద్ఘాటించారు.

పండితి నెహ్రూగారి జయంత్యుత్సవ సందర్భంగా మధిరపట్టణంలో 14 వ తేదీన జరిగిన బహిరంగ సభలో సత్యనారాయణరావుగారు నెహ్రూగారి అంతర్జాతీయ నాయక శిఖామణి అనీ, మహాపురుష శ్రేష్ఠుడనీ ప్రశంసించారు. (స్వ. వి.)

రామకృష్ణ మఠాధిపతి లకుకొవ్వూరులో స్వాగతం

కొవ్వూరు, నవంబరు 17: రాజమండ్రిలో ఈనెల 19 వ తేదీనుంచి జరుగబోయే శారదా దేవి శతవార్షికజయంత్యుత్సవములలో పాల్గొనుటకుగాను శ్రీరంగరూరు రామకృష్ణమఠాధిపతి శ్రీ స్వామి యతీశ్వరానందజీ మహారాజు, మదిరాసు రామకృష్ణ మఠాధిపతులు శ్రీ స్వామి కైలాసానందజీ మహారాజు గార్లు మదరాసునుండి నిన్న ఉదయం మెయిలులో వచ్చుచున్న సందర్భంలో కొవ్వూరు రైల్వేస్టేషనులో శ్రీయుతులు పి. వి. క్రిష్ణయ్య, పొలాబోయిన రామలింగేశ్వరరావు, బి. ఎల్. ఎన్. నరశింహం, ఆంధ్రగీర్వాణ విద్యాపీఠ ప్రిన్సిపాలు కేశిరాజు వెంకట నృసింహ అప్పారావుగారలు తదితర్లు విద్యార్థులు వారిని కలుసుకొని పుష్పమాలాలంకృతులనుచేసి ఫలములు ఇచ్చారు. శ్రీ స్వాములవార్లు ఆంధ్రగీర్వాణవిద్యాపీఠ ప్రిన్సిపాలు వారిని విద్యాపీఠంలో సంస్కృతభాష ఏవిధముగ జోధింపబడుచున్నవి మున్న గు విషయమును గురించి ప్రశ్నించగా శ్రీ అప్పారావుగారు తగురీతిని సమాధానమిచ్చారు.

వారితోకూడ రాజమండ్రి రామకృష్ణమఠాధిపతి శ్రీ స్వామి నిత్యజోధానందకూడా వున్నారు. (స్వ. వి.)

హైదరాబాదు ఫ్లయింగ్ క్లబ్

పునరుద్ధరణకు కేంద్ర సహాయం హామీ

హైదరాబాదు, నవంబరు 20: ప్రస్తుతం పనిచేయకుండా మూలపడి ఉన్న హైదరాబాదు విమానాల క్లబ్బు పునరుద్ధరణకు కేంద్రం సహాయపడగలదని యూనియన్ రవాణామంత్రి హామీ యిచ్చినట్లు హైదరాబాదు ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణరావుగారు ఇవాళ ఉదయం పత్రికా విలేఖర్లగోష్ఠిలో చెల్లడించారు.

పౌరవిమానయానం విషయంలో హైదరాబాదును ప్రముఖ కేంద్రంగా చేయవలసిన అవసరాన్ని కూడ రామకృష్ణరావుగారు కేంద్రానికి నివేదించారు.

వీరంతేట విమానశ్రయాన్ని అక్కడినుంచి ఎత్తివేసే ప్రతిపాదనను గురించి కూడ రావుగారు యూనియన్ రవాణామంత్రితో చర్చించారు. ఈ విషయంలో రాష్ట్రప్రభుత్వాభిప్రాయాన్ని తప్పకుండా ఆలోచిస్తామని కేంద్రం హామీయిచ్చినట్లు కూడ ఆయన తెలియజేశారు. ఆ విమాన స్థావరాన్ని అక్కడినుంచి తీసివేస్తే అందులో పనిచేసున్న ఉద్యోగులూ, వారి కుటుంబాలూ చాలా బాధపడతారనీ రాష్ట్రప్రభుత్వం దాన్ని ఎతికతన ప్రాతికూల్యాన్ని కేంద్రానికి తెలియజేసింది.



అమ్మకము ఏజెంటు: సౌత్‌ఇండియా ఏజెన్సీ, 1, పెద్దనాయకన్ వీధి, మద్రాసు-3.

ఉన్నతపదవికి ఉత్తీర్ణత పొందినవాడు

సవన్ ఒక్లాక్ బ్లేడ్ మీకు ఎలాటి అనుకులాలనిచ్చును

డబ్బును మిగిలించును - ముఖతేజస్సు - హాయిగనుండు
ముఖక్షౌరం మరియు పరిశుభ్రత - విజయమునకు మార్గం.

ప్రతిరోజు సవన్ ఒక్లాక్ బ్లేడ్‌తో క్షౌరం చేసుకోండి

7 o'clock BLADES

కావలెను

ఏపల్లె తాలూకా అచ్యుతపురం, హిందూ ఎలిమెంటరీ స్కూలులో పని చేయుటకు, హయ్యర్‌గ్రేడు ప్యాసైన టీచరు కావలెను. దరఖాస్తులు ది 25-11-54 లోగ అందవలెను.

మే నేజరు.

బొర్రా సూర్యనారాయణ,
అచ్యుతపురం. H. E. స్కూలు.
కూచిపూడి పోస్టు, బయా, కృష్ణా.

వేలం అమ్మకము

"ఆర్మర్డు షీట్లు ప్లేట్లు, ఫెరస్, నాన్‌ఫెరస్, ఇనుము, ఉక్కు, రాగి మరియు ఇతర స్క్రాపు సామానుల 7-12-1954 తేదీన ఉదయం 10 గంటలకు ఇండియన్ నేవల్ స్టోరు డిపో (వాల్తేరు ఆర్. ఎస్.) విశాఖపట్నం-6 వద్ద అసిస్టెంటు నేవల్ స్టోరు అధికారి వారిచే వేలం వేయబడును. సామానులు వేలంపాటకు ముందు రెండు రోజులు చూడవచ్చును.

వివరములకు:-అసిస్టెంటు నేవల్ స్టోరు అధికారి, ఇండియన్ నేవల్ స్టోరు డిపో, విశాఖపట్నం-6."

బోడవరం డి॥ ముం॥ కోర్టులో

O. P. 32/54

పిటిషనరు:-పండివల్లి శీతారామమ్మ.

రిస్పాండెంట్లు:-పాణంగిపల్లి శీతారామాచార్యులు వగైరా.

1. పాణంగిపల్లి శీతారామాచార్యులు తండ్రి అచ్యయ్యగారు. 2. యీ రామవాచార్యులు తండ్రి దిబొ పిటిషనర్కు తండ్రిగారైన లేటు నరసింహాచార్యులు గార్కి రావలసిన పై కోర్టుస్టాంపు O. S. 324/51 కు. దీర్కికి పిటిషనరు రాబట్టుకొనేనిమిత్తం తనకు Succession Certificate యివ్వవలసిందని కోరుచూ పిటిషను పై నెంబర్నూ పిటిషను దాఖలు చేసియున్నది. సదరు పిటిషనులో మొదటికి మొట్టి ఆక్షేపణలున్న 27-11-54 తేదీని 11 గంటలక్కు పైకోర్టువారి యెదుట హాజరు అయి తెలియచేసుకోవలెను.

మంగీపూడి సుబ్బారావు,
పిటిషనరు తరఫు యేడ్వకేటు.

ధనికేశ్వరం కాపురస్తులు లేటు ఇబ్రహీంశేషగారి ఆస్తులు Administer చేయుటకు, పత్తి పనసారెడ్డి వగైరాలు రాజమండ్రిలోని తూర్పు గోదావరిజిల్లాకోర్టు ఫయిలు O. S. 75 of 1954 నెంబరున Administration దావా దాఖలు చేసి, లేటు ఇబ్రహీంశేషగారి క్రెడిటర్లు అందరి దిరస్కరణకూడా తాము సదరు దావా చేయుటకు I A. 764 of 1954 నెంబరున పుత్తరవు పొందియున్నారు. సదరు దావా 2-12-1954 తేదీకి వాయిదా అయివున్నదని యిందు మూలముగా అందరికీ తెలియపర్చడమైనది.

P. Kameswara Rao,
Advocate for Plantiff
Rajahmundry, 9-11-54.

దక్షిణ రైల్వే

గోదావరిజిల్లా-గుడివాడ-భీమవరం సెక్షన్‌లో-20 మైళ్ల రైలుమార్గం తిరుగా వేయుటకు కావలసిన కంకర, ఏ ప్లయి వామ్‌గ్రిబండ్ల పనిచేయించుటకు పగైరాలకు టెండర్లు:

రీజనల్ ఇంజనీరు, దక్షిణరైల్వే, రాయపురం, మద్రాసు 18, వారు 1/55 డిసెంబరు 18 వ తేదీ శనివారం 12 Kollకు పైబడకుండా తమకు మద్రగలట్లు పైపనికి సీలువేసిన పర్సెంటేజ్ షెడ్యూలు టెండర్లు కోరుచున్నారు.

టెండర్లు నిర్ణయించిన ఫారములో పంపవలెను. సదరు ఫారములు రీజనల్ ఇంజనీరు, దక్షిణరైల్వే, రాయపురం, మద్రాసు 18, వారి ఆఫీసునుండి, సదరు ఫారములకు రు 10/-(పది రూపాయలు మాత్రం) రీజనల్ అకౌంట్సు ఆఫీసరు, దక్షిణరైల్వే, మద్రాసు 8, తిరుచినాపల్లి లేక మైసూరువారి ఫారము ఖరీదు క్రింద వెల్లించిపొందిన రశీదు దాఖలు చేస్తూ పొందవచ్చును. సదరు ఫారములు అడనముగా కాపీలు కావలసిన యెడల, ఫారములున్న యెడల, ఫారము 1 జీకి రు 2/-(రెండు రూపాయలు మాత్రం) చెల్లించి పొందవచ్చును. టెండరు ఫారములు ఖరీదు మే పరిస్థితులలోను తిరుగు ఇవ్వబడవు. టెండరుఫారములు యితరులకు మార్పు కూడదు.

టెండరుఫారములు 1954 డిసెంబరు 15 వ తేదీ బుధవారం మధ్యాహ్నం 3 గంటలవరకు యివ్వబడును.

బయానా మొత్తం రు. 4,000/- (నాలుగువేల రూపాయలు మాత్రం) అక్రెడిటెడ్ బ్యాంకు గారంటీ రూపంగా రీజనల్ అకౌంట్సు ఆఫీసర్, దక్షిణరైల్వే, మద్రాసు 8, తిరుచినాపల్లి లేక మైసూరువారికి 1954 డిసెంబరు 17 వ తేదీ శుక్రవారం 12 గంటలకు ముందుగా చెల్లించి పొందిన రశీదు టెండరుకు జతపర్చి పంపవలెను.

టెండర్లు తమ టెండరు వంట ఇన్ కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికేటు జతపర్చి పంపవలెను.

1954 డిసెంబరు 20 వ తేదీ సోమవారం మ॥ 12 గంటలకు టెండర్లు రీజనల్ ఇంజనీరు ఆఫీసు, దక్షిణరైల్వే, రాయపురం, మద్రాసు 18 వద్ద విప్పి పరిశీలించబడును.

యే టెండరునుగాని లేక అన్ని టెండర్లనుగాని యే కారణము తెలుపకనే నిరాకరించు అధికారం రీజనల్ ఇంజనీరు గారు రిజర్వు చేసికొనియున్నారు.

నెహ్రూ జన్మదినోత్సవాలు

పిఠాపురం

పండిట్ నెహ్రూ జన్మదినోత్సవం పురస్కరించుకొని యువజన కాంగ్రెసువారు నెహ్రూపటాన్ని ఊరేగించారు. డా. దేశిరాజు హనుమంతరావుగారి అధ్యక్షతన బహిరంగసభ జరిగింది. శ్రీ యస్. కోటిరెడ్డి, జనాబ్ మహమ్మద్ మొహిద్దీన్ సాహెబ్ గారలు ఉపన్యసించారు.

రాయదుర్గం

పంచాయితీ కోర్టు ఆవరణలో నెహ్రూ జన్మదినోత్సవం శ్రీజగన్నాథసింగ్ గారి అధ్యక్షతన జరుపబడింది. శ్రీయుతులు జయంతిశ్రీనివాసప్పశెట్టి, వాగభూషణం, ఆనూరు ఓబుళాచార్యులు, అబ్బాసు సాహెబు, విప్పాణి గారలు ఉపన్యసించారు. శ్రీ కిరణప్ప గారి వందనాలతో సభ ముగిసింది.

పాల్వంచ

స్థానిక కేంద్ర ప్రాథమికపాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు జవహర్‌లాల్ జన్మదినోత్సవం ఉత్సాహంతో జరిపారు. ప్రభాత భేరీ అనంతరం శ్రీ షయ్యద్ హైదర్ హుస్సేన్ గారు పతాకను ఆవిష్కరించారు. పిల్లలకు, అతిథులకు ఫలహారాలు పంచబడ్డాయి. సూర్తియజ్ఞం ఏర్పాటు చేయబడింది. పాయంకాలం జరిగిన బహిరంగసభలో ప్రధానోపాధ్యాయులు శ్రీ కిర్మగారు శ్రీ షయ్యద్ హైదర్ హుస్సేన్ గారు పాల్గొన్నారు. పాఠశాలలో సెన్సు మందిరం శ్రీయం. సాలర్ గారి చే ప్రారంభించబడింది. శ్రీ పి. చంద్రశేఖర్ గారుకూడా ప్రసంగించారు. శ్రీ కిర్మగారి వందనాలతో సభ ముగిసింది.

మార్కాపురం

తాలూకా కాంగ్రెస్ సంఘంవారు శ్రీ ఎ. వి. సుబ్బారావుగారి అధ్యక్షతన శ్రీ నెహ్రూ జన్మదినోత్సవం జరిపారు. శ్రీయుతులు సి. హెచ్. రాఘవయ్య, జి. రఘురామశుప్త, కె. రామిరెడ్డి, వెంకటేశ్వరశర్మ, ఒ. వి. రమణయ్యగారలు ప్రసంగించారు. శ్రీ నెహ్రూ పదవీవిరమణం చేయరాదని కోరుతూ ఆయన ఆయురారోగ్యాలు ప్రసాదించవలసినదిగా ప్రార్థనలు జరిపారు.

నరసాపురం

స్థానిక హరిజనవాడలలో శ్రీ కె. వి. సుబ్బారావు గారి అధ్యక్షతన నెహ్రూ జన్మదినోత్సవం జరుపబడింది. శ్రీయుతులు జి. వెంకటరెడ్డి, జి. కృపాలిసీ, పి. పరమేశ్వరరావు, పి. నారాయణమూర్తి, డా॥ యం. నరసంహంగారలు ప్రసంగించారు.

కొమరగిరిపట్టణం

స్థానిక వ్యాయామ విద్యాపీఠపు బ్యారాపుంతులు, స్థానికోన్నత పాఠశాలల విద్యార్థులు శ్రీ నెహ్రూ జన్మదినోత్సవం ఆత్యుత్సాహంతో జరిపారు. ఊరేగింపు జరిపినపిదప శ్రీ స్వామి ఆనంద్ అధ్యక్షతన బహిరంగసభ ఏర్పాటుచేశారు. స్వామిజీ ప్రార్థన చేశారు. శ్రీ పి. శ్రీరామమూర్తిగారు శ్రీ యం. రామనరసింహమూర్తిగారిచే రచించబడిన పద్యాలు చదివారు. శ్రీయుతులు ఎన్. రామరాజు, తణుకు భాస్కరరావుగారలు ప్రసంగించారు.

అలపాడు

నెహ్రూ జన్మదిన సందర్భంలో ఇక్కడ ఊరేగింపు జరపబడింది. నెహ్రూ చౌకులో సాయంత్రం బహిరంగసభ జరిగింది. శ్రీ టి. దళ్వాయిశ్రీరావుగారు అధ్యక్షతవహించారు. పలువురు ప్రముఖులు ప్రసంగించారు.

రేపర్లపేట

కాకినాడ రేపర్లపేట పురపాలక సంఘ పాఠశాలలో శ్రీ పి. జ్ఞానచంద్రరావుగారి అధ్యక్షతన నెహ్రూజీ జన్మదినోత్సవం జరుపబడింది. ఈ సందర్భంలో పేటలోఉన్న బందువర్గాలతో కూడిన ఐక్యసమితిని స్థాపించి ఈ క్రింది వారిని కార్యవర్గంగా ఎన్నుకున్నారు. శ్రీయుతులు పి. రామస్వామి (అధ్య), కె. బసివులు (ఉపాధ్య), పి. జ్ఞానచంద్రరావు, భవభూషణరావు (కార్య) పి. అప్పన్న, యస్. తాతిమ్మ శేషవిధాయ్య, డి. పద్మయ్య, యం. పాపయ్య, బి. అప్పలస్వామి, యం. తాతబ్బాయి, పి. కొల్లాడిస్వామి, యం. రామస్వామి, పి. నూకయ్య, యస్. రామస్వామి, కె. అప్పన్నగారలు. శ్రీ టి. గురుమూర్తిగారు సమితికి పెట్రోమాక్సు లైటు బహూకరించారు. కార్యదర్శి వందనాలతో సభ ముగిసింది.

పుల్లంపేట

పండితి నెహ్రూ జన్మదినోత్సవం శ్రీ జి. పాపయ్యగారి అధ్యక్షతన జరుపబడింది. శ్రీ ఎ. వి. సుబ్బయ్యగారు ప్రసంగించారు. శ్రీ శేషయ్యగారి వందనాలతో సభ ముగిసింది.

చినరావూరు

కస్తూరిబా మహిళా, బి. సి, మంగాలి హాస్టలుల బాలబాలికలు సమిష్టిగా ఇక్కడ శ్రీ నెహ్రూ జన్మదినోత్సవం జరిపారు. శ్రీమతి కె. తాయారమ్మగారు అధ్యక్షతవహించారు. శ్రీ ఎ. బలమయ్యగారు మున్నగువారు ప్రసంగించారు. నెహ్రూకు దీర్ఘాయురారోగ్యాలు ప్రసాదించాలని ప్రార్థనలు జరిపారు. తరువాత విందు జరిగింది.

శ్రీ లాపి రెడ్డిగారు వందనసమర్పణ చేశారు.

ద్రాక్షారామ

కమ్యూనిటి ప్రాజెక్టు అధికారుల ఆధ్వర్యాన నెహ్రూ జన్మదినోత్సవం జరుపబడింది. ఊరేగింపుకీర్తన జరిగిన తరువాత శ్రీ నండూరి రామచంద్రరావుగారు పతాకావిష్కరణం చేశారు. బాలబాలికలకు మిఠాయి పంచబడింది. సాయంకాలం ఆటల పోటీలు జరిపారు. గెలిచినవారికి శ్రీ జె. సుబ్బారావుగారు బహుమతులు పంచారు.

గుంటూరు

నెహ్రూజీ జన్మదినోత్సవ సందర్భంలో ఇక్కడ గుంటూరు జిల్లా విద్యార్థి కాంగ్రెస్, పట్టణ కాంగ్రెస్‌ల ఆధ్వర్యాన శ్రీ కోనేరు, బాబు, చిత్తరంజన్, కె. బి. యస్. యస్. లనాయకత్వాన, శ్రీ కె. సీతారామయ్యగారి పర్యవేక్షణ క్రింద కొరిటపాడు నెహ్రూజీ గ్రంథాలయంనుండి గాంధీపార్కు వరకు ఊరేగింపు జరుపబడింది. నెహ్రూ చిత్రపటం బండిపైఉంచి 10 జతల ఎడ్లనుపూన్చి ఊరేగించారు. సాయంత్రం గాంధీపార్కులో శ్రీ ఉన్నవ లక్ష్మీనారాయణగారి అధ్యక్షతన బహిరంగసభ జరిగింది. శ్రీ వెంకు గారు జాతీయగీతం పాడారు. శ్రీయుతులు వానమూరెడ్డి, కె. గోపాలకృష్ణ, పి. నారాయణ, పి. రామమూర్తి, యస్. నాగేశ్వరరావు గారలు ప్రసంగించారు. శ్రీ లక్ష్మీనారాయణగారు నెహ్రూకు సకలాయురారోగ్యములు కలగాలని దీవించారు. నెహ్రూజీకి ఆయురారోగ్యాల ప్రసాదించాలని ప్రార్థిస్తూ శ్రీ కిర్మగారు ప్రవేశపెట్టిన తీర్మానం ఆమోదించబడింది. శ్రీ సవరం నాగేశ్వరరావుగారు జాతీయగీతం పాడారు.

తిరువూరు

తిరువూరు జాతీయ వికాస సేవా ప్రణాళిక శాఖవారి ఆధ్వర్యాన నెహ్రూజీ జన్మదినోత్సవం వివిధ గ్రామములలో జరుపబడింది తిరువూరు బేసిక్ ట్రైనింగుస్కూలు ఆవరణలో బాలబాలికలు సమావేశమై ప్రపంచబాలురదినోత్సవం జరుపుకున్నారు. నెహ్రూ చిత్రపటాన్ని ఊరేగించారు. పిల్లల ఆటల పోటీలు ఏర్పాటుచేసి బహుమతులు పంచారు.

గణపవరం

స్థానిక కస్తూరిబా సేవా కేంద్రంలో నెహ్రూజీ జన్మదినోత్సవం జరుపబడింది. ఈ సందర్భంలో పతాకావిష్కరణం, పిడప గ్రామ పారిశుద్ధ్యం చేయబడినాయి. పామాజిక వికాస శాఖవారు ఈ ఉత్సవం జరిపించారు. శ్రీ వెంకటరామిరెడ్డి, పాంథుక విద్యార్థి సెజరు శ్రీ వెంకటేశ్వర్లు గారలు పాల్గొన్నారు. పిలలు విశేష కార్యక్రమం ఏర్పాటుచేశారు.

గన్నవరం

ప్రధాని నెహ్రూ జన్మదినోత్సవ సందర్భంలో ఇక్కడి జడ్జి కోర్టు నేషనల్ క్లబ్‌లో సభ ఏర్పాటు చేయబడింది. శ్రీ తుర్లపాటి వెంకటకుటుంబరావుగారు ప్రసంగించారు. నెహ్రూజీకి దీర్ఘాయురారోగ్యాలు ప్రసాదించాలని భగవంతుని ప్రార్థించారు. సంగీత విద్వాన్ శ్రీ పి. సభాపతిగారు గానసభ చేశారు.

కురుమద్దాలి

ఇక్కడ జరిగిన నెహ్రూ జయంతి ఉత్సవ సభలో శ్రీయుతులు జి. రామబ్రహ్మం, జి. వీరరాఘవయ్యగారలు పాల్గొన్నారు.

భట్లమెనుమర్రు

ఇక్కడ జరిగిన నెహ్రూజీ జన్మదినోత్సవంలో శ్రీయుతులు జి. వీరరాఘవయ్య, జి. కేశవరెడ్డి, పి. కోటేశ్వరరావు, పి. హరికుటుంబరావు, కె. సుబ్బారావుగారలు పాల్గొన్నారు.

కుతుకులూరు

రామచంద్రపురం తాలూకా కుతుకులూరు గ్రామంలోని బోర్డు హయ్యర్ ఎలిమెంటరీ, శ్రీ కృష్ణా ఎయిడెడ్, హిందూబాలికా, పి. బి. యం. పాఠశాలలోని ఉపాధ్యాయులు, బాలబాలికలు కలిసి నెహ్రూ పటాన్ని ఊరేగించారు. శ్రీ కె. కామేశ్వరశాస్త్రిగారు పతాకవందనం చేయించారు. శ్రీ జి. భూమిరెడ్డిగారి అధ్యక్షతన బహిరంగసభ ఏర్పాటు చేయబడింది. శ్రీయుతులు జగ్గారావు, పి. ఆదిరెడ్డి, సుబ్బారావు, కె. కొండయ్యరెడ్డి, సి. వెంకట్రాజు, చాగంటి సోమరాజు, పి. సూర్యారావుగారలు, పైపాఠశాలల ప్రధానోపాధ్యాయులందరూ పాల్గొన్నారు. చి. నల్లమిల్లి రామారెడ్డి నెహ్రూ జీవితం బుర్రకథ చెప్పాడు. బాలబాలికలకు అరటిపళ్లు, మిఠాయిలు పంచబడినాయి.

కొత్తపేట

శ్రీ నెహ్రూ జన్మదినోత్సవ సందర్భంలో తాలూకా, పట్టణ కాంగ్రెసు సంఘాల ఆధ్వర్యాన ఉన్నత పాఠశాలద్వారా బహిరంగసభ ఏర్పాటు చేయబడింది. శ్రీ కళా వెంకట్రావుగారు అధ్యక్షతవహించారు. విద్యార్థులు వైజ్ఞానిక ప్రదర్శనలు జరిపారు. ప్రధానోపాధ్యాయుల వందనాలతో సభ ముగిసింది.

మైసూరు ముఖ్యమంత్రి అజంతా సందర్శనం

హైదరాబాదు, నవంబరు 18: విశ్వవిఖ్యాతమైన అజంతా ఎల్లోరా గుహాలయాలను చూచుకొని మైసూరు ముఖ్యమంత్రి హనుమంతయ్యగారు యివాళ ఉదయం ఔరంగాబాదునుంచి ఇక్కడికి వచ్చారు. మధ్యాహ్నంగా బెంగుళూరుకు వెళ్లిపోయారు.

ఢిల్లీలో సెపరేట్ డెవలప్‌మెంటు కౌన్సిలు సమావేశం ముగించుకొని స్వస్థలానికి తిరిగి వస్తూతూ మార్గవశాన, అజంతా ఎల్లోరా చూచిపోదామని ఔరంగాబాదులో కాస్త ఆగారు.

నందికొండ ప్రాజెక్టు

గోపాలకృష్ణయ్యగారి ప్రకటన

పట్టిసీమపల్లి, నవంబరు 18: శ్రీ వానిలాల గోపాలకృష్ణయ్యగారిట్లు ప్రకటన్నారు:

"నందికొండ ప్రాజెక్టుపై ఖోస్లా కమిటీ నివేదిక రావడం, అందుపై ఇంకా వివరాలు తెయారు చేయవలసిందిగా ఆపాటి మద్రాసు ప్రభుత్వాన్ని కోరడం అటుతర్వాత ఆంధ్ర హైదరాబాదు ప్రభుత్వాలు ఎట్టకేలకు తమ సంయుక్త నివేదికను పంపడం, అందుపై ఒక సాంకేతిక సంఘాన్ని నియమించడం, వారు తమ నివేదికను సెప్టెంబరు 9 వ తేదీన పానింగు కమీషనుకు అందించడం, ఆంధ్ర పార్లమెంటు ఎసెంబ్లీసభ్యులు, పానింగు కమీషను సెప్టెంబరు 13 వ తేదీన కలియడం అందరికీ తెలిసిందే.

"ఆనాడు పానింగు కమీషనువారు ఈసాంకేతిక నివేదికను ఆంధ్ర హైదరాబాదు ప్రభుత్వాలకు పంపుతామని, వారిని అవసరమైతే పిలిపించి అయినా నిర్ణయం చేసికొంటామని కూడా ఆంధ్ర ప్రతినిధులతో అన్నారు. ఆ నివేదిక ఇంతవరకు రహస్యంగా వుంచారు. ఈనెల 16 వ తేదీలోగా సభలో శ్రీ సి. ఆర్. చౌదరిగారి ప్రశ్నకు జవాబుగా కేంద్ర ఇరిగేషను ప్లానింగు ఉపమంత్రి శ్రీ పైకుశలాల్ హతీగారు వివరాలు యివ్వడం జరిగింది. అందులో నే సి, కెనాలు విస్తృతం, ఖోస్లాకమిటి సూచన మేర 6000 ఘన స్కుల్లు - ఆంధ్రప్రభుత్వం 3000 తో సరిపుచ్చవలంచివా-తో చేయాలెనని సూచించడం జరిగింది.

"ఇక నందికొండ ప్రాజెక్టు విషయములో నిరపేక్షమైన ఆయకటులకు అవసరమైన నీటిని నిల్వచేయగల రిజర్వాయర్‌తోబాటు ఒక 'డాం' ను నిర్మించాలెనని, డామ్ ఎత్తు ఎంత ఎత్తున ఉండాలెనని నిర్ణయించుకొంటూ మీదానికి తగినట్లు సమగ్రమైన పునాదులనే నిర్మించవలెనని, దాని పైన వెడాము కట్టాలెనని ప్రధానంగా సూచించారు.

"ఇందుపై హైదరాబాదు ప్రభుత్వము అంగీకారం తెలిపిందనీ, ఆంధ్ర ప్రభుత్వం ఇంతవరకుపంపలేదని ఖచ్చితంగా తెల్పి శ్రీ శుక్‌లాల్ హతీ చెప్పారు. ఆంధ్రప్రభుత్వం మాజీ ఉపముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు విశ్వాసరాహిత్యతీర్మానం సెగ్గిన తిరువాతి తాము ఢిల్లీకి వచ్చినపుడు నందికొండ, తుంగభద్ర ఎగువ కాల్వలు పంచవర్ష ప్రణాళికలో చేర్చవిషయం ప్లానింగు కమీషనుకు నచ్చచెప్పాము అన్నారు. నివేదికపై అభిప్రాయం ప్లానింగు కమీషనుకేగాని, ప్లానింగు ఇరిగేషను మంత్రికిగాని తెలియజేయలేదని తేలుతున్నది. మరెవరితో చేప్పారో?

"రాష్ట్రపతి ప్రతినిధిగా గవర్నర్ త్రివేది ఆంధ్ర ప్రభుత్వాన్ని తీసుకొన్నతర్వాత తాను నందికొండ, తుంగభద్ర ఎగువకాల్వ, వంశధారలు ప్రథమ పంచవర్ష ప్రణాళికలో చేరేటట్లు కృషిచేస్తానన్నారు. కేంద్ర ప్లానింగు ఉపమంత్రి ఆంధ్ర ప్రభుత్వముతో అంటే శ్రీ త్రివేదీతో ఈ విషయం సంప్రదించుతానన్నారు. ఇక సిఫారసు చేయవలసింది ఆంధ్ర ప్రభుత్వం రిపువ గవర్నరుగా శ్రీ త్రివేదీ గారే. అందువలన శ్రీ త్రివేదీ వెంటనే నందికొండ ప్రాజెక్టుపై ప్లానింగు కమీషన్ సాంకేతిక నివేదికకు అంగీకారం తెలుపుతూ సిఫారసు పంపడం అవసరం. కె. సి. కెనాలు విషయంకూడా అంగీకారం తెలియజేయవలసి వుంది. మొత్తానా ఈసాంకేతిక కమిటీ నివేదికను అంగీకరించుచూ ఆంధ్రప్రభుత్వం అంగీకారాన్ని వెంటనే తెలియజేయవలెనని కోరుతున్నాను.

"ఈవారు శ్రీ త్రివేదీ గవర్నరుగా వుండడంవలె రాష్ట్రపతి ప్రతినిధిగా వుండడమేగాన, ఆంధ్రప్రభుత్వ నిర్వహణ రాష్ట్రపతియే నిర్వహించుచున్నారు. గావున, ఆంధ్రప్రభుత్వం తీరువున చేసే ప్రతినిర్ణయం రాష్ట్రపతి పేరనే జరుగుతుంది. కావున ఆంధ్ర ప్రభుత్వం అంటూ వేరే లేనందున అసలు కేంద్రప్రభుత్వమే ఈనిర్ణయం చేసినట్లవుతుంది. అందువలన వెంటనే ఆంధ్రప్రభుత్వంతీరువున, కేంద్రప్రభుత్వము తీరువున రాష్ట్రపతి, కేంద్రప్రభుత్వం వెంటనే ప్లానింగు కమిషనుకు సిఫారసు చేసి ఈసాంకేతిక కమిటీ ప్రతిపాదనలను ప్లానింగు కమీషను అంగీకరించుతూ పంచవర్ష ప్రణాళికలో చేర్చవలసిందిగా కోరవలసివుంది.

ఆంధ్ర పార్లమెంటు సభ్యులుకూడా ఈవిషయమై లోక్ సభా సమావేశాలు ముగిసేలోగా ప్లానింగుకమిటీని, కేంద్ర ప్రభుత్వాన్ని ఒత్తిడిచేసి ఈ ప్రాజెక్టును ప్రథమ పంచవర్ష ప్రణాళికలో చేర్పించి, ప్రారంభోత్సవం జరుపుటకు ఆందోళనచేసి సాధించాలి. ఇందుకు ఆంధ్ర ప్రజానీకం కూడా తీవ్రంగా ఆందోళన చేయాలి. అది అఖరు అదను. త్వరపడ ప్రార్థన."

మంత్రి హనుమంతయ్యగారు యివాళ ఉదయం ఔరంగాబాదునుంచి ఇక్కడికి వచ్చారు. మధ్యాహ్నంగా బెంగుళూరుకు వెళ్లిపోయారు.

ఢిల్లీలో సెపరేట్ డెవలప్‌మెంటు కౌన్సిలు సమావేశం ముగించుకొని స్వస్థలానికి తిరిగి వస్తూతూ మార్గవశాన, అజంతా ఎల్లోరా చూచిపోదామని ఔరంగాబాదులో కాస్త ఆగారు.

ఒరిస్సాలోని ఫలు పట్టణాలలో హర్తాళ్

ఓడ్రులకూ ఆంధ్రులకూ జరిగిన సంఘర్షణలకు అసమ్మతి

కటక్, నవంబరు 20: ఒరిస్సా రాష్ట్రంలోని వివిధ రాజకీయపార్టీల ఆజ్ఞానుసారం ఒడ్రులకూ - ఆంధ్రులకూ ఇటీవల జరిగిన సంఘర్షణలపట్ల అసమ్మతి సూచకంగా యీ రాష్ట్రంలోని పలు పట్టణాలలో నేడు హర్తాళ్ జరిగింది.

కటక్‌లో దుకాణాలన్నీ మూసివేశారు. హోటళ్ళనూ, సినిమా ప్రదర్శనశాలలనూ నాటక ప్రదర్శనశాలలనూకూడా మూసివేశారు. నగరంలోని విద్యాసంస్థలన్నింటిలోని విద్యార్థులూ సమ్మెచేశారు.

శాసనసభ్యుడు పండిత గోవిందమిశ్రాగారి అధ్యక్షతన నేటి పాయంకాలం బహిరంగసభ జరిగింది. పరిస్థితిని ప్రభుత్వం చక్కగా ఎదుర్కొనలేక పోయిందని పలువురు వక్తలు విమర్శించారు.

కింటిలోనెలలో పరాకిమిడిలో జరిగిన సంఘర్షణలవల్ల నష్టపడినవారికి ఉదారంగా సహాయ పడవలసిందిగా ప్రజలకు పండితమిశ్రా విజ్ఞప్తిచేశారు.

బరంపురంలో పూర్తిగా హర్తాళ్ జరిగింది. దుకాణాలూ, హోటళ్ళన్నింటినీ మూసివేశారు. ఆ పట్టణంలోని విద్యార్థులందరూ సమ్మెచేశారు. పాయంకాలం విద్యార్థుల బహిరంగ సభ జరిగింది.

ఇక్కడికి వచ్చిన వార్తలనుబట్టి ఛత్రిపురం, పూరీ, భద్రక్, బలాసూరు, బరిపడాలలో కూడా హర్తాళ్ జరిగినట్లు తెలుస్తున్నది.

దుండగీండ్రపై చర్య తీసుకోండి

ఒరిస్సా ముఖ్యమంత్రికి ఆంధ్ర ప్రముఖుల జాబు

గుణుపురం, నవంబరు 14: స్థానిక ఒరియావారి, ఒరియా ఉద్యోగులతో డ్వాటుతో పర్లాకిమిడి సంఘటనలకు కారకులైన ఒరియా దుండగీండ్రపై దర్య తీసుకోటానికి పూనుకోవాలని విశాలాంధ్ర ఒరిస్సా ప్రతినిధి ప్రకాశరాజు పద్మావతిరాజు, గుణుపురం తాలూకా ఆంధ్ర సంఘ అధ్యక్షులు వి. జగ్గారావు, కార్యదర్శి వి. పరమయ్య వైశ్య సంఘ ప్రతినిధి జి. పి. హెచ్. వంకటేశంగారలు కలిసి ఒక లేఖను ఒరిస్సా ముఖ్యమంత్రికి వ్రాసారు.

పర్లాకిమిడి ప్రాంతానికి తాము 12, 13 తేదీలలో వెళ్ళి స్వయంగా తెలుసుకున్నామనీ, తెలుగుపిల్లలు ప్రదర్శించిన నాటకాలలో ఒరియావారి విజానికి అల్లరికి ఉపక్రమించారనీ, ఒరియా దుండగీండ్రు ప్రథమంగా తెలుగు దుకాణాలను దోపిడీ చేసిందనీ, తర్వాత అందుకు ప్రతిగా చెల్లాచెదురైన తెలుగు జనసమూహం ఒరియా దుకాణాలను నష్టపరచటం జరిగిందనీ తమ లేఖలో వివరించారు.

ఈ పరిస్థితిలో స్థానిక ఉద్యోగులు రిజర్వుపోలీసు సహాయాన్ని కోరటం జరిగిందనీ, అయితే ఒరియావారి ఫిర్యాదుపై వందలాది తెలుగువారిని పోలీసులు స్వాధీనపర్చుకోవటం రోజురోజుకు పెరుగుతోందనీ, తెలుగువారు చేసిన ఫిర్యాదులపై ఎట్టి చర్య తీసుకుంటున్నట్లు తమకు కనిపించదనీ పేర్కొన్నారు.

స్థానిక ఉద్యోగుల చర్యలు తమూర్పం కాకపోయినప్పటికీ, ఆంధ్రుల పట్ల జిల్లా అధికారుల విప్పాక్షిక దృష్టికి వారిని అభినందిస్తున్నామన్నారు.

దావాపు 50 తెలుగు కుటుంబాలవారు పర్లాకిమిడి వదిలి, ప్రాణ, ఆస్తి రక్షణకై ఆంధ్రరాష్ట్రంలో ప్రవేశించినట్లు తాము విన్నట్లు లేఖలో తెలియజేశారు.

ఆంధ్రులు ఫజల్ అలీ కమీషన్ ముందు తమ న్యాయమైన కోరికలను విన్నవించే అవకాశం లేకుండా స్థానిక ఒరియావారు ప్రయత్నిస్తున్నట్లు కనబడుతోందని ఆరోపిస్తూ ఒరియా దుండగీండ్రపై వెంటనే చర్యతీసుకోటానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని వారు తమ లేఖలో అభ్యర్థించారు.

గుడివాడలో వెయ్యి రూపాయల నల్లమందు అధికారుల స్వాధీనం

గుడివాడ, నవంబరు 18: గుడివాడమద్య నిషేధశాఖ సబ్ ఇన్‌స్పెక్టరు సుమారు వెయ్యిరూపాయల విలువచేసే నల్లమందును స్వాధీనం చేసుకొని విజయవాడ వాస్తవ్యులయిన ఒక ముసిం స్త్రీని అరెస్టు చేశారు. ఇంతకు పూర్వం యీ సబ్ ఇన్‌స్పెక్టరు ఇందు ట్రంకు పెట్టెల గంజాయి పట్టుకొన్నారు.

విద్యార్థిని మృతికి సంతాప సూచకంగా పాఠశాలమూసివేత

గుడివాడ, నవంబరు 18: గుడివాడ పట్టణ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ మూడెడ్ల రామారావుగారి కుమార్తె ఇందిరాదేవి మొన్న ఉదయం మరణించినందున స్థానిక బాలికోన్నత పాఠశాల మూసివేయబడింది. ఇందిరాదేవి ఆ పాఠశాలలో స్కూల్ ఫైనల్ విద్యార్థిని.

కోర్టు ఉత్తరువు రద్దు చెయ్యాలన్న రిట్

తోసివేస్తూ ఆంధ్ర హైకోర్టు తీర్పు

గుంటూరు, నవంబరు 19 తనను ఉద్యోగంనుంచి సస్పెండు చేస్తూ ఆంధ్రప్రభుత్వం ఇచ్చిన ఉత్తరువులను రద్దుచేయాలని కోరుతూ సబార్డినేట్ జడ్జి మహమ్మద్ ఘౌస్ గారు పెటుకున్న 'రిట్' దరఖాస్తును తోసివేస్తూ ఆంధ్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ కె. సుబ్బారావు, న్యాయమూర్తి పి. సత్యనారాయణ రాజు గారలు ఈ తీర్పు తీర్చి చెప్పారు.

మహమ్మద్ ఘౌస్ గారిమీద చేయబడిన ఆరోపణలను మద్రాసు హైకోర్టు న్యాయమూర్తి శ్రీ బాలకృష్ణయ్యర్ గారు విచారించారు. ఆ తరువాత ఆయన నీతి నేరోపణలు చేస్తూ ఘౌస్ గారిని 1954 జనవరి 30 వ తేదీన ఆంధ్రప్రభుత్వం సస్పెండ్ చేసింది. అందుమీదట ఆ పుత్తరువులు క్రమమయినవి కావనీ, వాటిని రద్దుచెయ్యాలనీ ఘౌస్ గారు ఆంధ్రహైకోర్టు 'రిట్' దరఖాస్తు దాఖలు చేసుకొన్నారు. ఆ దరఖాస్తును విచారించి 'రిట్' దరఖాస్తును తోసివేస్తూ ఆంధ్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ కె. సుబ్బారావు, న్యాయమూర్తి పి. సత్యనారాయణ రాజు గారలు నేడు తీర్పు చెప్పారు.

సుప్రీంకోర్టులో అప్పీలు చేసుకోవడానికి అనుమతి ఇవ్వమని ఘౌస్ గారి న్యాయవాది కోరగా అందుకు వేరే దరఖాస్తు పెట్టుకోవలసిందిగా న్యాయమూర్తులు సూచించారు.

చంద్రగిరితాలూకా చెరకు ఉత్పత్తిదారుల సంఘం

తిరుపతి, నవంబరు 18: ఇటీవల చేయేర్పడిన చంద్రగిరితాలూకా చెరకు ఉత్పత్తిదారుల సంఘం తాలూకా కార్యదర్శి సంఘంవారు ఈవేళ ఇక్కడి సమావేశమై చంద్రగిరితాలూకాలో చెరకు ఎన్ని ఎకరాలలో సాగు అవుతున్నదనే విషయానికి సంబంధించిన వివరాలను సేకరించాలనీ, చంద్రగిరిలో నిర్మించబడనున్న పంచదార ఫాక్టరీకి సప్లయిచేసే నిమిత్తం ఈయేడు ఇంకా